ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

21-1-2025 మంగళవారం సంపుటి: 30 సంచిక: 353 పేజీలు: 10+4 వెల: 6.50

ప్రియుడిని హతమార్చిన యువతికి మరణశిక్ష 5లో

శబరిమల అయ్యప్ప ఆలయం మూసివేత



# ట్రంప్ 2.0 పట్టాభిషేకం

సోమవారం కేపిటల్ రొటుండాలో పదవీ ప్రమాణం చేస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

అమెరికా 47వ అధ్యక్షుడుగా పదవీప్రమాణం చేసిన ట్రంప్

ఆయనతో ప్రమాణం చేయించిన సుప్రీం చీఫ్ జస్టిస్ జాన్ రాబర్ట్స్

ఉపాధ్యక్షుడుగా జెడివాన్స్ ప్రమాణం

కేపిటల్ రొటుండాలో అట్టహాసంగా జరిగిన వేడుకకు హాజరైన మాజీ అధ్యక్షులు ఒబామా, క్లింటన్, జార్జిబుష్, ప్రపంచ కుబేరుడు ఎలాన్‌మస్క్, మార్క్ జుకర్ బర్గ్ తదితరులు

భారత్ తరపున హాజరైన విదేశాంగ మంత్రి జైశంకర్

**వాషింగ్టన్‌డీసీ, జనవరి 20:** అమెరికా 47వ అధ్యక్షుడుగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేసారు. డొనాల్డ్‌జాన్ ట్రంప్ అనునేను అమెరికా రాజ్యాంగం పట్ల నిబద్ధతతో వ్యవహరిస్తానని, రాజ్యాంగం నిర్దేశించిన సూత్రాలను పాటిస్తూ అమలుకు చిత్తశుద్ధితోపనిచేస్తానంటూ తన ప్రమాణాన్ని చదివారు. అమెరికా సుప్రీంకోర్టుప్రధాన న్యాయమూర్తి జాన్ రాబర్ట్‌ట్రంప్ చేత ప్రమాణం చేయించారు. ఎడమచేతిని పైకి ఎత్తిచూపుతూ మరో చేతిని బైబిల్‌గ్రంథంపై ఉంచి ట్రంప్ తన ప్రమాణం కొనసాగించారు. 1861లో అబ్రహాం లింకన్‌ప్రమాణ స్వీకారం చేయడానికి ఉపయోగించిన బైబిల్, తన బైబిల్‌ను చేతిలోపట్టుకుని ట్రంప్ ప్రమాణస్వీకారంచేసి బాధ్యతలు స్వీకరిస్తున్నట్లుప్రకటించారు. అంతకు ముందు ఉపాధ్యక్షుడు జెడివాన్స్‌చేత సుప్రీం చీఫ్‌జస్టిస్‌ప్రమాణంచేసారు. క్యాపిటల్ హిల్స్‌లోని రోటుండా హాలులో క్రిక్కిరిసిన అతిథులమధ్య డొనాల్డ్‌ట్రంప్‌ప్రమాణంచేసారు. ఈ కార్యక్రమంలో దేశవిదేశాలనుంచి వచ్చిన అతిథులు, సెనేటర్లు, రిపబ్లికన్ ప్రతినిధులు మొత్తం హాజరు అయ్యారు.

అంతకుముందు సాంప్రదాయబద్దంగా ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్‌ను కలిసేందుకు శ్వేతసౌధానికి వెళ్లిన ట్రంప్‌కు బైడెన్ దంపతులు సాదరస్వాగతం పలికారు. తేనీటివిందు అనంతరం వాషింగ్టన్‌డీసిలోని క్యాపిటల్‌హిల్ రోటుండా ఇండోర్‌కు ఒకే వాహనంలో బయలుదేరివెళ్లారు. ఈ కార్య క్రమంలో పలువురు మాజీ అధ్యక్షులు సతీసమేతంగా వచ్చారు. బిల్‌క్లింటన్, >>2

## అమెరికాలో ఇక స్వర్ణయుగం

'అమెరికా ఫస్ట్' అనేదే మా నినాదం

అక్రమ వలసదారుల కట్టడికి మెక్సికో సరిహద్దులో అత్యవసర పరిస్థితి

అధ్యక్షునిగా తొలి ప్రసంగంలో ట్రంప్

**వాషింగ్టన్‌డీసి, జనవరి 20:** అమెరికాలో స్వర్ణయుగం మళ్లీప్రారంభం అయిందని, చరిత్రలో ఈరోజు ఎంతో ముఖ్యమైనదని ప్రజలకు స్వేచ్ఛా వాయువులు పీల్చుకునే >>2



## భారీగా ఐపిఎస్‌ల బదలీ



ఎపి పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మన్‌గా ఆర్కే మీనా

శాంతిభద్రతల అదనపు డిజిగా ఎన్. మధుసూదన్ రెడ్డి

ఫోరెన్సిక్ ల్యాబ్ డైరెక్టర్‌గా పాల్‌రాజు, ఎపిఎస్పీ బెటాలియన్ కమాండెంట్‌గా రాజ్‌కుమారి నియామకం

గ్రేహౌండ్స్ డిజిగా బాబ్జీ, ఎసిబి డైరెక్టర్‌గా రాజ్యలక్ష్మి

**విజయవాడ,జనవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో భారీగా ఐపిఎస్ అధికారులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బదలీ చేసింది. మొత్తం 27 మంది ఐపిఎస్ అధికారులను బదలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏపీ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ చైర్మన్‌గా ఆర్కే మీనాను నియమించారు. శాంతి భద్రతల అదనపు డిజిగా ఎన్. మధుసూధన్ రెడ్డిని బదలీ చేశారు. ఆపరేషన్స్ ఐజిపిగా సిహెచ్ శ్రీకాంత్‌ను నియమించారు. ఆయనకు టెక్నికల్ సర్వీసెస్ ఐజిపిగా కూడా ఆయన అదనపు బాధ్యతలు నిర్వహించనున్నారని జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ఏపీ ఫోరెన్సిక్ ల్యాబ్ డైరెక్టర్‌గా పాలరాజు, ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్‌గా రాజ్ కుమారిని నియమించారు. ఇక తిరుపతి ఎస్పీగా హార్షవర్ధన్‌రాజు బాధ్యతలు చేపట్టనున్నారు. అలాగే కర్నూలు జిల్లా ఎస్పీగా విక్రాంత్ పాటిల్, కాకినాడ ఎస్పీగా బింధు మాధవ్, ఎర్రచందనం యాంటి టాస్క్‌ఫోర్స్ ఎస్పీగా సుబ్బారాయుడిని బదలీ చేశారు. మరోవైపు ఇటీవల తిరుపతిలో వైకుంఠ ద్వారా దర్శనం టోకెన్ల జారీ ముందు తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఆరుగురు వ్యక్తులు మరణించారు. ఈ నేపథ్యంలో తిరుపతి ఎస్పీపై బదలీ వేటు పడింది. దాంతో సుబ్బారాయుడుని ఎర్రచందనం >>2

# ఎపి అభివృద్ధికి కదలండి

జ్యూరిచ్‌లోని ప్రవాసాంధ్రులను కోరిన సిఎం చంద్రబాబు

దావోస్ వెళ్తూ జ్యూరిచ్ ఎయిర్‌పోర్టులో దిగిన సిఎం బృందం

విమానాశ్రయంలోనే తెలంగాణ సిఎం, మంత్రి శ్రీధర్‌బాబుతో భేటీ

రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిపై చర్చించిన సిఎం చంద్రబాబు, సిఎం రేవంత్



సోమవారం జ్యూరిచ్ విమానాశ్రయంలో తెలుగు ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు లోకేష్, శ్రీధర్‌బాబు తదితరులు

**విజయవాడ,జనవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** 'బ్రాండ్ ఎపి ప్రమోషన్' నినాదంతో రాష్ట్రానికి భారీ పెట్టుబడులు సాధించేందుకు దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు హాజరయ్యేందుకు సీఎం చంద్రబాబు, మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, అధికారుల బృందం జ్యూరిచ్ ఎయిర్ పోర్ట్‌కు చేరుకున్నారు. అక్కడ వారికి యూరప్ టిడిపి ఫోరం సభ్యులు, ప్రవాసాంధ్రులు ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలోనే విమానాశ్రయంలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలుసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి అక్కడ కాసేపు ముచ్చటించుకున్నారు. రెండు రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, వివిధ పెట్టుబడులపై వారి మధ్య చర్చ జరిగింది. అనంతరం చంద్రబాబు బృందం విమానాశ్రయం నుంచి హిల్టర్ హోటల్‌కు చేరుకున్నారు. అక్కడ భారత రాయబారి మృదుల్ కుమార్‌తో ఆయన భేటీ అయ్యారు. అనంతరం పలువురు పారిశ్రామిక వేత్తలతో ముఖ్యమంత్రి బృందం సమావేశమైంది. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని కోరారు. తరువాత తెలుగు కమ్యూనిటీ వారితో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో సిఎం పాల్గొననున్నారు. నాలుగు రోజుల పాటు చంద్రబాబు విదేశీ పర్యటన సాగనుంది.

రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా సిఎం పర్యటన సాగనుంది. ఇప్పటికే ఏపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత గూగుల్ వంటి సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయి. కాసేపట్లో పలువురు పారిశ్రామికవేత్తలతో సీఎం బృందం సమావేశం కానుంది. అనంతరం తెలుగువారితో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో జ్యూరిచ్ నుంచి దావోస్‌కి చంద్రబాబు వెళ్లనున్నారు. ఈ క్రమంలో అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం, రాష్ట్రంలో ఉన్న పెట్టుబడుల అవకాశాలను తెలియజేయడంతో పాటు ఇటీవల తీసుకొచ్చిన పాలసీలను దావోస్ వేదికగా తెలియజేయాలని సిఎం భావించారు. అందులో భాగంగానే వరుస సమావేశాల్లో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. రోజుకు సుమారు పది సమావేశాల్లో మాట్లాడే విధంగా షెడ్యూల్‌ను సిద్ధం చేశారు. సోమవారం రాత్రి పలువురు పారిశ్రామిక వేత్తలతో డిన్నర్ మీటింగ్‌లో సిఎం పాల్గొంటారు. తరువాత అర్సెల్లార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ మిట్టల్‌తో ప్రత్యేక సమావేశంలో పాల్గొంటారు.

తొలి రోజు సమావేశాలు ముగించుకుని హోటల్‌కు చేరుకుం టారు. రెండవ రోజు సిఐఐ సెషన్ లో గ్రీన్ హైడ్రోజన్ అంశంపై చర్చలో పాల్గొంటారు. తరువాత సోలార్ ఇంపల్స్, >>2

## కత్తిపూడి-ఒంగోలు జాతీయ రహదారి విస్తీర్ణం కుదింపు

కేంద్రంతో అత్యవసర చర్చలు జరుపుతున్న రాష్ట్ర ప్రభుత్వం

**విజయవాడ,జనవరి 20,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి రాజధానికి అనుసంధానం చేసేందుకు నిర్దేశించిన రోడ్డును కుదించేందుకు జాతీయ రహదారి తాజాగా నిర్ణయం తీసుకుంది.ఒక రకంగా ఇది ఎపి ప్రభుత్వానికి షాక్ లాంటి నిర్ణయం. దీంతో ఎపి ప్రభుత్వం ఈ రహదారి విషయంలో కేంద్రంతో అత్యవసర సంప్రదింపులు ప్రారంభించింది. కత్తిపూడి-ఒంగోలు జాతీయ రహదారిని 380.58 కి.మీ.మేర రెండు దశల్లో విస్తరించనున్నారు. ఇది నాలుగు, ఆరువరుసలుగా ఉంటుంది. తొలి దశలో కత్తిపూడి నుంచి మచిలీపట్నం బైపాస్ వరకు 229 కి.మీ. మేర విస్తరించనున్నారు. ఇందుకు సంబంధించిన డిపిఆర్ తయారీకి సలహా సంస్థ ఎంపిక కోసం ఇటీవల టెండర్లు సైతం పిలిచారు. తర్వాత రెండో దశలో మచిలీపట్నం నుంచి ఒంగోలు (త్రోవగుంట) వరకూ హైవే నిర్మించేందుకు టెండర్లు పిలవాలని భావించారు. అయితే మొత్తం ఒకేసారి రహదారికి సంబంధించిన డిపిఆర్ సిద్ధం చేయించాలని కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ తాజాగా ఆదేశాలిచ్చింది. దీంతో ఇప్పటికేపిలిచిన టెండరులో మార్పులు చేసి మొత్తం 380.58 కి.మీ.ల డిపిఆర్‌కు టెండరు ఆహ్వానించారు. ఈ నెల 30 వరకు బిడ్ల దాఖలుకు గడువిచ్చారు.బాపట్ల జిల్లాలోని నిజాంపట్నం హార్బర్ నుంచి గుంటూరు వరకు నిర్మించాల్సిన హైవేలో కోతపెట్టేందుకు ఎన్‌హెచ్‌ఏఐ ప్రయత్నిస్తోంది. నిజాంపట్నం నుంచి గుంటూరు వద్ద కోల్‌కతా చెన్నై జాతీయరహదారి వరకు నిర్మించాల్సి ఉన్న హైవేను కేవలం చందోలు వద్ద కత్తిపూడి ఒంగోలు హైవేకి కలిపితే చాలనే కొత్త ప్రతిపాదన తెర మీదకు తెచ్చింది. దీనివల్ల నిజాంపట్నం హార్బర్‌కు కీలకమైన కోల్‌కతా చెన్నైహైవేతో లింక్ ఉండదు.

అలాగే రాజధాని అమరావతికి అనుసం >>2



## గ్రామ పంచాయతీల క్లస్టర్ వ్యవస్థకు కొత్త రూపు

ఆదాయ ప్రాతిపదికతో పాటు జనాభాను జోడించి కొత్త గ్రేడ్లు

సిఫార్సులు చేసేందుకు కమిటీ ఏర్పాటు: డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ,జనవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ ప్రజలకు నిరంతరాయంగా పంచాయతీ సేవలు అందేలా చూస్తామని, ఇందుకోసం స్థిరమైన కార్యచరణతో వ్యవహరిస్తామని డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ విషయంలో సిబ్బంది లేమి సమస్యను అధిగమించాలని పంచాయతీరాజ్ అధికారులకు ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని గ్రామ పంచాయతీల క్లస్టర్ విధానంలో మార్పులు చేపట్టి, కొత్త మార్గదర్శకాలను రూపొందించాలని ఆదేశించారు. గతంలో పంచాయతీల ఆదాయాన్ని ప్రాతిపదికగా తీసుకొని మాత్రమే చేపట్టిన క్లస్టర్ గ్రేడ్ల విభజన విధానానికి, నూతనంగా జనాభాను కూడా ప్రాతిపదికగా తీసుకొని పంచాయతీల క్లస్టర్ గ్రేడ్లు విభజించాలని సూచించారు. సిబ్బంది నియామకం విషయంలో హెచ్చుతగ్గులు లేకుండా, గ్రామ పంచాయతీల్లో సేవలు నిరంతరాయంగా ప్రజలకు అందాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులతో ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కల్యాణ్ తన క్యాంపు కార్యాలయంలో గ్రామ పంచాయతీల క్లస్టర్ గ్రేడ్ల విభజనపై సమీక్ష చేశారు. ఆదాయం ఎక్కువగా ఉన్న పంచాయతీల్లో జనాభా తక్కువగా ఉండి, ఆదాయం తక్కువగా ఉన్న పంచాయతీల్లో జనాభాగా ఎక్కువగా ఉండే పరిస్థితుల్లో పాత క్లస్టర్ వ్యవస్థ వల్ల సిబ్బంది నియామకం విషయంలో తలెత్తుతున్న ఇబ్బందులు ఈ సమీక్షలో ప్రస్తావనకు వచ్చాయి.

గ్రామ పంచాయతీ, సచివాలయ సిబ్బందిని సమన్వయం చేసుకొని కొత్త క్లస్టర్ గ్రేడ్ల విభజన విధానంలో సిబ్బందిని నియమించుకోవడంపై చర్చించారు.. ఈ విధంగా చేయడం వల్ల మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాలు అమలు, ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణతో పాటు గ్రామ పంచాయతీల ప్రాథమిక బాధ్యత అయిన తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, అంతర్గత రోడ్ల నిర్మాణం, పారిశుధ్య మెరుగుదలకు తగినంత మంది సిబ్బంది ఉంటారని, వీటిపై అధ్యయనం చేసి పంచాయతీల్లో పరిపాలన సులభతరం చేసేందుకు అవసరమైన సిఫార్సులు చేసేందుకు కమిటీ వేయాలని ఉపముఖ్యమంత్రి నిర్ణయించారు. కొత్త క్లస్టర్ల విభజన, గ్రేడ్ల కేటాయింపుపై ప్రభుత్వానికి ఈ కమిటీ సిఫార్సులు చేయనుంది. పంచాయతీరాజ్ శాఖ నుంచి నలుగురు ఉన్నతాధికారుల కమిటీ ఏర్పాటవుతుంది.. జిల్లా యూనిట్ ప్రాతిపదికన 26 జిల్లాల్లో ఉన్న పంచాయతీల ఆదాయం, జనాభాను ప్రాతిపదికగా తీసుకొని జిల్లా >>2



## సంజయ్ రాయ్‌కి జీవిత ఖైదు

మృతురాలి కుటుంబానికి 17 లక్షల పరిహారం చెల్లించాలని కోర్టు తీర్పు

కోల్‌కతా హత్యాచారం కేసులో నిందితునికి ఉరిశిక్ష వేయాలి పలువురి డిమాండ్

అత్యంత అరుదైన కేసు కానందున జీవిత ఖైదుమాత్రమే విధిస్తున్నట్లు తెలిపిన జడ్జి

**కోల్‌కత్తా, జనవరి 20:** నగరంలోని రాధాగోవింద్‌కర్ ఆసుపత్రిలో గత ఏడాది జరిగిన పిజి వైద్యవిద్యార్థిని హత్యాచారం కేసులో ఏకైక నిందితుడు సివిక్ పోలీస్ వలంటీర్‌కు స్థానికకోర్టు జీవితఖైదు శిక్ష విధించింది. ఈకేసు అత్యంత అరుదైన కేసుల కేటగిరీలోకి రానందున నిందితుడికి మరణ >>2

# వాట్సప్ గవర్నెన్స్ త్వరలో అమలు



జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు సహా అన్నిరకాల సమాచారం

వాట్సప్ ద్వారానే: ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్

**విజయవాడ,జనవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్ సేవలు అందించనుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ తెలిపారు. ఇందులో భాగంగా వాట్సాప్ ద్వారా ప్రజలకు త్వరలోనే జనన, మరణ ధృవీకరణ పత్రాలు పొందే సదపాయం కూడా కల్పిస్తున్నామన్నారు. దీనికి సంబంధించిన కసరత్తులో భాగంగా ఈ నెలలోనే తెనాలీలో ప్రయోగాత్మకంగా ఈ ప్రక్రియను పరిశీలించనున్నట్లు వెల్లడించారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరులకు జనన, మరణ ధృవీకరణ పత్రాలు పొందే సేవలు కల్పించే ప్రక్రియపైన సోమవారం సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీలో >>2

## చట్ట సభలు మెరుగుపడాలి

పాట్నాలో జరిగిన సమావేశంలో లోక్‌సభ స్పీకర్ ఓమ్‌బిర్లా

**పాట్నా, జనవరి20:** శాసనసభల సమావేశాల సంఖ్య తగ్గుతుండడం పట్ల లోక్‌సభ స్పీకర్ ఓమ్ బిర్లా సోమవారం ఆందోళన వ్యక్తం చేశారు. ఆ సమస్య పరిష్కారానికి కృషి చేయవలసిందిగా స్పీకర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు. బిహార్‌లోని పాట్నాలో సోమవారం 85వ అఖిల భారత సభాపతుల సమ్మేళనం (ఎఐపిఒసి) ప్రారంభ సమావేశంలో బిర్లా ఆ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ శాసనసభ తన పూర్తి ఐదు సంవత్సరాల హయాంలో కేవలం 74 సమావేశాలు నిర్వహించిందనే వార్తల మధ్య ఆయన ఆ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.పార్లమెంట్,రాష్ట్ర శాసనసభల్లో అంతరాయాల యోచన పట్ల కూడా లోక్‌సభ స్పీకర్ ఆందోళన వ్యక్తం చేశారు. సభ గౌరవాన్ని >>2



సోమవారం జ్యూరిచ్‌లో స్విస్ రాయబారి మృదుల్ కుమార్‌తో భేటీ అయిన సీఎం చంద్రబాబు

# ఎపి అభివృద్ధికి కదలండి

>> కోకకోలా, వెల్ స్పన్, ఎల్ జి, కార్ల్స్ బర్గ్, సిస్కో, వాల్ మార్ట్ ఇంటర్ నేషనల్, కాగ్నిజెంట్ టెక్నాలజీస్ వంటి సంస్థల సీఈవోలతో, ఛైర్మన్ లతో రెండో రోజు ముఖ్యమంత్రి సమావేశం అవుతారు. యుఎఈ ఎకానమీ మినిస్టర్ అబ్దుల్లా బిన్ తో సిఎం సమావేశం అవుతారు. అనంతరం వరల్డ్ ఎకనమిక్ ఫోరం నిర్వహిస్తున్న ఎనర్జీ ట్రాన్సిషన్ వేర్ పబ్లిక్ పాలసీ మీట్స్ ప్రైవేట్ గోల్స్ అనే అంశంపై జరిగే చర్చలో పాల్గొంటారు. అనంతరం ది నెక్స్ట్ వేవ్ ఫైనీరింగ్ ది బ్లూ ఎకానమీ ఆఫ్ టుమోరో అనే చర్చా కార్యక్రమంలో పాల్గొంటారు. రెండో రోజు ఈ భేటీలతో పాటు వివిధ జాతీయ అంతర్జాతీయ మీడియా సంస్థలు నిర్వహించే చర్చా కార్యక్రమాల్లో సిఎం పాల్గొంటారు. బ్లూమ్ బర్గ్ వంటి మీడియా సంస్థలకు ప్రత్యేక ఇంటర్వ్యూలు ఇవ్వడం ద్వారా ఎపి పాలసీల గురించి వివరిస్తారు. మూడవ రోజు కూడా పలు బిజినెస్ టైకూన్‌లతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. రోజుకు కనీసం పదికిపైగా భేటీలు, సమావేశాల్లో చంద్రబాబు పాల్గొనబోతున్నారు. నాలుగవ రోజు ఉదయం దావోస్ నుంచి జ్యూరిచ్‌కు చేరుకుని అక్కడి నుంచి స్వదేశానికి రానున్నారు. షెడ్యూల్ మీటింగ్స్‌తో పాటు... నాలుగు రోజుల సమయంలో పలువురు పారిశ్రామిక దిగ్గజాలతో ప్రత్యేక సమావేశాల్లో ముఖ్యమంత్రి బృందం పాల్గొంటుంది. సిఎం బృందంలో పరిశ్రమల శాఖా మంత్రి టీజీ భరత్, ఐటీ మంత్రి నారా లోకేష్‌తో పాటు ఇండస్ట్రీ శాఖ అధికారులు, ఇడిబి అధికారులు ఉన్నారు. 4 రోజుల దావోస్ పర్యటనలో బ్రాండ్ ఎపి ప్రమోషన్ తో పెద్దఎత్తున పెట్టుబడులకు మార్గం సుగమం చేసేందుకు సిఎం చంద్రబాబు ఆలోచనలు చేస్తున్నారు. దెబ్బతిన్న బ్రాండ్ పునరుద్ధరణతో మళ్లీ రాష్ట్రానికి దేశ, విదేశీ పెట్టుబడులు తెచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం గట్టి ప్రయత్నాలు చేస్తోంది. దీనికి ఈ పర్యటన దోహదం చేస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు జూరిచ్ విమానాశ్రయంలో తనకు స్వాగతం పలికిన యూరప్‌కు చెందిన తెలుగువారికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్‌వేదికగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. దావోస్‌లో తనకు స్వాగతం పలికిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు అంటూ సీఎం ట్వీట్ చేశారు.

**స్విస్ పారిశ్రామికవేత్తలతో సమావేశమైన మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్**

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఏపీలో మ్యానుఫ్యాక్చరింగ్, ఆర్ అండ్ డీ కేంద్రాలు, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, ప్రెసిషన్ ఇన్‌స్ట్రుమెంట్స్ తయారీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని పారిశ్రామికవేత్తలను ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ కోరారు. పరిశ్రమల ఏర్పాటుకు పూర్తి అనుకూల వాతావరణం ఆంధ్రప్రదేశ్‌లో ఉందన్నారు. జ్యూరిచ్ లో స్విస్ పారిశ్రామికవేత్తలతో ఆయన సమావేశమయ్యారు.

ఏపీలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఏడు నెలల క్రితం ఏర్పాటైన ప్రగతిశీల ప్రభుత్వం ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ విధానాలను అమలు చేస్తోందని లోకేశ్ వెల్లడించారు. దేశంలో మరెక్కడా లేనివిధంగా పారిశ్రామిక ప్రోత్సాహకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో యూనిట్లు ఏర్పాటు చేసే సంస్థలకు 15 రోజుల్లో అన్ని అనుమతులు మంజూరు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు ప్రత్యేక వ్యవస్థను సిద్ధం చేసిందని పేర్కొన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు పూర్తి అనుకూలమైన వాతావరణం నెలకొని ఉంది. 1053 కిలోమీటర్ల సుదూర తీరప్రాంతం, విశాలమైన రోడ్లు, ఎయిర్ కనెక్టివిటీ, విశాఖపట్నం, కాకినాడ, కృష్ణపట్నం నౌకాశ్రయాలు ఉన్నాయి. మరో ఏడాదిన్నరలో భోగాపురం, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులు అందుబాటులోకి వస్తాయి. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డీప్‌టెక్ రంగాల్లో అధునాతన పరిజ్ఞానం కోసం ఏపీ విశ్వవిద్యాలయాలతో కలసి స్విస్ ఆవిష్కరణ సంస్థలు కలసి పని చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని మంత్రి లోకేశ్ అన్నారు.ఏపీలో స్టార్టప్‌లను ప్రోత్సహించడం, సాంకేతికత బదిలీల కోసం ఇన్నోవేషన్ హబ్, ఇంక్యుబేటర్లు ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని లోకేశ్ పారిశ్రామికవేత్తలను కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో స్విస్ వెకేషనల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ మోడల్ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేసి రాష్ట్ర యువత నైపుణ్యాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పుణేలో గెబిరిట్ తరహాలో ప్లంబింగ్ ల్యాబ్‌లు, శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని లోకేశ్ సూచించారు.

# పట్టుదలే అస్త్రంగా రెండోసారి పదవిలోకి ట్రంప్

**వాషింగ్టన్, జనవరి 20:** ఎన్నో ఆటుపోట్లు ఓటమి చవిచూసినా మళ్లీ ఓడినచోటే గెలవాలన్న ధైర్యం, కసి పట్టుదలతో రిపబ్లికన్ నాయకుడు డొనాల్డ్‌ట్రంప్ రెండోసారి అధ్యక్షుడుగా బాధ్యతలు స్వీకరించారు. ప్రచారంలోనూ వివాదాస్పద ప్రకటనలు, హామీలతో ట్రంప్ నిరంతరం వార్తల్లో నిలిచారు. మెక్సికో, కెనడాలపై 25శాతం సుంకాలు, మెక్సికోతో సరిహద్దు గోడనిర్మాణం, అక్రమ వలసలను కట్టడిచేస్తానని, గ్రీన్‌లాండ్‌ను కొనేస్తామని, కెనడా అమెరికాలో 51వ రాష్ట్రంగాచేరాలని ఇలా విభిన్న ప్రకటనలతో నిత్యం వార్తల్లో నిలిచిన ట్రంప్ ఎట్టకేలకు భారీ మెజార్టీతో గెలిచి రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా శ్వేతసౌధంలోకి అడుగుపెట్టారు. మంచి వ్యాపార వేత్తగా కూడా పేరున్న డొనాల్డ్ ట్రంప్ కుటుంబ నేపథ్యంకూడా విచిత్రంగానే ఉంది. న్యూయార్క్‌లోని క్వీన్స్‌లో మేరీ, ఫ్రెడ్ దంపతులకు 1946 జూన్ 14వతేదీ ట్రంప్ జన్మించారు. తండ్రి ఫ్రెడ్‌ట్రంప్ ఒక ప్రముఖ రియల్‌ఎస్టేట్ వ్యాపారి. ఐదుగురు సంతానంలో ట్రంప్ నాలుగో కుమారుడు. యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియాలోని వార్టన్‌స్కూల్ ఆఫ్ ఫైనాన్స్ అండ్ కామర్స్‌లో 1968లో పట్టా పొందారు. తండ్రికంపెనీలోనే 1971లో బాధ్యతలు స్వీకరించిన ట్రంప్ అనంతరం ట్రంప్ ఆర్గనైజేషన్‌గాపేరుమార్చారు. హోటల్స్, రిసార్టులు, నిర్మాణ రంగం, క్యాసినోలు, గోల్ఫ్‌కోర్సుల్లో ప్రవే శించి తన వ్యాపార సామ్రాజ్యం దశదిశలా విస్తరించారు. 2004లో ది అప్రెంటిస్ రియాల్టీ టివిషోతో దేశంమొత్తం పాపులర్ అయిపోయారు. క్రీడాకారిణి మోడల్ ఇవానాజెలింకోవాను మొదట పెళ్లిచేసు కున్న ట్రంప్ 1990లో ఆమెకువిడాకులిచ్చారు. వీరికి డొనాల్డ్ జూనియర్, ఇవాంకా, ఎరిక్‌లు సంతానం. ఆ తర్వాత నటి మార్లా మార్పెల్స్‌ను 1993లో పెళ్లిచేసుకున్న ట్రంప్ 1999లో ఆమెతో విడాకులు తీసుకున్నారు. వీరి కుమార్తె టిఫానీట్రంప్. స్లోవేనియాకు చెందిన మాజీ మోడల్ మెలాని యాను 2005లో ట్రంప్ పెళ్లాడారు. వీరికుమారుడు బారన్ విలియమ్‌ట్రంప్. కాగారిపబ్లికన్ పార్టీ తరపున 2016 అధ్యక్ష ఎన్నికల్లో పోటీచేసిన ట్రంప్ డెమొక్రటిక్ నేత హిల్లరీ క్లింటన్‌పై విజయం సాధించారు. 2020 ఎన్నికల్లో బైడెన్ చేతిలో ఓటమి చెందినట్రంప్ 2024లోనూ బరిలోకి దిగారు. డెమొక్రట్ అభ్యర్థి ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌పై విజయం సాధించి రెండోసారి అధ్యక్షపీఠం కైవసంచేసుకున్నారు.

## దిగిపోతూ కూడా క్షమాభిక్ష ప్రసాదించిన బైడెన్

**వాషింగ్టన్, జనవరి 20:** అమెరికా అధ్యక్షపదవీకాలం మరికొన్ని గంటల్లో ముగుస్తున్న వేళ జోబైడెన్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ట్రంప్ పదవిలోకి వచ్చిన తర్వాత బైడెన్ హయాంలోపనిచేసిన వారిపై కక్షసాధింపు చర్యలకు దిగకుండా పదవినుంచి దిగిపోయే కొన్ని గంటలముందుకూడా ఉత్తర్వులపై జోబైడెన్ సంతకాలుచేసారు. గతంలో ట్రంప్‌ను విమర్శించిన అమెరికా వైద్యనిపుణుడు డాక్టర్ ఆంటోని ఫౌచీ, రిటైర్డ్ జనరల్ మార్క్ మిల్లే తదితరులకు ముందస్తుక్షమాభిక్ష ఆదేశాలు జారీచేసారు. వీరితోపాటు క్యాపిటల్ హిల్ దాడులపై విచారణజరిపిన హౌస్‌కమిటీసభ్యులకూ ఉపశమనం కల్పించారు.

## అమెరికా అధ్యక్షుని వార్షిక వేతనం నాలుగు లక్షల డాలర్లు

**వాషింగ్టన్, జనవరి 20:** ప్రపంచదేశాలకు పెద్దన్నగా వ్యవహరిస్తున్న అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్‌ట్రంప్ ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ఇపుడు ఆయన జీతభత్యాలపై అందరికీ ఉత్కంఠపెరిగింది సోషల్‌మీడియా సైట్లలోకూడా వీటిపైనే ఎక్కువ సెర్చింగ్‌కనిపిస్తోంది. అధ్యక్షుడికి వచ్చే జీతభత్యాలు, ఇతర అలవెన్సులపై నెట్టింట సెర్చింజన్లు ఖాళీలేకుండా కొనసాగుతున్నాయి. దేశాధ్యక్షపదవి చేపట్టిన వారికి ఏడాదికి నాలుగు లక్షల డాలర్లుగా జీతం వస్తుంది. అంటే భారత కరెన్సీలో 3.36 కోట్లరూపాయలు. నెలకు 28 లక్షలరూపాయలు వేతనంగా అధ్యక్షుడికి లభిస్తుంది. ఇతర ఖర్చులకింద మరో 50 వేల డాలర్లు అంటే రూ.42 లక్షలరూపాయలు లభిస్తుంది. ప్రయాణ ఖర్చులుగా లక్షడాలర్లు అంటే సుమారు 84 లక్షలు వినోదంకోసం 19 వేల డాలర్లు అంటే రూ.16 లక్షలు దేశాధ్యక్షుడికి చెల్లిస్తారు. అధ్యక్షుడుగా ఎన్నికైన వెంటనే కొత్త అధ్యక్షుడు వైట్‌హౌస్ అధికారిక నివాసంలోకి మారతారు. వారికి నచ్చినవిధంగా మార్చుకోడానికి ప్రభుత్వం లక్షడాలర్లు అంటే భారత కరెన్సీలో రూ.84 లక్షలుచెల్లిస్తుంది. ఇక అధ్యక్షుడి అధికారిక పర్యటనలకోసం ఆధునిక సాంకేతికత, భద్రత కలిగిన ది బీస్ట్‌కారు, మెరైన్‌వన్ హెలికాప్టర్, ఎయిర్‌ఫోర్స్‌వన్ విమానాన్ని ఉపయోగిస్తారు. దేశాధ్యక్షుడికి వంటచేసి పెట్టేందుకు ఎగ్జిక్యూటివ్ చెఫ్ ఉంటారు. ప్లంబర్, ఫ్లోరిస్ట్ హౌస్‌కీపింగ్ ఇలా ఇతర పనులుచేసేందుకు కనీసం 100 మందిసహాయకులు కూడా ఉంటారు. ఇక అధ్యక్షుడి పదవీకాలం పూర్తి అయినతర్వాత మాజీ అధ్యక్షులకు ఏటా 2.30 లక్షల డాలర్లు అంటే సుమారు రూ.1.93 కోట్లు భారత కరెన్సీలోచూస్తే ఆ మొత్తం డాలర్లలో చెల్లిస్తారు. అది కేవలం పింఛన్ మాత్రమే. దీనితోపాటు ఆరోగ్యబీమా, ప్రయాణసౌకర్యాలు లభిస్తాయి. ఇక దేశ ఉపాధ్యక్షుడుగా వచ్చిన నాయకుడికి 2.35 లక్షల డాలర్లు అంటే భారత కరెన్సీలో రూ.1.97 కోట్లు వార్షికవేతనం లభిస్తుంది.



అమెరికా అధ్యక్షుడిగా పదవీ విరమణ చేసిన బైడెన్ దంపతులతో కొత్త అధ్యక్షుడు ట్రంప్ దంపతులు

# అమెరికాలో ఇక స్వర్ణయుగం

>> రోజు వచ్చిందని రెండోసారి అధ్యక్షపదవిని చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ అన్నారు. అమెరికాను ప్రపంచ వేదికపై మరింత గొప్పదేశంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యమని, అమెరికా ఫస్ట్ మా నినాదం ఎప్పటికీ మారదని ట్రంప్ అన్నారు. తాను ప్రమాణస్వీకారంచేసిన రోజును జాతీయ విముక్తిదినోత్సవంగా ఆయన అభివర్ణించారు. అనేక ఆటుపోట్లను తట్టుకుని మనదేశం నిలిచిందని,సమస్యలు సవాళ్లు అనేకం ఎదురయినా తట్టుకుని ధైర్యంగా నిలిచామన్నారు. నేటినుంచి అమెరికా ప్రజలకుస్వర్ణయుగం ప్రారంభం అయిందన్నారు. అమెరికా ఇక ప్రపంచదేశాలనుంచి మరింత గౌరవం పొందుతుందని, ముందు దక్షిణ అమెరికా సరిహద్దుల్లో జాతీయ అత్యవసరపరిస్థితిని ప్రకటిస్తున్నట్లు ప్రకటించారు. అక్రమ వలసలను అరికట్టి పత్రాలు లేని అక్రమవలసదారులందరినీ ఎంతటి ఒత్తిడి వచ్చినా సరే వెనక్కి పంపించేస్తామని, పత్రాలు లేనివారు అమెరికాలో నేరస్తులేనని నేరస్తులకు ఇక్కడ తావులేదన్నారు. విద్యా ఆరోగ్యరంగాల్లో అనేకసంస్కరణలు తీసుకురావాల్సి ఉందన్నారు. నేరాలు చేస్తున్న ముఠాలతో మరింత కఠినంగా చర్యలుచేపడతామన్నారు. ఇకపై రెస్టారెంట్లలో కూడా కాల్పులు ఘటనలు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలుంటాయన్నారు. ఉత్పత్తిరంగం ఏదేశ అభివృద్ధికి అయినా కీలకంగా ఉంటుందని, ద్రవ్యోల్బణంఅరికట్టి, దేశ ఆర్థికవృద్ధిని మరింతగాపెంపొందించేందుకు ఉత్పత్తి రంగానికి మరింత వెన్నుదన్నుగా నిలుస్తామని, దేశంలో విద్యుత్ వాహనాల తయారీని మరింతగా పెంచుతామన్నారు. ప్రతిభావంతులకు మాప్రోత్సాహం ఎంతోఉంటుందని, ఎలాంటి వివక్షను చూపించబోనన్నారు. పర్యావరక్షణ పరిరక్షణ, వాతావరణంలో కాలుష్యఉద్గారాలు తగ్గింపుదిశగానే వెళతామని, ఆదిశగానే విద్యుత్ వాహన తయారీని చేపడతామన్నారు. అలాగే దేశం ఇంధనరంగపరంగా స్వయంసమృద్ధిని సాధించడంతోపాటు ప్రపంచ దేశాలకు అమెరికానుంచే చమురు, సహజవాయు ఎగుమతులు సాగే విధంగా మన ప్రణాళికలు ఉంటాయని, దిగుమతులకు చెక్‌పెట్టి ఎగుమతిచేసే స్థాయికి మన ఉత్పత్తులు ఉండేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ముందుగా అందరూ ఊహించనట్లుగానే ప్రపంచస్థాయిలో పది ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ల జారీని ప్రస్తావించారు. అమెరికాలో కేవలం రెండేరెండు వర్గాలు కొనసాగుతాయని, పురుషులు, మహిళలని మరో లింగ ఉత్పత్తికి తావులేదన్నారు. క్రీడల్లో ట్రాన్స్‌జెండర్లను మహిళా క్రీడలకు అనుమతించనన్నారు. దేశరక్షణరంగాన్ని మరింతగా బలోపేతంచేస్తానని శపథంచేసారు. న్యాయవ్యవస్థనుప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని, ఆ వ్యవస్థను కొందరు దుర్వినియోగంచేసారన్నారు. అందరికీ సమన్యాయం పద్ధతిలో సంస్కరణలు తెస్తామనిచెప్పారు. ఆ భగవంతుడు, అమెరికాప్రజల ఆశీస్సులతోనే ప్రాణాలనుంచి బయ టపడగలిగానని, అమెరికా ప్రజలమద్దతుతోమరిన్ని సంస్కరణల దిశగా దేశాన్ని ముందుకు నడిపిస్తానన్నారు.

ముందు అత్యవసరంగా మెక్సికో సరిహద్దుల్లో జాతీయ అత్యవసరస్థితిని ప్రకటిస్తు న్నట్లు ట్రంప్ అన్నారు. ఆప్రాంతానికి సాయుధ బలగాలను పంపిస్తామని, కోర్టు విచారణ తేదీలకు వేచి ఉండాలని, ఆశ్రయం పొందేవారికి హుకుం జారీ అవుతుందని అన్నారు. అలాగే బర్త్‌రైట్ పౌరసత్వం కూడా రద్దుచేస్తామని, న్యాయనిపుణుల సలహాలు తీసుకుని ఈజన్మతహ పౌరసత్వ నిర్ధారణపై కార్యాచరణకు వెళతామన్నారు. ముందుగా అమెరికా పారిస్ వాతావరణ ఒప్పందంనుంచి బయటకు వస్తామన్నారు. విదేశీ ఉత్పత్తులపై సుంకాలు తప్పవని అమెరికా పాలసీ ప్రకారం కేవలం రెండేరెండు లింగనిష్పత్తులకు గుర్తింపు ఉంటుందన్నారు. చమురు సహజవాయు ఉత్పత్తికిగాను జాతీయ ఇందన అత్యవసర స్థితిని కూడా అమలులోకి తెస్తామన్నారు. ఇప్పటికిప్పుడు గల్ఫ్ ఆఫ్ మెక్సికోను గల్ఫ్‌ఆఫ్ అమెరికాగా నామకరణంచేస్తామని స్పష్టంచేసారు. అదేవిధంగా పనామాకాలువ, గ్రీన్‌ల్యాండ్‌లను వెనక్కితీసుకుంటామని ప్రకటించారు. అభివృద్ధిలో అమెరికా క్షీణతకు ఇక కాలం చెల్లిందని అతివాద, అవినీతి వ్యవస్థలను పూర్తిగాప్రక్షాళన చేసి అభివృద్ధిలో ముందుకు నడిపిస్తామని ట్రంప్ ప్రకటించారు.

## ట్రంప్ 2.0 పట్టాభిషేకం

>> హిల్లరీ క్లింటన్, జార్జిడబ్ల్యుబుష్, లారాబుష్ తదితరులు హాజరుకాగా బరాక్ ఒబామా హాజరయినప్పటికీ మిషెల్లీ ఒబామా మాత్రం ఈ వేడుకకు రావడంలేదని ముందేప్రకటించారు. ప్రమాణస్వీకారం సందర్భంగా ముందుగా సంగీతకచేరిలు, మిలిటరీ పెరేడ్‌లు, ట్రంప్ మద్దతుదారుల ర్యాలీలతో క్యాపిటల్‌హిల్స్ మార్గాలన్నీనిండిపోయాయి.

# క్లస్టర్ వ్యవస్థకు కొత్త రూపు

>> కలెక్టర్లు ఇచ్చే నివేదికలను రాష్ట్ర కమిటీ పరిశీలించిన తర్వాత పంచాయతీల క్లస్టర్ గ్రేడ్లను ప్రభుత్వానికి నివేదిస్తుంది. గ్రేడ్ల ఆధారంగా పంచాయతీ, సచివాలయ సిబ్బందిని పంపిణీ చేయడానికి మార్గదర్శకాలను రూపొందిస్తారు.గ్రామ పంచాయతీ, సచివాలయ సిబ్బందిని సమన్వయం చేసుకొని కొత్త క్లస్టర్ గ్రేడ్ల విభజన విధానంలో సిబ్బందిని నియమించుకోవడంపై పవన్ అధికారులతో చర్చించారు. ఈ విధంగా చేయడం వల్ల మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాలు అమలు, ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణతో పాటు గ్రామ పంచాయతీల ప్రాథమిక బాధ్యత అయిన తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, అంతర్గత రోడ్ల నిర్మాణం, పారిశుద్ధ్య మెరుగుదలకు తగినంత మంది సిబ్బంది ఉంటారన్నారు. వీటిపై అధ్యయనం చేసి పంచాయతీల్లో పరిపాలన సులభతరం చేసేందుకు అవసరమైన సిఫార్సులు చేసేందుకు కమిటీ వేయాలని పవన్ నిర్ణయించారు. కొత్త క్లస్టర్ల విభజన, గ్రేడ్ల కేటాయింపుపై ప్రభుత్వానికి ఈ కమిటీ సిఫార్సులు చేయనుంది. పంచాయతీల్లో సిబ్బంది నియామకం విషయంలో హెచ్చుతగ్గులు లేకుండా, సేవలు నిరంతరాయంగా ప్రజలకు అందేలా చూడాలని అధికారులకు పవన్ ఆదేశాలు ఇచ్చారు. ఆదాయం ఎక్కువగా ఉన్న పంచాయతీల్లో జనాభా తక్కువగా ఉండి, ఆదాయం తక్కువగా ఉన్న పంచాయతీల్లో జనాభాగా ఎక్కువగా ఉండే పరిస్థితుల్లో పాత క్లస్టర్ వ్యవస్థ వల్ల సిబ్బంది నియామకం విషయంలో తలెత్తుతున్న ఇబ్బందులపై పవన్ చర్చించారు.ఈ సమావేశంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణ తేజ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు

# జాతీయ రహదారి విస్తీర్ణం కుదింపు

>> ధానం కూడా ఉండదు. రాష్ట్రంలోని ఫిషింగ్ హార్బర్లు, నౌకాశ్రయాలను జాతీయ రహదారులతో అనుసంధానించే ప్రాజెక్టులను ఎన్‌హెచ్‌ఏఐ మంజూరుచేస్తోంది. ఇందులోభాగంగానే నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ నుంచి చందోలు, నారాకోడూరు మీదుగా గుంటూరు శివారులో ఉన్న బుడంపాడు వద్ద కోల్‌కతా చెన్నై జాతీయరహదారి వరకు మొత్తం 53 కి.మీ. హైవే నిర్మించేందుకు సంబంధిత అధికారులు ఎలైన్‌మెంట్‌ను సైతం సిద్ధం చేశారు. ఇది నాలుగు వరుసల హైవేగా ఉంటుంది. ఇంతలో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) కొత్త మెలికపెట్టింది. హార్బర్ నుంచి విబీలకు కలపడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇందుకోసం దగ్గరలో ఉన్న కత్తిపూడి ఒంగోలు ఎన్‌హెచ్‌లోని చందోలు వరకు 18 కి.మీ. హైవే నిర్మిస్తే చాలని సూచించింది. దీంతో ప్రస్తుతం ఈ ఎలైన్‌మెంట్ ప్రతిపాదననూ సైతం అధికారులు సిద్ధం చేశారు. అయితే ఈ రెండింటిలో ఎన్‌హెచ్‌ఏఐ దేనికి మొగ్గుచూపుతుందనేది కీలకం కానుంది.

# ఐపిఎస్‌ల బదిలీ

>> యాంటి టాస్క్‌ఫోర్స్ ఎస్పీగా నియమించారు. గ్రేహౌండ్స్ డిజిగా బాబ్జీ, ఎసిబి డైరెక్టర్‌గా రాజ్యలక్ష్మి, అల్లూరి సీతారామరాజు అదనపు ఎస్పీగా ధీరజ్, సిఐడి ఎస్పీగా శ్రీదేవిరావు చక్రవర్తి, లీగల్, హ్యూమన్‌రైట్స్ కో ఆర్డినేషన్ ఎస్పీగా సుబ్బారెడ్డి, ఇంటెలిజెన్స్ ఎస్పీగా రామ్మోహన్‌రావు, స్పోర్ట్స్ అండ్ వెల్ఫేర్ డీఐజీగా అంబురాజన్‌లను బదిలీ చేశారు.

## ఎన్‌కౌంటర్‌లో తప్పించుకున్న బడే చొక్కారావు

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** ఛత్తీస్‌ఘడ్‌లోని బీజాపూర్ జిల్లా పూజారి కాంకెర్‌లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ అగ్రనేత పార్టీ తెలంగాణ కార్యదర్శి బడే చొక్కారావు తప్పించుకున్నట్లు ఛత్తీస్‌ఘడ్‌తో పాటు తెలంగాణ పోలీసులకు సమాచారం అందినట్లు తెలిసింది. మొదట ఈ ఎన్‌కౌంటర్‌లో చొక్కారావు మ రణించినట్లు వార్తలు రావడం తెలిసిందే. అయితే దీనిని తెలంగాణ పోలీసులు ధృవీకరించకపోగా ఛత్తీస్‌ఘడ్ పోలీసులు మౌనం వహించారు. కాగా ఈ ఎన్‌కౌంటర్‌లో చొక్కారావు పోలీసులకు దొరకకుండా తప్పించుకున్నట్లు తాజాగా ఇరు రాష్ట్రాల పోలీసులకు సమాచారం అందినట్లు తెలిసింది. దీంతో చొక్కారావు మరణించాడన్న ఊహాగానాలకు ఫుల్‌స్టాప్ పడింది.

# చట్ట సభలు మెరుగుపడాలి

>> పరిరక్షించేందుకు మార్గదర్శక సూత్రాలు రూపొందించవలసిందిగా రాజకీయ పార్టీలకు ఆయన విజ్ఞప్తి చేశారు. స్టాండింగ్ కమిటీలు మినీ పార్లమెంట్‌లు. వాటి పని తీరును పటిష్ఠం చేయవలసిన ఆవశ్యకత ఉంద్ది అని ఓమ్ బిర్లా సూచించారు. 85వ ఎఐపిఒసికి రాజ్యసభ ఉపాధ్యక్షుడు హరివంశ్, బీహార్ అసెంబ్లీ స్పీకర్ నంద్ కిశోర్ యాదవ్, బీహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి, దేశం అంతటి నుంచి రాష్ట్ర శాసనసభల అధిపతులు హాజరయ్యారు. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ సోమవారం ఉదయం ఓమ్ బిర్లాతో భేటీ అయ్యారు. కానీ '75వ రాజ్యాంగ వార్షికోత్సవం' రాజ్యాంగ విలువల పటిష్ఠతలో పార్లమెంట్, రాష్ట్ర శాసనసభల కృషి అంశంపై రెండు రోజుల సమ్మేళనానికి ఆయన విచిత్రంగా గైర్‌హాజరయ్యారు. పిఆర్‌ఎస్ లెజిస్లేటివ్ అధ్యయనం ప్రకారం, కాలపరిమితి ముగుస్తున్న ఢిల్లీ శాసనసభ తన ఐదు సంవత్సరాల హయాంలో 74 సమావేశాలు నిర్వహించింది. అంటే సగటున ఏడాదికి 15 రోజుల సమావేశం అయిందని చెప్పారు. సభ సమావేశమైన రోజుల్లో అది సగటున మూడు గంటలు భేటీ అయింది. సభ తన హయాంలో కేవలం 14 బిల్లులు ఆమోదించింది. పూర్తి కాలం పనిచేసిన గత ఏ అసెంబ్లీకైనా అది అత్యల్ప సంఖ్య అని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా పాట్నాలో జరుగుతున్న 85వ ఆల్ ఇండియా ప్రిసైడింగ్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ (ఎఐపిఒసి)లో తెలంగాణ శాసన బృందంపాల్గొంటున్నది. అఖిల భారత సభాపతుల సమ్మేళనంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్, లేజిస్లేచర్ సెక్రటరీ డా. వి.నరసింహాచార్యులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సమ్మేళనం ప్రారంభానికి ముందు లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ శాసన బృందాలు మర్యాదపూర్వకంగా కలిశాయి.

# సంజయ్ రాయ్‌కి జీవిత ఖైదు

>> శిక్ష వర్తించదని న్యాయమూర్తి అనిర్బన్‌దాస్ అన్నారు. అలాగే పశ్చిమబెంగాల్‌ప్రభుత్వం రూ.17 లక్షలరూపాయలు మృతురాలి తల్లితండ్రులకు ఇవ్వాలని ఆదేశించింది. అయితే కోర్టురూమ్‌లోనే ఉన్న ఆమె తల్లితండ్రులు ముకుళిత హస్తాలతో తమకు పరిహారం వద్దని న్యాయం కావాలని కోరారు. చట్టప్రకారం ఉన్న అంశాలను పరిగణనలోనికి తీసుకుని ఆదేశాలిచ్చామని ఎప్పుడు అవసరం అనిపించినా ఆ సొమ్ము వాడుకోవచ్చన్నారు. అయితే జడ్జి మరోవివరణ ఇస్తూ మృతురాలి కుటుంబం ఈ మొత్తం తమ కుమార్తె హత్యాచారానికి పరిహారంగా ఇస్తున్న సొమ్ముగా భావించవద్దనిసూచించారు. భారతీయ న్యాయసంహిత పరిధిలో అత్యాచారం హత్య సెక్షన్లకింద విచారణజరిపి శిక్ష విధించారు. అంతకుముందు కోర్టులో రాయ్ తరపున తుదివిడత వాదనలు విన్నారు. తానీ నేరం చేయలేదని, తనను ఈ కేసులో ఇరికించారని, అనేక అంశాలను, సాక్ష్యాలను ధ్వంసంచేసారని, తానేకనుక ఈ నేరం చేసి ఉన్నట్లయితే నా రుద్రాక్షమాల తెగిపోయి ఉండేదని, నన్ను ఇరికించింది లేనిదీ మీరే నిర్ణయించాలని కోర్టుకు రాయ్ నివేదించాడు. తనతో బలవంతంగా సంతకాలుచేయించుకున్నారని కూడా చెప్పాడు. నాకు వచ్చిన సాక్ష్యాధారాల ఆధారంగా నేను ఇపుడు తీర్పు ఇవ్వడానికి సిద్ధం అయ్యానని, నేను మీ వాదనను మూడు గంటలపాటు విన్నానని, మీన్యాయవాది మీకేసును వాదించారని, మీపై అభియోగాలు రుజువయ్యాయని, శిక్షపై మీ అభిప్రాయం మాత్రమే నేను వింటానని న్యాయమూర్తి అన్నారు. కోల్‌కత్తా పోలీసులనుంచి కేసును స్వీకరించి దర్యాప్తుచేపట్టిన తర్వాత సిబిఐ రాయ్‌కు మరణశిక్ష విధించాలని డిమాండ్‌చేసింది. ఆసుపత్రికి తరచూ వస్తూపోతూ ఉండే సివిక్ వలంటీర్ అని సిబిఐ తరపున వాదించిన న్యాయవాది తన వాదనల్లో ఇది అత్యంత అరుదైన కేసుల్లోనే అరుదైనదని అందువల్ల రాయ్‌కి మరణశిక్ష వేయాలనికోరారు. డాక్టర్లు, సిబ్బంది, మానవహక్కుల సంఘాల ప్రతినిదులు ఇతర అనేకమంది అన్నివర్గాలకు చెందినవారితో కోర్టు ఆవరణ మొత్తం నిండిపోయింది. పోలీసులు భారీ ఎత్తున బందోబస్తు ఏర్పాటుచేసారు. కోర్టు హాలులో మృతురాలి తల్లితండ్రులు మాట్లాడుతూ సిబిఐ దర్యాప్తుతో తమకు సంతృప్తిలేదని మరికొందరు కుట్రదారులను వెలికితీయలేదని న్యాయంముందుకు వారుసైతం రావాల్సిందేనని అన్నారు. కేవలం ఒకే ఒక్క వ్యక్తి ఈసంఘటనలో పాల్గొనలేదని సిబిఐ ఇతరులను పట్టుకోవడంలో విఫలం అయిందని అన్నారు. ఇలాంటి నేరస్తులకు జీవించే హక్కులేదని, అందువల్లనే ఇలాంటినేరాలు సొసైటీలో పునరావృతం కాకుండా మనం నిరోధించాలని మృతురాలి తల్లి అన్నారు. 34 ఏళ్ల పోస్టుగ్రాడ్యుయేట్ ట్రైనీ డాక్టర్ ఆసుపత్రిలోని సెమినార్ హాలులో విగత జీవిగా అర్ధనగ్నంగా పడింది. ఈసంఘటన దేశవ్యాప్తంగా నిరసనలకు దారితీసింది. వైద్యులు, సిబ్బంది నిరవధిక సమ్మెలకు సైతం దిగారు. కాగా ఈకేసులో అరెస్టు అయిన కళాశాల మాజీ ప్రిన్సిపాల్ పాండే, కళాశాల వద్ద ఉన్న పోలీస్ ఎస్‌హెచ్ఒ అభిజిత్‌మోండల్‌ను పోలీసులు అరెస్టుచేసినా తర్వాత 90 రోజుల్లోపు ఛార్జిషీటు దాఖలుచేయకపోవడంతో వారికి బెయిల్ మంజూరయింది.

## వారం - వర్జ్యం

తేది : 21-01-2025, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
సప్తమి మ.12.40
చిత్త రా.11.36
వర్జ్యం : ఉ.5.53-7.41
దు.ఉ.9.04-9.49, 2) రా.10.34-11.19
శుభసమయం: ఉ.7.45-8.15
సా.4.50-5.30
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** గృహప్రవేశాది శుభకార్యాలను అనుకున్న విధంగా పూర్తి చేయగలుగుతారు. వస్తులాభం.

**వృషభం:** ఆదాయ వ్యయాలు సరిసమానంగా ఉంటాయి. పుణ్య క్షేత్రాలను సందర్శిస్తారు. మిత్రుల కలయిక.

**మిథునం:** ఉన్నతాధికారులతో మాట్లాడే టప్పుడు సంయమనం పాటించండి. విదేశీ పర్యటనలు.

**కర్కాటకం :** కొన్ని సందర్భాలలో అభిప్రాయ భేదాలు చోటు చేసుకునే సూచనలున్నా యి. ధనలాభం.

**సింహం:** అన్యభాషలు నేర్చుకోవాలనుకునే మీ అభిలాష ప్రయత్నం మీద సానుకూల పడుతుంది.

**కన్య :** వృథా ఖర్చులను సూచిస్తోంది. సేవా కార్యక్రమాలలో పాలుపంచుకుంటారు. వాహన సౌఖ్యం

**తుల :** క్లిష్టతరమైన కార్యక్రమాలు మినహా తేలికగా సాగేటటువంటి వ్యవహారాల పైన దృష్టిని సారిస్తారు.

**వృశ్చికం:** కుటుంబ సభ్యుల సహాయ సహకారాలను సంపూర్ణంగా అందుకుంటారు. విందు, వినోదాలు.

**ధనుస్సు:** వ్యాపారస్థులకు మధ్యస్థ ఫలితాలు గోచరిస్తున్నాయి. నూతన అవకాశాలు లభిస్తాయి.

**మకరం:** కీలకమైన నిర్ణయాలు తీసుకునేటప్పుడు నిష్ణాతుల సలహాలను పరిగణలోనికి తీసుకోండి.

**కుంభం:** అగ్రిమెంట్లు ముఖ్యమైన సంతకాలు చేసేటప్పుడు సాంకేతిక లోపాలు చోటు చేసుకోకుండా జాగ్రత్త పడండి.

**మీనం :** కీడెంచి మేలెంచమన్న విధంగా ఆలోచనా శైలి ఉంటుంది. ఆరోగ్యం పట్ల జాగ్రత్త.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# వాట్సప్ గవర్నెన్స్ త్వరలో అమలు

>> సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవలు పౌరులకు మరింత సులభతరం చేయాలనే సదాశయంతో ముఖ్యమంత్రి వాట్సాప్ గవర్నెన్స్ సదుపాయాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంకల్పించారన్నారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన ఆర్టీజీఎస్ అధికారులను సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. వాట్సాప్ గవర్నెన్స్‌లో భాగంగా జనన మరణ ధృవీకరణ పత్రాల సేవలు కల్పించడమనేది కీలకమైందని, దీనికి సంబంధించిన పనులు త్వరితగతిన చేపట్టాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ సేవలను పగడ్బందీగా ప్రజలకు అందిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. తెనాలీలో ముందుగా దీన్ని ప్రయోగాత్మకంగా పరిశీలించాలని సూచించారు. అక్కడ క్షేత్రస్థాయిలో ఎదురయ్యే ఇబ్బందులు, సాంకేతికంగా ఎదురయ్యే ఇబ్బందులను సునిశితంగా పరిశీలించి అధ్యయనం చేసి తదనుగుణంగా ఈ వ్యవస్థను పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. దీనికి కావాల్సిన అన్ని విధాల సహకారాన్ని పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య శాఖ, పురపాలక శాఖలు ఆర్టీజీఎస్ అధికారులకు అందించాలని సూచించారు. ఆర్టీజీ శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ మాట్లాడుతూ వాట్సాప్ గవర్నెన్స్‌ను అమలు చేయడానికి కావాల్సిన ఏర్పాట్లన్నీ ఆర్టీజీఎస్ సిద్ధం చేసిందన్నారు. జనన మరణ ధృవీకరణ పత్రాలు వాట్సాప్ ద్వారా జారీ చేసే ప్రక్రియ కూడా క్షేత్రస్థాయిలో ఎలాంటి లోపాలకు తావివ్వకుండా చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆర్టీజీఎస్ ముఖ్య కార్యనిర్వహణాధికారి కె. దినేష్ కుమార్ మాట్లాడుతూ ఈ నెలలోనే తెనాలీ మండలంలోని మొత్తం పంచాయతీల్లో, తెనాలీ పురపాలక సంఘంలో వాట్సాప్ ద్వారా జనన మరణ ధృవీకరణ పత్రాల జారీకి సంబంధించిన సాంకేతిక ప్రక్రియను ప్రయోగాత్మకంగా పరిశీలించి చూస్తామన్నారు. వాట్సాప్ ద్వారా ఈ సర్టిఫికెట్ల జారీ కొరకు ఆర్టీజీఎస్ ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ పేరిట ఒక పోర్టల్‌ను రూపొందించామన్నారు. ఇందులో జనన మరణ నమోదు డేటా మొత్తం అనుసంధానం చేస్తున్నామని తెలిపారు. డాటా లేక్ ఏర్పాటు పనులు కూడా చురుగ్గా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఒకసారి జనన, మరణ ధృవీకరణ పత్రం జనరేట్ అయితే ఆ వెంటనే సంబంధిత పౌరుల వాట్సాప్‌కు సందేశం పంపడంతో పాటు, ఆ వెంటనే వాట్సాప్ ద్వారానే ఈ పత్రాలు డౌనులోడు చేసుకునే సదుపాయం కూడా కల్పిస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు, పురపాలక శాఖ కార్యదర్శి కె. కన్నబాబు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి ఎ. సూర్యకుమారి, పంచాయతీరాజ్ శాఖ సంచాలకులు కృష్ణ తేజ, గ్రామవార్డు సచివాలయ శాఖ సంచాలకులు శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి నివారణలో 'రెడ్ రన్'

**విజయవాడ జనవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి నుండి హెచ్ఐవి నివారణలో భాగంగా అందరికీ అవగాహన కల్పించాలని గత అక్టోబరు నెలలో రెడ్ రన్ కార్యక్రమం నిర్వహించారు అందులో గెలుపొందిన విజేతలను గోవాలో నిన్న 18 న జరిగిన జాతీయస్థాయి రెడ్ రన్ పోటీలకు పంపించడం జరిగింది. అందులో ఎం.నరేష్ రెండవ బహుమతిని టి/జి కేటగిరీలో గెలుపొందడం జరిగింది. డాక్టర్. ఎ.సిరి ఐఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి చేతుల మీదుగా 35000. బహుమతి నీ మెమోంటో ను అందించడం జరిగింది. డాక్టర్. సరస్వతీ దేవి. ఎపిడి, డాక్టర్ టి.మంజుల జెడి ఐఇసి డాక్టర్. కామేశ్వర ప్రసాద్ జెడి బిఎస్‌డి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ అభినందనలు తెలియజేశారు.



పశువైద్యశిబిరంలో మంత్రి అచ్చెన్నాయుడు

# పశుసంవర్ధకాభివృద్ధికి కృషి

## వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ జనవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి:** పశువుల సంక్లిష్ట వ్యాధులకు గురి కాకుండా వాటి కోసం ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నా మని రాష్ట్ర వ్యవసాయ పశుసంవర్ధక శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం చిర్రావురు గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు రాష్ట్ర వ్యవసాయ పశుసంవర్ధక శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రారంభిం చారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వ హిస్తు న్నట్లు వెల్లడించిన మంత్రి అచ్చెన్నా యుడు. నట్టల నివారణ మందుల పంపిణీ, గర్భకోశ వ్యాధులకు చికిత్సలు, పశువ్యాధి నిర్ధారణ పరీక్షలు వ్యాధి నిరోధక టీకాలు, శాస్త్రీయ యాజమాన్యంపై అవగాహన సద స్సులు నిర్వహిస్తున్నట్లు మంత్రి అచ్చెన్నా యుడు. పేర్కొన్నారు. పశువుల సంరక్షణ పూర్తి స్థాయిలో చర్యలు తీసు కుంటున్నట్లు తెలిపారు.

వ్యవసాయం. పశు సంవర్ధకంశాలపై సీఎం చంద్రబాబు పూర్తి స్థాయిలో దృష్టి కేంద్రీక రించినట్లు తెలిపారు. పశువుల మంచి బ్రిడింగ్‌కు ప్రోత్సా హం ఇస్తామన్నారు. సంచార పశు వైద్యశాలలను పెంచుతున్నామన్నారు. రైతు సేవా సంస్థల ద్వారా అన్నదాతలకు అండగా ఉంటామన్నారు.

# తిరుమల సమాచారం

## ఉత్తరాదిభక్తులకు శ్రీవారి దర్శనం

### - ధర్మప్రచారం ఏర్పాట్లు అభినందనీయం -టిటిడి ఛైర్మన్ నాయుడు

**తిరుమల,జనవరి 20ప్రభాత వార్త ప్రతినిధి:** ఉత్తరప్రదేశ్ ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళా సందర్భంగా అక్కడ శ్రీవారి నమూనా ఆలయం ఏర్పాటుచేసి,భక్తులకు స్వామివారి దర్శనంతోబాటు సేవలు వీక్షించే భాగ్యం కల్పించడం ఆనందంగా ఉందని టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు తెలిపారు. ఇప్పటికే ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభమేళాలో భక్తులు స్వామివారిని దర్శించుకునేలా 250మంది టిటిడి సిబ్బంది సేవలందించడం బావుందన్నారు. ఉత్తరాదిలో ధర్మప్రచారం కోసం చక్కటి ఏర్పాట్లు చేసిన హెచ్‌డిపిపి సిబ్బంది పనితీరు అద్భుతమన్నారు. సరయూనదీతీరంలో స్వామివారికి స్నప నతిరుమంజనం నిర్వహించారన్నారు. సోమవారం ఉదయం ఛైర్మన్ బిఆర్‌నాయుడు దంప తులు నమూనా ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ఏర్పాట్లుపై సంతోషం వ్యక్తం చేశారు.



# జగన్ బెయిల్ రద్దుపై రఘురామ పిటిషన్..

## సుప్రీంకోర్టులో విచారణ..

**విజయవాడ జనవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి:** సుప్రీంకోర్టులో కీలక పరిణామం చోటు చేసుకుంది. వైకాపా అధ్యక్షుడు జగన్ బెయిల్ రద్దు , కేసుల ట్రయల్ విచారణ ధర్మాసనం మార్పు చేయాలని కోరుతూ ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు రిజిస్ట్రీ నిర్ణయం తీసుకుంది. గతంలో విచారించిన జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ పంకజ్ మిత్తల్ ధర్మాసనం నుంచి జస్టిస్ బీవీ నాగరత్న జస్టిస్ సతీష్ చంద్రశర్మ ధర్మాసనానికి రిజిస్ట్రీ మార్చింది. ఈ నేపథ్యంలో జస్టిస్ బీవీ నాగరత్న జస్టిస్ సతీష్ చంద్రశర్మ ధర్మాసనం ముందు రఘురామ జగన్, సీబీఐ తరపున వాదనలు జరిగాయి. గత 12 ఏళ్లుగా ట్రయల్ ఒక్క అడుగు కూడా ముందుకు కదల్లేదని ఒక్క డిశ్చార్జ్ అప్లికేషన్ కూడా డిస్పోజ్ చేయలేదని రఘురామ తరపు న్యాయవాది బాలాజీ సుబ్రహ్మణ్యం కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ వ్యవహారంలో సీబీఐ, నింది తులు కుమ్మక్కయారని పేర్కొన్నారు. డిశ్చార్జ్ పిటిషన్లపై వాదనలు విని వాటిపై ఎలాంటి నిర్ణయం వెలువరించకుండానే ఐదుగురు జడ్జీలు బదిలీ అయ్యారని తెలిపారు. ఒక్క డిశ్చార్జ్ అప్లికేషన్‌పైనా తుది నిర్ణయం వెలువడకుండా బదిలీ అవ్వడంలో కుట్రకోణం దాగి ఉందన్నారు. ఆ ఉద్దేశంతోనే తాము ట్రయల్ బదిలీ చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశామని పేర్కొన్నారు. బదిలీ సాధ్యం కాదని సుప్రీంకోర్టు గత విచారణలోనే చెప్పిందని తాము ఇప్పుడు కేసు మానిటరింగ్ పూర్తి స్థాయిలో జరగాలని కోరుతున్నామని తెలిపారు. సీబీఐ కేసుల వివరాలు, ప్రస్తుత పరిస్థితిని వివరిస్తూ సీబీఐ అఫిడవిట్ దాఖలు చేసిందని దర్యాప్తు సంస్థ తరపు న్యాయవాది పేర్కొన్నారు. ఈ కేసును హైకోర్టు మానిటర్ చేస్తోందని ఇంకా కేసు అక్కడ పెండింగ్‌లో ఉందని జగన్ తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీ తెలిపారు. గత పదేళ్లుగా జగన్ బెయిల్‌పై ఉన్నారని సుప్రీంకోర్టు హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా ట్రయల్‌లో జాప్యం కొనసాగుతూనే ఉందని రఘురామ తరపు న్యాయవాది పేర్కొన్నారు. ఈ కేసులో వాదనలు వినిపించేందుకు కొంత సమయం కావాలని సీబీఐ తరపు న్యాయవాది కోరారు. అదనపు సొలిసిటర్ జనరల్ మరో కేసులో వాదనలు వినిపిస్తున్నందున వాయిదా వేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై వచ్చే సోమవారం విచారణ చేపడతామని జస్టిస్ బీవీ నాగరత్న జస్టిస్ సతీశ్ చంద్రశర్మ ధర్మాసనం తెలిపింది.

## జనసేన కార్యాలయంపై డ్రోన్ అది ప్రభుత్వానిదే!

**విజయవాడ జనవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి:** మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంపై ఎగిరిన డ్రోన్ కేసు వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆ డ్రోన్‌ను పోలీసులు గుర్తించారు. అది ఏపీ ఫైబర్ నెట్ సంస్థదిగా తేల్చారు. రెండ్రోజులుగా ఈ కేసులో పోలీసులు లోతుగా విచారణ చేపట్టారు. ట్రాఫిక్, పారిశుధ్య కాల్వల నిర్వహణ, రహదారుల స్థితిగతులపై ప్రభుత్వం అధ్యయనం చేపడు తోంది. పైలట్ ప్రాజెక్టులో భాగంగా మంగళగిరి లో అధ్యయనం చేస్తోంది. పలు రకాల సర్వేలకు డ్రోన్లను వినియోగిస్తున్నారు. ఇందులో భాగంగానే డ్రోన్ ఎగిరినట్లు గుర్తించారు.

# ప్రజలకు వాస్తవాలు తెలుసు: తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి

### టిడిపి క్రమశిక్షణ కమిటీ ఎదుట హాజరై వివరణను ఇచ్చిన ఎమ్మెల్యే కొలికపూడి



**విజయవాడ జనవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఈనెల 11న జరిగిన ఘటనపై తెదేపా క్రమశిక్షణ కమిటీ సభ్యులకు నేరుగా రాతపూర్వకంగా తన వివరణ ఇచ్చానని తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తెలిపారు. క్రమశిక్షణ కమిటీ ఎదుట హాజరైన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. సోషల్ మీడియాలో వచ్చేది వేరు. జరిగిన వాస్తవం వేరు. కంచె తొలగింపు ఘటన యాదృచ్ఛికంగా జరిగింది. కంచె ఉన్న విషయం అక్కడికి వెళ్లే వరకు తెలియదు. నాపై ఫిర్యాదు చేసిన వాళ్లే ఇవాళ నాతో కలిసి పనిచేస్తున్నారు. పార్టీ కోసం పనిచేసే వాళ్లను ఎవరూ దూరం పెట్టరు. తిరువూరు ప్రజలకు వాస్తవాలన్నీ తెలుసు అని కొలికపూడి అన్నారు. ఈ నెల 11న కొలికపూడి ఎ.కొండూరు మండలం గోపాలపురంలోని తెదేపా గ్రామ కార్యదర్శి భూక్యా రాంబాబు ఇంటికి వెళ్లారు. ఆ గ్రామంలో రాంబాబుకి ఆయనకు వరుసకు సోదరుడయ్యే వైకాపా నాయకుడు భూక్యా కృష్ణకు ఎప్పటి నుంచో ఆస్తి తగాదా ఉంది ఇటీవల గ్రామంలో సీసీ రోడ్డు వేశారు. ఆ రోడ్డు తన స్థలంలోనే వేశారని వివాదం తేలేవరకు రోడ్డుని ఎవరూ వినియోగించడానికి వీల్లేదని కృష్ణ దానిపై కంచె వేశారు. రాంబాబు ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆ రోడ్డు దగ్గరకు వెళ్లి కృష్ణ, ఆయన భార్య భూక్యా చంటిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ,ఆయన అనుచరులు తమ ఇంట్లోకి వచ్చి తన భర్తను తనను కొట్టారంటూ భూక్యా చంటి పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేశారు. తెదేపాలోని మెజార్టీ వర్గాలు కూడా ఎమ్మెల్యే వ్యవహారశైలిపై అసంతృప్తితో ఉన్నాయి. దీంతో నేడు ఎమ్మెల్యేను క్రమశిక్షణ సంఘం ముందుకు పిలిపించారు. ఈ కమిటీలో సభ్యులుగా ఉన్న పార్టీ సీనియర్ నేత, ప్రభుత్వ న లవా్దారు ఎంఎ షరీఫ్ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, ఎమ్మెల్యే పంచుమర్తి అనురాధ ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణకు కొలికపూడి వివరణ ఇచ్చారు. తెదేపాలో ఎవరైనా క్రమశిక్షణ పాటించాల్సిందేనని పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు. అమరావతిలో మీడియాతో ఆయన మాట్లాడారు. పార్టీలో కార్యకర్త ఎమ్మెల్యే ఎవరైనా ఒకటేనని చెప్పారు. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి పార్టీ లైన్ దాటుతున్నట్లు తెలుస్తోందని వ్యాఖ్యానించారు.

# కూటమి నిర్ణయం నా నిర్ణయం

## ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

**ఉమ్మడితూర్పు గోదావరి జిల్లా బ్యూరో జనవరి 20, ప్రభాతవార్త..** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్న మద్దతు తెలిపు మెదటి శాసనసభ్యుడు తానేనని రాజమహేంద్రవరం శాసనసభ్యుడు ఆదిరెడ్డి శ్రీనివాసు అన్నారు. నగరంలో ఒకిటొవ డివిజన్‌లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, మాజీ ఎమ్మెల్సీ సోము వీర్రాజుతో కలిసి సోమవారం పర్యటించారు. తారకరామా నగర్, బాలాజీ నగర్ సీసీ రోడ్లు, డ్రైనేజీ, కల్వర్టులను పనులపై ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాలను అంచనాలు తయారు చేసి పనులు ప్రారంభించాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని శానిటేషన్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలిరోజు నుండి నగరాభివృద్ధిపై దృష్టి పెట్టామన్నారు. నగరంలో మేజర్ డ్రైన్లపై దృష్టి పెట్టి సిల్టును తొలగించామని, దీంతో వర్షం డ్రైనేజీల్లో ప్రవహించి నగరంలో రోడ్డు నీట మునగలేదన్నారు. గత పాలకులు నిధులు దోచుకొని పైపై మెరుగులతో నగరాన్ని రాళ్ల ముక్కలను అంటించారు ఈ పనుల వల్ల నగర ప్రజలు ఎంత ఇబ్బంది పెడుతున్నారంటూ కనీస అవగాహన లేకుండా అభివృద్ధి పనులు చేశారని మండిపడ్డారు.దీనిలో టీడీపీ నాయకులు, నగర పాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు. రైటప్..ఒకిటో డివిజన్ లో అధికారులకు సూచనలు ఇస్తున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

# భక్తులకు మరింత నాణ్యమైన సేవలు

### - కొన్ని సేవలు ఇకనుండి వాట్సాప్‌ద్వారా సమాచారం

### - టిటిడిలో ఆధునికసాంకేతికత వినియోగం

**తిరుమల,జనవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం...వడ్డీకాసుల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు దేశవిదేశాల నుండి రోజువారీగా లక్షమందివరకు వస్తున్న భక్తులకు తిరుమలలో దర్శనం సమయం, గదుల లభ్యత తదితర వివరాలు మరింత త్వరగా,నాణ్యమైన సేవలందించేందుకు టిటిడి సాంకేతికతకను వినియోగించుకునే దిశగా సిద్ధమైంది. సామాన్యభక్తులకు మరింత తాజా సమాచారం అందించేందుకు అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం ద్వారా భక్తులు ఇబ్బంది పడే అవకాశం లేకుండా చూడనుంది. పాలనాపరమైన సంస్కరణలు చేపట్టి కొండపై అనూహ్యంగా భక్తుల రద్దీ పెరిగినా రద్దీనియంత్రణ మరింత మెరుగ్గా ఉండేలా చూడనున్నారు. ఇప్పటికే ఈ విషయాలపై టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి కూడా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్ళారు. ఆయన కూడా సానుకూలంగా స్పందించడంతో ఇప్పుడు అమలుచేయడానికి టిటిడి అధికారులు సిద్ధమయ్యారు. భక్తులు,పేదప్రజల సౌకర్యార్థం విద్యవైద్య రంగాల్లోకూడా విశేషసేవలందిస్తున్న టిటిడికి పలు రకాలుగా విరాళాలిచ్చే దాతల విభాగాన్ని పూర్తిగా ఆడిట్‌చేయించాలని బోర్డులో నిర్ణయించారు. అర్హులైన దాతలకు అందించే సేవలు, మధ్యవర్తులు,దళారులను పూర్తిగా అరికట్టేలా చర్యలు మొదలుపెట్టారు. పారదర్శకంగా సేవలందించేలా ,మానవ జోక్యాన్ని తగ్గించి భక్తులకు త్వరితగతిన తిరుమలేశుని దర్శనం, వసతి సౌకర్యం కల్పించాలని యోచిస్తున్నారు. ప్రస్తుతం సిఫార్సులేఖలపై జారీచేస్తున్న విఐపి బ్రేక్ దర్శనాలు కూడా ఆన్‌లైన్‌ద్వారా అందించేందుకు ఆ విఐపిలకరు ఒక కోడ్‌నంబర్ ఇవ్వాలని దానిద్వారా వెసలుబాటును బట్టి బ్రేక్ దర్శనాలు బుక్‌చేసుకునే సౌలభ్యం కల్పించేలా చూడనున్నారు. ఆన్‌లైన్‌ద్వారా గదులు బుక్‌చేసుకున్న భక్తులకు వాట్సాప్‌ద్వారా సమాచారం అందించేందుకు కసరత్తు మొదలుపెట్టారు. వాట్సాప్‌ద్వారా సేవలను భక్తులకు తెలిసేలా చూడనున్నారు. దీనివల్ల పాలనపరమైన సంస్కరణలతోబాటు భక్తులకు ఇబ్బందులు ఉండవని భావిస్తున్నారు. ప్రస్తుతం తిరుమలలో రాజ్యాంగపరిధిలోని ప్రముఖుల సిఫార్సులేఖలపై పద్మావతి విచారణ కార్యాలయం, ఎంబిసి, టిబి కౌంటర్ ద్వారా గదులు పొందే సదుపాయం లభిస్తోంది. ఆన్‌లైన్‌ద్వారా గదులు బుక్‌చేసుకునే సదుపాయం కూడా ఇప్పటికే అందుబాటులో ఉంది. ఇక రానున్న రోజుల్లో వాట్సాప్‌ద్వారా సమాచారం కీలకం కానుంది.

# నెయ్యినాణ్యత పరీక్షించే అధునాతన యంత్రాలు వచ్చాయ్!

### - ఎన్‌డిడిబి ద్వారా తిరుమలకు ల్యాబ్ పరికరాలు

**తిరుమల,జనవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలేశుని లడ్డూప్రసాదాల తయారీలో వినియోగించే కిలోలకొద్దీ నెయ్యి నాణ్యత పరీక్షిం చేందుకు 80లక్షలు రూపాయలు విలువైన అధునాతన పరీక్షించే యంత్రాలు టిటిడికి చేరాయి. ఈ యంత్రాలు నెయ్యినాణ్యతను కొన్ని నిమిషాల్లోనే తేల్చేసి ఏమేరకు స్వచ్ఛమైన నెయ్యిఅనేది తెలియజేస్తుంది. ఈ మేరకు తిరుమలలో అవసరమైన అధునాతన పరిశోధనశాలను కూడా టిటిడి సిద్ధం చేసింది. గుజరాత్‌లోని ఎన్‌డిడిబి నుండి గ్యాస్‌క్రొమోటోగ్రఫీ, హైఫర్ఫామెన్స్ లిక్విడ్ క్రోమోటోగ్రఫీ రెండు యంత్రాలు చేరాయి. వీటిద్వారా నెయ్యిలోని నాణ్యత, నిత్యావసరసరుకుల నాణ్యత ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ నిబంధనల ప్రకారం ఉన్నాయోలేదో తెలిసిపోతుంది. ఇప్పటికే తిరుమలలో నెయ్యినాణ్యత ప్రాదమికంగా పరీక్షించే పాతల్యాబ్ ఉన్నా గతంలో చోటుచేసుకున్న వివాదాలు, ఆరోపణల నేపథ్యంలో టిటిడి అధునాతన పరిశోధనశాల ఏర్పాటుచేసి అవసరమైన ఆదునిక సాంకేతిక యంత్రాలను తెప్పించుకుంది. వీటిని త్వరలోనే ఏర్పాటుచేసి పరీక్షచేసేందుకు చర్యలు తీసుకుంటోంది. గతంలో కల్తీ నెయ్యితో లడ్డూలు తయారుచేశారని బలమైన ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై సిబిఐ సిట్ తిరుమలకు చేరుకుని విచారణ చేసింది. దర్యాప్తు నివేదికలు సిద్ధం చేసింది. టెండర్లు దక్కించుకున్న డైరీలు సరఫరా చేసే నెయ్యిని పరీక్షించేలా ఇప్పుడు అధునాతన యంత్రాలు తీసుకురావడంతో కల్తీఅనే మాట వినపడదు.

# అమిత్ షా వ్యాఖ్యలకు ఊసరవెల్లి సైతం సిగ్గుపడుతుంది

## - ఎపిసిసి చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి



**విజయవాడ, జనవరి20, ప్రభాత వార్తప్రతినిధి:** కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు చూస్తుంటే ఊసరవెల్లి సైతం సిగ్గుపడుతుందని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి అన్నారు. వైకాంగ్రెస్ పార్టీ ఐదేళ్ల పాలన ఓ విపత్తు అని అమిత్ షా అన్నారని, మరి ఐదేళ్ల పాటు విధ్వంసం జరుగుతుంటే ఏం చేశారని షర్మిల మండిపడ్డారు. ఆ ఐదేళ్లు కేంద్రంలో ఉన్నది ఎన్డీయేనే కదా మరి ఢిల్లీలో కూర్చొని వేడుక చూశారా? అంటూ ధ్వజ మెత్తారు. రివర్స్ టెండరింగ్ పేరుతో పోలవరం పనులను ఆపితే ఒక్కనాడైనా మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని ప్రశ్నించారా? అంటూ షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు.రాజధాని లేని రాష్ట్రంగా ఏపీని వైసీపీ ఐదేళ్లపాటు పాలిస్తుంటే కేంద్రానికి కనిపించలేదా? అని షర్మిల మండిపడ్డారు. ఇష్టారాజ్యంగా రూ.10 లక్షల కోట్లు అప్పులు చేస్తుంటే విధ్వంసం జరుగుతున్నట్లు అనిపించలేదా? అని విమర్శించారు. సొంత బాబాయి హత్యకేసులో ఢిల్లీ స్థాయిలో న్యాయం కోసం పోరాటం చేస్తుంటే కేంద్ర హోంశాఖ మంత్రిగా ఎందుకు మౌనంగా ఉన్నారంటూ అమిత్ షాను ఆమె ప్రశ్నించారు. భారీస్థాయిలో అవినీతి జరుగుతుంటే ఒక్కటైనా బయట పెట్టారా? అంటూ అమిత్ షాపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా అమిత్ షాపై షర్మిల ఘాటుగా స్పందించారు. ఈ సందర్భంగా వైఎస్ షర్మిల వ్యాఖ్యానిస్తూ ఐదేళ్ల పాటు జగన్ మీకు దత్తపుత్రుడు. ఆడించినట్లు ఆడే తోలుబొమ్మ. పార్లమెంట్‌లో మీ బిల్లులకు మద్దతు పలికే రబ్బర్ స్టాంప్. ఏపీలో సహజ వనరులను ఖిమోదానీఖికి దోచిపెట్టే ఏజెంట్. మీ ఇష్టారాజ్యంగా ఐదేళ్ల వైసీపీని వాడుకొని, రాష్ట్ర సంపద దోచుకొని, ఇప్పుడు విధ్వంసం జరిగిందని మొసలి కన్నీరు కార్చితే నమ్మే అమాయకులు రాష్ట్ర ప్రజలు కారు. 20192024 మధ్య జరిగిన విధ్వంసంలో కర్త జగన్.

# కృష్ణానదీ యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని విజయవాడలోనే ఏర్పాటు చేయండి

### కృష్ణా జలాల కేటాయింపుల్లో ఆంధ్రా నీటి హక్కులను కాపాడాలి

### ఎపి సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త :** కృష్ణానదీ యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని వైసిపి ప్రభుత్వం విశాఖపట్నంలో ఏర్పాటు చేయాలన్న అసంబద్ధ నిర్ణయాన్ని పునఃసమీక్షించి కృష్ణా బేసిన్ విజయవాడలోనే ఏర్పాటు చేయాలని రాష్ట్ర జల వనరుల శాఖ ఎపెక్స్ కమిటీ మాజీ సభ్యుడు, నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన హైదరాబాద్ జలసౌధలోని కెఆర్‌ఎంబి కార్యాలయంలో బోర్డు ఛైర్మన్ అతుల్ జైన్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 ప్రకారం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లోని కృష్ణా నదీ పరీవాహక ప్రాంతంలో అన్ని రకాల మానిటరింగ్ చేయటానికి ఏర్పాటు చేయగానే 2018 జనవరిలో విజయవాడలోని ఇబ్రహీంపట్నం ప్రాంతంలో భవనాలను కూడా పరిశీలించారని ఆయన వివరించారు. 2020 అక్టోబరులో కేంద్ర జలశక్తి శాఖ ఆధ్వర్యంలో జరిగిన 2వ ఎపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కె.ఆర్. ఎం.బి కార్యాలయం ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ఏర్పాటుపై తెలుగు రాష్ట్రాల అధికారులు చర్చించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. కృష్ణా నదిపై నిర్మించిన బహుళార్థ సాధక ప్రాజెక్టులైన శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రకాశం బ్యారేజిపై ఆధారపడి ఉమ్మడి కర్నూలు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాల్లో 30 లక్షల ఎకరాల ఆయకట్టు ఉందని కృష్ణానది ఒడ్డున ఉండే విజయవాడ కెఆర్‌ఎంబికి సరైన స్థలం అని ఆయన తెలిపారు. విజయవాడకు రైలు, రోడ్డు, విమాన సౌకర్యం కలిగి ఉందని ఆయన తెలిపారు. ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వ అధికారులు, తెలంగాణ ప్రభుత్వ అధికారులు, ఆయకట్టుదారులు, నీటి సంఘాల ప్రతినిధులు తమ సమస్యలను కె.ఆర్.ఎం.బి దృష్టికి తీసుకురావటానికి అనుకూలంగా విజయవాడ ఉంటుందన్నారు. ఇన్ని సానుకూల అంశాలు ఉన్న విజయవాడలో కాకుండా కృష్ణా డెల్టాకు 400 కి.మీ, ఎన్.ఎస్.పి కి 700 కి.మీ, శ్రీశైలంకు 800 కి.మీ లకు దూరంగా గోదావరి బేసిన్ అవతల వున్న విశాఖ పట్నంలో మూడు రాజధా నుల్లో భాగంగా కార్య నిర్వాహక రాజధాని నెపంతో కె.ఆర్.ఎం.బి కార్యాలయాన్ని ఎలా ఏర్పాటు చేస్తారని గత వై.సి.పి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గతంలో కేంద్ర జలశక్తి శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2014-2019, 2019-2024 మధ్య జరిగిన నిర్ణయాలను పరిగణనలోనికి తీసుకుని విజయవాడలోనే కార్యా లయాన్ని ఏర్పాటు చేయటానికి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కె.ఆర్.ఎం.బి ఛైర్మన్ అతుల్ జైన్‌కు విజ్ఞప్తి చేశారు.



హైదరాబాద్ జలసౌధలోని కెఆర్ఎంబి కార్యాలయంలో బోర్డు ఛైర్మన్ అతుల్ జైన్‌ను కలిసి వినతిపత్రం ఇస్తున్న ఆళ్ల వెంకటగోపాలకృష్ణారావు తదితరులు

# ప్రభుత్వ ప్రతిపాదిత సెక్రటేరియట్ నమూనా రాష్ట్ర హైకోర్టు భవనం ఆకృతి

### ఒకే రోజు రు.4865 కోట్లతో.. సెక్రటేరియట్, హైకోర్టు, అసెంబ్లీ నిర్మాణాలకు టెండర్లు.. - 20,066 కోట్లకు చేరిన రాష్ట్రం సిఆర్‌డిఏ టెండర్లు

**రాజంపేట అర్బన్, జనవరి 20 ప్రభాతవార్త** రాష్ట్ర రాజధాని నిర్మాణంలో కూటమి సర్కార్ రాకెట్ వేగంతో దూసుకు వెళుతోంది. రాష్ట్ర రాజధానికి మణిహారంగా నిలిచే సెక్రటేరియట్, హైకోర్టు, అసెంబ్లీ నిర్మాణాలకు ఒకేరోజు టెండర్లు పిలిచారు. 4865.09 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఈ పనులకు సోమవారం నుంచి టెండర్ల ప్రక్రియ ప్రారంభిస్తూ ఏపీ సి ఆర్ డి ఏ ఉత్తర్వులు జారీ చేసింది. దావోస్ పర్యటనకు వెళ్లే ముందు చంద్రబాబునాయుడు ఈ కీలక పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి వెళ్లారు. దీంతో వెంటనే సిఆర్డిఏ టెండర్లు పిలిచేందుకు చర్యలు చేపట్టింది. అందులో భాగంగా సెక్రటేరియట్ నిర్మాణం తో పాటు వివిధ శాఖల హెచ్ ఓ డీల భవనాలను కూడా 3527 కోట్ల వ్యయంతో చేపడతారు. అదేవిధంగా రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం (హైకోర్టు)ను 745.95 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణం పనులు చేపట్టనున్నారు. అలాగే 592.14 కోట్ల వ్యయంతో అసెంబ్లీ భవనాలను నిర్మించనున్నారు. చివరి గడువు ఫిబ్రవరి 10 వరకు అని ఏపీ సిఆర్డిఏ నిర్ణయించింది. దీంతో ఇప్పటివరకు సిఆర్డిఏ ప్రపంచ బ్యాంక్ ,ఏసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ నిధులతో చేపట్టిన పనుల విలువ 20,066 కోట్లకు చేరింది. రాజధాని నిర్మాణంలో దాదాపు ముఖ్యమైన పనులన్నీ ఇప్పటికే టెండర్లను పిలిచారు.

# లోకేష్‌కు డిప్యూటీ సిఎం అంశంపై చర్చలొద్దు - ఆదేశించిన టిడిపి అధిష్టానం

**విజయవాడ,జనవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఈ మధ్య డిప్యూటీ సీఎం అంశం ప్రధాన రాజకీయ చర్చాంశంగా మారింది.పవన్‌కు ప్రత్యామ్నయంగా మంత్రి లోకేష్‌కు ఉప ముఖ్యమంత్రి ఇవ్వాలనే వాదన తెరమీదకు వచ్చింది.మహాసేన రాజేష్ ఈ అంశాన్ని తెరపైకి తీసుకుని వచ్చారు.సామాజిక మాధ్యమాల్లో టీడీపీ, జెఎస్పీ కేడర్ల నడుమ సామాజిక మాధ్యమాల్లో ప్రచ్ఛన్న యుద్ధానికి దారి తీసింది.ఇది క్రమంలో సామాజిక వర్గీయుల నడుమ సున్నిత పరిస్థితులకు ఆజ్యం వేసే దిశగా మారింది.సామాజిక మాధ్యమాలు కొన్ని పవన్ ఏకంగా టీడీపీపై అలిగి తన పదవికి రాజీనామా చేసారనే వార్తలువచ్చాయి.దీనికి తోడుగా మంత్రి నారా లోకేశ్ కి డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలనే డిమాండ్ తెలుగుదేశం పార్టీ వర్గాల్లో ఎక్కువగా వినిపిస్తోంది.

వీరిలో అత్యధికులు నామినేటెడ్ పోస్టులు,ఇతర పదవులు ఆశించి భంగపడిన వారు కావడం విశేషం,ఈ క్రమంలో లోకేష్ డిప్యూటీ సీఎం అంశంపై ఇప్పటికే పలువురు నాయకులు స్పందించారు. ఈ విషయంపై టీడీపీ హైకమాండ్ దృష్టి సారించింది.

ఈ అంశంపై ఇక ఎవరూ మాట్లాడవద్దని అధిష్ఠానం నేతలకు ఆదేశాలు జారీ చేసింది. అదేవిధంగా మీడియా వద్ద బహిరంగ ప్రకటనలు చేయవద్దని సూచించింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ప్రజారోగ్యం మరియు మునిసిపల్ ఇంజనీరింగ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నెం. 865/S.W/TS-ATO/2025 తేది: 20.01.2025
పనిపేరు: సాంఘీక సంక్షేమ విభాగం-ఏలూరు జిల్లా-ఏలూరు- ప్రభుత్వ హాస్టళ్ళకు మరమ్మతులు.
పనుల సంఖ్య : 8 పనులు, అంచనా విలువ : రూ.36.96 లక్షలు. స్వీకరణ కొరకు చివరి తేది సమయం : 27.01.2025 సా.5.00గం. వరకు. తదుపరి వివరాలను ఈ-మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in 20.01.2025 మ.2.00గం. తరువాత నుండి చూడవచ్చును.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ప్రజారోగ్యం డివిజన్, ఏలూరు.
DIPR.NO. 15163/CL/ADVT/1/1/2022-23 తేదీ: 20.01.2025

వార్త

స్నేహం నిదానంగా వికసించేది. నెమ్మదిగా వర్ధిల్లేది. ఒకరినొకరు అర్థం చేసుకోవడం వల్ల, త్యాగం చేసుకోవడం వల్ల విస్తరించేది.

న-నెపోలియన్

# ట్రంప్ తొలి అడుగులపై ఉత్కంఠ!

ప్రపంచదేశాలు ఎంతో ఉత్కంఠతో ఎదురు చూస్తున్న తరుణం రానే వచ్చింది. అమెరికా 47వ అధ్యక్షుడుగా రిపబ్లికన్‌నేత డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేసారు. అందులో కొత్తేమీ లేదు. ఎన్నికైన అధ్యక్షుడు ప్రమాణంచేసి శ్వేతసౌధంలోకి అధికార లాంఛనాలతో అడుగుపెడతారు. అయితే ఎటొచ్చీ పదవీబాధ్యతలు తీసుకున్న మరుక్షణంలోనే కొత్త అధ్యక్షుడు చేసే సంతకాలపైనే ఇపుడు అన్ని వర్గాల ఫోకస్ అంతా. అందులోనూ రిపబ్లికన్ నేత డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత తీసుకునే నిర్ణయాలపైనే ఇపుడు ప్రపంచదేశాలు దృష్టి సారిస్తున్నాయి. అన్నింటికంటే వీటిలో అక్రమవలసల కట్టడి అంశం చర్చకు వస్తోంది. వీటితోపాటు తనముందున్న అధినేత జో బైడెన్ జారీచేసిన ఉత్తర్వులన్నింటినీ రద్దుచేస్తానని ప్రకటించిన ట్రంప్ అధ్యక్షుడుగా తొలి సంతకం చేసిన తర్వాత సుమారు 200కిపైగా ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులపై సంతకాలు చేస్తారని అంచనా. వీటిలో ముందుగా పది ఉత్తర్వులు ఇపుడు ప్రజల్లో నలుగుతున్నాయి. అన్నింటికంటే అత్యంత విస్తృత స్థాయిలో ప్రచారంలోకి వచ్చింది సామూహిక అక్రమ వలసదారుల కట్టడి. అక్రమ పత్రాలతో అమెరికాలో నివసించే అర్హతలేని వారందరినీ వెనక్కి పంపించేస్తామని, అవసరమైతే ఇందుకు ప్రత్యేక బలగాలను నియమించి కూడా అక్రమవలసలు నిర్మూలిస్తామని తెగేసి చెపుతున్నారు. ఇప్పటికే అనేక సార్లు స్పష్టం చేసిన ట్రంప్ ఇపుడు ఈ సామూహిక అక్రమ వలసల కట్టడి నిర్ణయం ఏకపక్షంగా చేస్తున్నారన్న విమర్శలు తలెత్తుతున్నాయి. ట్రంప్ మొదటిసారిగా అధ్యక్షుడుగా కొనసాగిన సమయంలో కూడా అమెరికా ఫస్ట్, అమెరికన్ ఫస్ట్ నినాదంతో భారీ మెజార్టీతో గెలిచారు. అలాగే ఇపుడు రెండోసారి కూడా మేడిన్ అమెరికా నినాదాన్ని కూడా ప్రచారంలోకి తెస్తున్నారు. అక్రమవలసల నిరోధం పేరిట కఠిన చర్యలు ప్రారంభిస్తే ముందుగా మెక్సికో, కెనడా, చైనా, ఇతర గల్ఫ్‌దేశాలకు చెందిన వారిపై ప్రభావం పడుతుందని అంచనా. ఈకోవలో భారతీయులపైనా ఈ ప్రభావం పడుతుంది. ఇక అక్రమ వలసలతోపాటు జన్మతహ పౌరసత్వ విధానాన్ని కూడా రద్దు చేస్తామని ప్రకటించారు.దీనివల్ల అమెరికాలో పుట్టిన విదేశీ పిల్లల తల్లితండ్రులకు ఇపుడు చిక్కులు ఎదురయ్యే ప్రమాదాలు మెండుగా ఉన్నాయి. వీటితోపాటు ట్రాన్స్ జెండర్లను మహిళా క్రీడల్లో అనుమతించే ప్రశ్నేలేదని, వారిని కేవలం పురుషులకు సంబంధించిన క్రీడల్లోనే అనుమతించేవిధంగా రూపొందించిన కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకాలు చేస్తామని ప్రమాణస్వీకారానికి ముందు నుంచే ట్రంప్ చెపుతూ వస్తున్నారు. అంతటితో ఆగలేదు. అమెరికన్లలో విశ్వాసం మరింత పెంచుకునే దిశగా ట్రంప్ అడుగులు వేస్తున్నారు. అమెరికా మాజీ అధ్యక్షులు జాన్‌ఎఫ్ కెనడీ, రాబర్ట్ ఎఫ్‌కెడనీ, మార్టిన్ లూథర్‌కింగ్ జూనియర్‌ల హత్యకేసు ఫైళ్లను బహిర్గతం చేస్తానని ప్రకటించారు. ప్రభుత్వంలో పారదర్శకత పేరిట ట్రంప్ అనుసరిస్తున్న వ్యూహం భారీ ప్రయోజనాలే చేకూరుస్తుందని అంచనా. మెక్సికో, కెనడా దిగుమతులపై 25శాతం సుంకాలు తప్పవని అదే దిశగా మరికొన్ని దేశాలపైనా సుంకాల విధింపు ఉంటుందని ముందుగానే హెచ్చరించిన ట్రంప్ కచ్చితంగా అమలు చేస్తారన్న భయాలు కూడా పెరిగాయి. వీటితోపాటుగా మూడో ప్రపంచ యుద్ధం రాకుండా అడ్డుకట్ట వేస్తానన్నారు. ప్రమాణ స్వీకారం చేసిన గంటలోపే ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్ జారీచేసిన ఉత్తర్వులు అమలుకాకుండా చూస్తామన్నారు. రెండోసారి ఎన్నికల్లో తన ఓటమిపై ఆగ్రహం వ్యక్తం చేసిన మద్దతుదారులు క్యాపిటల్ హిల్స్‌పై దాడులు చేసారు. ఈ దాడుల్లో ఇప్పటికీ నిందితులుగా ట్రంప్ మద్దతుదారులు జైళ్లలో ఉన్నారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే ముందు 1500 మందికిపైగా మద్దతుదారులకు క్షమాభిక్ష ప్రసాదించాలని నిర్ణయించారు. విదేశీ కంపెనీలు ఏవైనా సరే కనీసం 50శాతం వాటా అమెరికా ఇన్వెస్టర్ల చేతుల్లో ఉండాలన్న షరతులు విధిస్తూ ప్రత్యేక ఉత్తర్వులు తీసుకువస్తున్నారు. అలాగైనా కూడా కొన్ని విదేశీ కంపెనీలు అమెరికాలో సేవలకు ముందుకు వస్తున్నాయి. వాటిలో చైనాకు సంబంధించి టిక్‌టాక్ ప్రధానంగా నిలిచింది. వీటితోపాటు ట్రంప్ తన తొలి విడత హయాం నుంచి కూడా క్రిప్టోకరెన్సీపై మక్కువ చూపించారు. అందుకు అనుగుణంగా ఆయన సతీమణి మెలానియా ట్రంప్ సొంతంగా మీమ్ కాయిన్‌ను విడుదల చేస్తున్నారు. అప్పటికే ట్రంప్‌కు సొంత మీమ్ కాయిన్ ఉంది. అధ్యక్షుడుగా ప్రమాణస్వీకారం చేసిన తరుణంలో ఈ బిట్‌కాయిన్ విలువలు గణనీయంగా పెరిగాయి. అలాగే ఇంధన దిగుమతులకు చెక్‌పెట్టాలని నిర్ణయించిన ట్రంప్ స్వదేశంలో చమురు వెలికితీతను మరింత విస్తృతంచేయాలని నిర్ణయించారు. సొంతంగానే చమురు నిల్వలను పెంచుకుంటే దిగుమతి వ్యయం తగ్గుతుందని, వృధా ఖర్చును తగ్గించుకోగలుగుతామని ట్రంప్ చెపుతూ వస్తున్నారు. అన్నీ సవ్యంగా జరిగితే ట్రంప్ అనుకున్నట్లుగా కేవలం 100 మాత్రమే కాదు బైడెన్ పాలనలో జారీ అయిన కార్యనిర్వాహక ఉత్తర్వులన్నీ కలుపుకుంటే సుమారు 200కిపైగా ఉత్తర్వులపై సంతకాలు చేయవచ్చని శ్వేతసౌధం అధికారులే పేర్కొంటున్నారు. పదవి చేపట్టకముందే ఏడాదిగా జరుగుతున్న మారణహోమానికి అడ్డుకట్టవేయగలిగారు. ఇజ్రాయెల్ పాలస్తీనా యుద్ధకాండకు తెరపడింది. అదేవిధంగా ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రను కూడా నిలిపివేయగలిగితే ట్రంప్‌పై ప్రపంచదేశాల్లో కూడా గౌరవం మరింత పెరుగుతుంది. బాధ్యతలు చేపట్టిన తొలివారంలోనే ట్రంప్ ఈ రెండుదేశాలపై దృష్టిసారిస్తే మరో మారణహోమానికి ఫుల్‌స్టాప్ పెట్టిన వారవుతారని నిస్సందేహంగా చెప్పవచ్చు.

జీవితం అంతకంతకూ తన్మయత్వం నొందించే సాహస కార్యంలా కనిపిస్తుంటుంది. అందులో మనం నేర్చుకోవలసింది, చేయవలసింది ఎంతో ఉంది.


నెహ్రూ

ఇతరులకు మంచి చేసే వ్యక్తి, తనకు తాను మంచి చేసుకున్న వాడు అవుతాడు.


సెనెకా

# ప్రజావాక్కు



### పరిస్థితి చేయి దాటిపోతుంది!

తెలుగు దేశంపార్టీ సభ్యత్వనమోదు కోటిమందికి చేరుకున్న సందర్భంగా పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్, కార్యకర్తే అధినేత, కార్యకర్తలు పార్టీకి వెన్నుదన్నుగా నిలిచారుఅని కీర్తించారు. అయితే ఇదే సందర్భంలో కొంతమంది ఎమ్మెల్యేలు తప్పులు చేస్తున్నారు అనికూడా చెప్పటం జరిగింది. క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తే కార్యకర్తల పరిస్థితి దయనీయంగా ఉంది. ముఖ్యంగా ఎన్నికల ముందు,తర్వాత పార్టీ కండువా కప్పుకున్న ఇతర పార్టీలనేతలు కార్యకర్తలతో సఖ్యతగా ఉండకపోగా వారినే వేధింపులకు గురి చేస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే మరల 2019 ఫలితాలు పునరావృతం అవుతుంది! కనీసం మండల స్థాయిలో కార్యకర్తల సమావేశాలు నిర్వహించి వాస్తవాలు తెలుసుకుంటే నష్ట నివారణకు అవకాశం ఉంటుంది!

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### యుద్ధానికి ముగింపెప్పుడు?

ఇజ్రాయెల్ పాలన , రష్యా ఉక్రెయిన్ యుద్ధాలు ముగిసి శాంతి నెలకొంటున్ననేపథ్యంలో ఒకశాంతి రేఖ వీస్తుంది. అది ప్రపంచ ఆహార సరఫరా గొలుసులు పైన పాజిటివ్ లైన్‌లో ప్రయాణంచేయాలి. ఈశాంతి రేఖలువల్లఇండియా మిడిల్ ఈస్ట్ ఎకనామిక్ కారిడార్ అభివృద్ధిలోకి రావచ్చు. అయితే యుద్ధం వల్ల ఇండియా ఆడిబుల్ ఆయిల్ మిషన్ ప్రారంభించింది. కానీ యుద్ధం మూలంగా ఆ నాలుగు దేశాలు కోల్పోయిన మానవ వనరులు అపారం అయినవి. ఆయిల్‌కొరతతో ఆఫ్రికా యూరప్‌దేశాలు అవస్థలు పడుతున్న నేపథ్యంలో ఇప్పటికైన శాంతి వెల్లివిరియాలి.

- భారత అవినాష్, జనగామ

### రేషన్ కార్డులలో పిల్లల పేర్లు చేర్చండి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఇవ్వబోయే రేషన్ కార్డులలో పిల్లల పేర్లు చేర్చండి. గత 10 సంవత్సరాల క్రితంనుండి దరఖాస్తు చేసిన పిల్లలపేర్లు కూడా పెండింగ్‌లో ఉన్నాయి. పిల్లల పేర్లు రేషన్‌కార్డులలో లేకపోవడం వలన కులం సర్టిఫికెట్, ఆదాయం సర్టిఫికెట్, నివాసం సర్టిఫికెట్,ఇతర స్టడీఅవసరాల నిమిత్తం చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. పెండింగ్‌లోఉన్న పిల్లలపేర్లు చేర్చి నూతన రేషన్ కార్డులను ఇవ్వాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

### మూడో శనివారం హాలిడే?

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతి మూడవ శనివారం అన్ని ఆఫీసులకూ నోవర్కింగ్ డేఅని స్కూల్స్ కూడా నో టీచింగ్ డే అని పరిశుభ్రతకే ప్రాధాన్యత ఇవ్వాలని అందరూ ఉద్యోగులు కూడా పరిశుభ్రతను పాటించాలని, మొత్తం చెత్తను తీసివేయాలని, ఒక మంచి సందేశాన్ని ఇచ్చారు. ఇది చాలా సంతోషించదగ్గవిషయం. అయితే ప్రైవేటు పాఠశాలలో ఈఅంశాన్ని పాటించరు. ఎందుకంటే ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న పిల్లలు పరిశుభ్రంగా ఉంటారు. వారు డబ్బున్నవారు.చెత్తనితీయడానికి అక్కడ యాజమాన్యం ఆయాలను పని మనుషులని పెడతారు.ప్రభుత్వ పాఠశాలకు వస్తున్న పిల్లలు చేత చెత్తను ఎత్తడం, చదువు చెప్పకుండా వారి చేత ఈ పనులు చేయించడం కొంచెం బాధాకరంగా అనిపిస్తుంది.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### ఉరే సరి

గత కొన్ని నెలల కిందట కోలకత్తాలో జూనియర్ వైద్యురాలు దారుణ హత్యాచారానికి గురై మరణించింది. ఆమె మరణానికి కారకుడైన నిందితుడికి కోర్టు తీర్పు ఇవ్వబోతుంది. దేశ ప్రజలు ఈ తీర్పు కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నిందితుడికి ఉరి శిక్ష విధించాలని దేశం మొత్తం కోరుతుంది. మహిళలపై ఎక్కడ మరోసారి ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా కోర్టు తీర్పు ఇవ్వాలని దేశంలో మహిళలంతా ఆశగా ఎదురుచూస్తున్నారు. తీర్పు కాస్త ఆలస్యమైనా కానీ నిందితుడు కచ్చితంగా చట్టం చేసిన శిక్షలను తప్పించుకోలేదు. అని ఈ తీర్పు నేరస్తులకు భయం కలిగించాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### సోమరులను తయారు చేయకూడదు

ఫిబ్రవరి నెలలో ఢిల్లీలో జరగబోయే ఎన్నికలలో ఇటు ఆప్ పార్టీ, అటు బి.జె.పి, కాంగ్రెసు పార్టీలు పోటా పోటీగా విచక్షణారహితంగా ఉచితాల మీద ఉచితాలను,ఇతర సదుపాయాలను యిస్తామని వాగ్దానాలను ప్రవహింపజేస్తున్నారు.ఇవి పూర్తిగా లంచాల వంటివే. ఇవి పన్నుల రూపేణా చెల్లించే ప్రజల సొమ్ము. ఈ ఉచితాలను నిత్యం విమర్శించే బి.జె.పి. కూడా ఈ రొంపిలోకి దిగిపోయింది. ఏంచేస్తాం? ఈ ఉచితాల వాగ్దానాల మీదనే కదా రాజకీయ నాయకులు తమ ప్రభుత్వాలను నిర్మించుకొనిఆపైప్రజలను లంచాలతో పీడించుకుతినేది.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: tpage@vaartha.com)

# ఇజ్రాయెల్-గాజా కాల్పుల ఒడంబడిక ఫలించేనా?

**అరబ్-ఇజ్రాయిల్ దేశాల మధ్య ముఖ్యంగా ఇజ్రాయిల్-లెబనాన్‌ల మధ్య శాంతి తీరాలు సుదూరాన కూడా కనపడటంలేదు. ఎడతెగని దాడులు, ఎన్నిసార్లు ఒడంబడికలు జరిగినా ఇరువైపు లా జరుగుతూనే ఉంటాయి. ఈ నిరంతరం నిప్పుల కొలిమిని ఆర్పేదెవరు? అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో బాటు రష్యా, చైనా, ఇండియా లాంటి దేశాల అధినేతలు,అరబ్బు దేశాలు- ఇజ్రాయిల్ లెబనాన్ దేశాల మధ్య అంతర్జాతీయంగా యు.ఎన్ ఆర్గనైజేషన్‌ను బరిలోకి దింపి ఏకాగ్రతతో, రాజకీయాలనూ, పాతవైరాలనూ దూరంపెట్టి నిజమైన, కొన్నేళ్లపాటు నిలిచిపోయే శాంతి మార్గాన్ని ఏర్పరుస్తేనే ఈ జాతుల వైరం సమిసిపోయే అవకాశం ఉంది. అంతటి మహత్తరమైన అసాధారణ ప్రయత్నం అంతర్జాతీయంగా సాధ్యపడుతుందా? ఈ మిలియన్ డాలర్ల ప్రశ్నకు జవాబు ప్రస్తుతానికి కనపడటం లేదు. అయినా సరే ఆశను ఆవిరి కానివ్వకుండా నిరంతరం శ్రమిస్తూ ప్రయత్నించక తప్పదు.**


రావులపాటి సీతారాంరావు

పాలస్తీనియన్లు గాజాలో పండగ సంరంభాలు జరుపుకోవడానికి కారణం ఇజ్రాయిల్-హమాస్ మధ్య సీజ్‌ఫైర్ ఒడంబడిక జరగడం వల్ల. గాజా ప్రాంతంలో కనీసం కొన్నాళ్లయినా శాంతితో సుఖంగా బాంబులూ, రాకెట్ల గొడవ లేకుండా ప్రాణాలు క్షణాల్లో గాలిలో కలిసిపోకుండా బతకొచ్చని! బతుకు విలువ తెలిసిన గాజా ప్రాంత వాసులకు అంతకంటెగొప్పవరం ఏముంటుంది? అమెరికా ప్రసిడెంట్ ట్రంప్, అధ్యక్ష పీఠాన్ని అలంకరించబోయే ముందు అంటే జనవరి 15, 2025 నాడు ఈ ఒడంబడిక సాధ్యపడేలా చేశారు. పదవి నుంచి దిగబోతున్న జోబైడెన్ పూర్తి సహకారం అందించడం వల్లనే ఈసంధి కుదిరిందని అభిజ్ఞుల భోగట్టా! ఖతార్ స్టేట్ మధ్యవర్తిత్వంతో చర్చలు ఒక రకంగా ఫలవంతమయ్యాయి. అందుకనే జనవరి 19 నుంచి ఈ ఒడంబడిక అమలులోకి వస్తుందని ఖతార్ ప్రకటించింది. పట్టుబడ్డ ఇజ్రాయిలీ వాసులనూ, పాలస్తీనీ ఖైదీలను ఇచ్చి పుచ్చుకోవటాలు జరగటమే ఈ ఒడంబడిక మరొక ముఖ్యాంశంగా భావించాలి. 2023 సంవత్సరంలో మొదలైన ఇజ్రాయిల్ దాడి-హమాస్ దాడులకు ప్రతిగా, దాదాపు 15 నెలల తర్వాత ఆగిపోయే సూచనలు ఈ ఒడంబడిక ద్వారా కనపడుతున్నాయి. ఇజ్రాయిల్ ప్రధాన మంత్రి బెంజిమెన్ నెతన్యాహు ఒక విధంగా ట్రంప్ ధోరణి వల్ల ఆశాభంగం పొందక తప్పలేదు. ట్రంప్ అధికారంలోకి వస్తే హమాస్‌పై దాడులను వ్యతిరేకించడని నెతన్యాహూ ఆశించాడు. కానీ ట్రంప్ తన రాజకీయ అవసరాల దృష్ట్యా నెతన్యాహు ఆశించిన విధంగా ఈ దాడులను కొనసాగించడానికి ఒప్పుకున్నట్లు లేదు. బైడెన్ బలహీన ధోరణి వల్ల ఇజ్రాయిల్ ఈ దాడులను కొనసాగించిందని రాజకీయ వర్గాలు నమ్మాయి. తర్వాత ట్రంప్ నిర్ణయం ఒక విధంగా ఈ ప్రాంతంలో శాంతికి దారితీసిందిగా భావించవచ్చు. ఎన్నాళ్లు ఈ ప్రశాంతత పాలస్తీనీయులకు దక్కుతుందో కాలమే నిర్ణయిస్తుంది. నెతన్యాహూ రాజకీయంగా నష్టాన్ని ఎదుర్కొన్నాడనే చెప్పాలి. హమాస్‌ను పూర్తిగా అణచివేయడంలో ట్రంప్ సహకరిస్తాడని ఆశించాడు. కానీ అలా జరగకపోవడం వల్ల అతని దేశంలో తీవ్ర వ్యతిరేకతను కొద్ది రోజుల్లో ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఎదురయ్యే అవకాశాలు కూడా ఉండొచ్చు. ఇజ్రాయిల్ చిన్నదేశమైనా, అమెరికా లాంటి రాజ్యాల అండతో మడమతిప్పని విధంగా పాలస్తీనీయుల పట్ల, గాజా పట్ల దాడులతో బాంబులతో, ఆధునిక ఆయుధ సంపత్తితో విపరీత నష్టాన్ని కలగచేసింది. పూర్తిగా అణిచివేసే ప్రయత్నం ట్రంప్ రాజకీయ ఎత్తుగడతో ప్రస్తుతానికి భగ్నమయింది. అయితే లెబనాన్‌లోని హెజబొల్లా, హమాస్ బలం,బలగాలు పెద్దఎత్తున ఈసంవత్సర కాలంలో ఇజ్రాయిల్ చేతిలో చాలావరకు దెబ్బతిన్నాయి. కానీ ఇజ్రాయిల్ ఈ సీజ్‌ఫైర్ ఒడంబడికతో పూర్తిగా శత్రువులను రాజకీయంగా మట్టుపెట్టలేకపోయింది. దీనివల్ల ఏనాటికైనా గాజా కూడగట్టుకున్న బలగాలతో, సానుభూతిపరులతో హమాస్, పాలస్తీనా రాజకీయాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది. శాంతి పూర్తిగా సాధ్యపడుతుందని నమ్మటం అందువల్ల కుదరకపోవచ్చు. రెండు రాజ్యాల ఏర్పాటుకు హమాస్, ఇజ్రాయిల్ ఒప్పుకొనే అవకాశాలు



చాలా తక్కువ. ప్రపంచ దేశాలు ఎంతగా ప్రయత్నించినా శాంతికోసం ఎన్నిపాట్లు పడ్డా ఈ పరిస్థితి ప్రస్తుత పరిస్థితులలో సుగమం కాకపోవచ్చు. ఒకవేళ హమాస్ వైపు నుంచి దాడులు మొదలవుతే ఇజ్రాయిల్ ఆ నెపంతో సీజ్‌ఫైర్‌ను కాదని తెగింపు ధోరణితో ప్రతిదాడులు పెద్దఎత్తున చేయొచ్చు. హమాస్ దాడుల సాకుతో ట్రంప్ సపోర్టును ఇజ్రాయిల్ సాధించి, ప్రతీకారం తీసుకొనే అవకాశాలు కూడా ఉన్నాయి. హమాస్ పట్టుబడ్డ ఇజ్రాయిలీలను (అందులో ఎక్కువ మంది అమెరికన్లు ఉన్నారు) వదలకపోతే ప్రసిడెంట్‌కాక ముందు ట్రంప్, హమాస్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరిక చేయడం అంత తేలిగ్గా మర్చిపోవడం కష్టం. హమాస్ (హరకత్ అల్-ముఖ్వామా అల్ ఇస్లామియా) పాలస్తీనా ప్రాంతంలోని మిలిటెంట్ గ్రూప్. గాజా ప్రాంతంలోని పడమర భాగాన్ని హస్తగతం చేసుకొని ఇజ్రాయిల్‌తో పాలస్తీనీయుల తరపున దాడులు చేస్తున్న మిలిటెంట్ సంస్థగా భావించవచ్చు. ఇజ్రాయిల్ రాజ్యాన్ని డిఫాక్టోగా గుర్తిస్తుందని కొందరు చెబుతున్నా పాలస్తీనీయులను, గాజాను పూర్తిగా విముక్తి చేయడానికే తీవ్రంగా పాటుపడుతున్నది. ఖతార్ ఆర్థిక సహకారాన్ని హమాస్‌కు అందిస్తుందనే సమాచారం నమ్ముతున్నారు. అంతేగాదు ఎంతవరకు నిజమోకానీ ఖతార్‌కు అమెరికా గుట్టుచప్పుడు కాకుండా ఆర్థిక సహకారాన్ని అందిస్తుందని కూడా అంటారు. విదేశాంగ విధానాలూ, ఎత్తుగడలూ దౌత్యసంబంధాలు సామాన్యులకు ఒకపట్టాన అంతుపట్టవు. అందుకనే ఎవరు ఏ దేశానికి సహకారం అందిస్తున్నారో ఎవరు ఎవరికోసం పోరాడుతున్నారో మామూలు జనానికి అర్థంకావు. అయితే ఒకటి మాత్రం నిజం. ఇస్లామిక్ దేశాలతో ఇజ్రాయిల్‌కూ- ఇజ్రాయిల్‌తో - ఇస్లామిక్ దేశాలకూ ఏళ్లతరబడి శత్రుత్వం ఉన్న మాటవాస్తవం. అమెరికా యూరప్ దేశాలు ప్రపంచ శాంతి పేరుతో కొన్నాళ్లు తటస్థంగా, యుద్ధాల నివారణకు జోక్యం అవసరమని మరి కొన్నాళ్లు ఇలాంటి దేశాల మధ్య పొగరాజేస్తుంటారు. సీజ్‌ఫైర్ పేరిట సంధి ఒడంబడికలు కొన్నాళ్లు నిప్పును ఆర్పేస్తూనే ఉంటారు. రాజకీయాలు శాశ్వతం కానీ శత్రుత్వాలు శాశ్వతం కావని అంతర్జాతీయ వ్యవహారాలలో నమ్మక తప్పదు. హమాస్ ఇజ్రాయిల్ కనుక రెండు దేశాల ఏర్పాటులో సహకరిస్తేనే శాశ్వతంగా ఈ పోరాటాలకు విముక్తి కలుగుతుంది. రాజకీయ అవసరాలూ, దేశాలమధ్య ఏర్పడుతున్న అనేక ఇబ్బందులు ప్రక్కనపెట్టి నిజాయితీతో ఈ దురదృష్ట ప్రజల అవస్థలు, రెండువైపుల నుంచీ గమనిస్తే హృదయ విదారకమైన దారుణాలతోపాటు, కన్నీరు తెప్పించే వాస్తవాలు బయటకు వస్తాయి. గాజా ప్రాంతంలోని ప్రజలు తిండికి మొహం వాచి అల్లలాడుతున్నారు. ఆరోగ్య సమస్యలతో బాధపడ్తున్నారు. రోగాల బారిన పడి దేవుడా మాకెవరు దిక్కు అని విలపిస్తున్నారు. పాలస్తీనా ప్రాంతంలోని ప్రజలకు ఏదో ఒక విధంగా ప్రపంచ దేశాలు దారి చూపించకపోతే ఈ సీజ్‌ఫైర్‌లూ, శాంతిమాటలు కల్లిబొల్లి కబుర్లుగానే మిగిలిపోతాయి. యునైటెడ్ నేషన్స్ఆర్గనైజేషన్ బలమైన దేశాలమాటకు కట్టుబడిన సంస్థగానే మిగిలిపోతుంది. ఎప్పుడో ఏమూలనో యు.యన్ తరపున వ్యవహరించే యు.యన్ పీస్ కీపింగ్ ఫోర్స్ నామమాత్రంగానే సహాయపడ్తుంది.అరబ్-ఇజ్రాయిల్ దేశాల మధ్య ముఖ్యంగా ఇజ్రాయిల్-లెబనాన్‌ల మధ్య శాంతి తీరాలు సుదూరాన కూడా కనపడటంలేదు. ఎడతెగని దాడులు, ఎన్నిసార్లు ఒడంబడికలు జరిగినా ఇరువైపులా జరుగుతూనే ఉంటాయి. ఈ నిరంతరం నిప్పుల కొలిమిని ఆర్పేదెవరు? అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో బాటు రష్యా, చైనా, ఇండియా లాంటి దేశాల అధినేతలు,అరబ్బు దేశాలు- ఇజ్రాయిల్ లెబనాన్ దేశాల మధ్య అంతర్జాతీయంగా యు.ఎన్ ఆర్గనైజేషన్‌ను బరిలోకి దింపి ఏకాగ్రతతో, రాజకీయాలనూ, పాతవైరాలనూ దూరం పెట్టి నిజమైన, కొన్నేళ్లపాటు నిలిచిపోయే శాంతి మార్గాన్ని ఏర్పరుస్తేనే ఈ జాతుల వైరం సమిసిపోయే అవకాశంఉంది. అంతటి మహత్తరమైన అసాధారణ ప్రయత్నం అంతర్జాతీయంగా సాధ్యపడుతుందా? ఈ మిలియన్ డాలర్ల ప్రశ్నకు జవాబు ప్రస్తుతానికి కనపడటం లేదు. అయినా సరే ఆశను ఆవిరి కానివ్వకుండా నిరంతరం శ్రమిస్తూ ప్రయత్నించక తప్పదు. ●

# వ్యాపార ప్రయోజనాలు..ఉద్యోగుల ఆరోగ్యాలపై నిర్లక్ష్యం

మహమ్మద్ ఆరిఫ్

ఉద్యోగులు వారానికి 90 గంటలు పనిచేయాలని, ఆదివారాలు కూడా డ్యూటీకి వెళ్లాలని ఎల్ అండ్‌టీ చైర్మన్ ఎస్‌ఎన్ సుబ్రహ్మణ్యన్ ఇటీవల వ్యాఖ్యానించారు. ఎంతసేపు ఇంట్లో కూర్చుంటారు? ఎంతసేపు భార్యలను చూస్తూ ఉండగలరు? అని ప్రశ్నించారు. గతంలో ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి, ఓలా సీఈఓ భవిష్ అగర్వాల్ సైతంఇలాంటి వ్యాఖ్యలే చేశారు. వారానికి 70గంటలు పనిచేయాలనిచెప్పుకొచ్చారు. అంతేకాకుండా 'బాగా తినండి. దృఢంగా ఉండి. అలాగే, రోజుకు 18 గంటలు పనిచేయండి' అంటూ బాంబే షేవింగ్ కంపెనీ సీఈఓ శంతను దేశ్‌పాండే గతంలో లింక్డిన్‌లో పోస్ట్ చేయడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడు సుబ్రహ్మణ్యన్ వ్యాఖ్యలపై తీవ్ర దుమారం అవుతున్నది. ఉద్యోగుల ఆరోగ్యాల గురించి పట్టించుకోకుండా కేవలం లాభాన్నే పరమావధిగా భావించి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికే 55 గంటలకంటే ఎక్కువ పని చేయడం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఏడాదికి ఎనిమిది లక్షల మంది మృతిచెందుతున్నట్లు డబ్ల్యూహెచ్‌ఓ లెక్కలు స్పష్టం చేస్తున్నాయి.సుబ్రహ్మణ్యం వ్యాఖ్యలపై తీవ్ర వ్యతిరేకత 90గంటలు పని చేయాలన్న సుబ్రహ్మణ్యం వ్యాఖ్యలపై తీవ్ర వ్యతిరేకత వస్తున్నది. మానసిక ఆరోగ్యం చాలా ముఖ్యమని బాలివుడ్ కథనాయిక దీపిక పదుకొణె పేర్కొన్నారు. సుబ్రహ్మణ్యం వ్యాఖ్యలను, కంపెనీ వివరణను తప్పుపట్టారు. 90 గంటలు పని చేయాలనే ఆలోచన మాత్రం ఆమోదయోగ్యం కాదని పారిశ్రామిక వేత్త హర్ష్ గోయెంకా స్పందించారు. పనిని,వ్యక్తిగత జీవితాన్ని సమతుల్యం చేయాల్సిన అవసరముందన్నారు. ఎక్కువ గంటలు పని చేసినంత మాత్రాన ఉత్పాదకత ఏమీపెరగదని, కుటుంబం, మానసిక ఆరోగ్యం ప్రతీ వ్యక్తికి ముఖ్యమని ఎడెల్‌వీస్ మ్యూచువల్ ఫండ్ సీఈఓ,ఎండీ రాధికా గుప్తా అన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ స్పందిస్తూ వర్క్‌లైఫ్ బ్యాలెన్స్ విషయంలో అనుసరిస్తున్న విధానాలను ఇతరులపైకి రుద్దొద్దని ప్రముఖులకు సూచించారు. ఎక్కువసేపుపనిలో నిమగ్నమైతే భార్యకూడా పారిపోతుందని పేర్కొన్నారు. ఇక్కడ ఎవరూ శాశ్వతంగా ఉండిపోవడానికి రాలేదని, ఈ విషయం అర్థమైనప్పుడు మన జీవితం సరళంగా మారుతుందన్నారు. కేవలం అభివృద్ధి, వ్యాపార ప్రయోజనాల కోసం కార్మికులు, ఉద్యోగుల ఆరోగ్యాలపై పడే ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకోకపోవడం సరికాదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఎన్ని గంటలు పని చేశామనేది కాదు. ఎంత క్వాలిటీగా పని చేశామనేది ముఖ్యమని ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా అభిప్రాయపడ్డారు. క్వాంటిటీ కన్నా క్వాలిటీయే ముఖ్యమని, ఆదివారాలుతనను చూస్తూ ఉండడమే తన భార్యకు ఇష్టమని సీరమ్ ఇనిస్టిట్యూట్ సీఈఓ అదర్ పూనావాలా పేర్కొన్నారు. పనితో పాటు జీవితాన్ని బ్యాలెన్స్ చేసుకోవాలని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. విద్యావంతులు, ప్రముఖ కంపెనీల్లో ఉన్నత స్థాయిలో ఉన్నవ్యక్తులే ఇలా మాట్లాడడం సబబు కాదని మాజీ బ్యాడ్మింటన్ స్టార్ గుత్తా జ్వాలా పేర్కొన్నారు. వారానికి 90 గంటలు అంటే ప్రతి రోజు 12 గంటల పాటు పని చేయాల్సిందే. ఒక్కరోజు కూడా సెలవుకూడా ఉండదు. అదే సండే లాంటి రోజుల్లో సెలవుతీసుకొని 90గంటలు భర్తీ చేయాలంటే ఆరురోజుల పాటు13గంటలు పనిచేయాలి. వారానికి 70గంటలు పని చేయాలంటే ఏడు రోజులపాటుసెలవు తీసుకోకుండా రోజుకు పదిగంటలపాటు పనిచేయాల్సి ఉంటుంది. ఆరు రోజుల్లో 70 గంటలు పనిచేస్తే రోజుకు దాదాపు 12 గంటలు పని చేయాల్సిఉంటుంది. అదే ప్రైవేట్ కార్యాలయాల్లో రోజుకు పది గంటల పనితో వారానికి 60 గంటలు పని చేయిస్తున్నారనే చర్చఉన్నది. వారానికి 70 గంటలు పనిచేస్తే అనేక తీవ్రమైన వ్యాధులు వస్తాయని, అకాల మరణం ముప్పు పెరుగుతుందని న్యూరా లజిస్టులు హెచ్చరిస్తున్నారు. 55 లేదా అంతకంటే ఎక్కువ గంటలు పని చేయడం వల్ల హార్ట్‌స్ట్రోక్ వచ్చే ప్రమాదం 35 శాతం పెరుగుతుందని చెబుతున్నారు. అంతేకాకుండా అధికబరువు, ప్రీడయాబెటిస్, టైప్ 2 మధుమేహంవంటి ప్రమాదంకూడా ఉంటుందని పేర్కొంటున్నారు. అంతేకాకుండా అధిక పని గంటలు అమలు చేస్తే మహిళా కార్మికులపై ఇంకా తీవ్ర ఒత్తిడి పెరిగే అవకాశముంది. ●

# ఉద్యోగ అవకాశాలపై సంక్షోభాల ప్రభావం

డి జె మోహన రావు

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగమనంలో ఉందని కార్మిక మార్కెట్లు పూర్తిగా కోలుకోవడం కష్టమని జనవరి 16వ తేదీనాడు విడుదల చేసిన ప్రపంచ ఉపాధి సామాజిక దృక్పథం పోకడలు 2025 నివేదిక తెలిపింది. ప్రపంచ ఆర్థిక, భౌగోళిక రాజకీయ సంక్షోభాలను అతివ్యాప్తి చేయడం వల్ల ఏర్పడే కార్మిక మార్కెట్ అంతరాయ పరిధి పరిణామాలను నివేదిక కవర్ చేస్తుంది. కార్మికుల సమూహాలలో ప్రపంచ నమూనాలు, ప్రాంతీయ వ్యత్యాసాలు ఫలితాలను విశ్లేషిస్తుంది. ఉత్పాదకత,ఉద్యోగ నాణ్యత, ఉద్యోగ అవకాశాలపై వివిధ సంక్షోభాల ప్రభావం ఈ పోకడలు ప్రపంచవ్యాప్తంగా సామాజిక న్యాయాన్ని ఎలా దెబ్బతీస్తాయనే దానిపై నివేదిక ప్రత్యేక శ్రద్ధచూపుతుంది. 2024లో శ్రామిక శక్తికి అనుగుణంగా ప్రపంచ ఉపాధివృద్ధి చెందిందని,నిరుద్యోగ రేటును 5శాతంగా ఉందని నివేదిక పేర్కొంది. యువత నిరుద్యోగం స్వల్పంగా మెరుగుపడి 12.6 శాతంగా ఉంది. అనధికారిక పని, పని పేదరికం మహమ్మారి పూర్వ స్థాయికి తిరిగి వచ్చాయి. తక్కువ ఆదాయ దేశాలు మంచి ఉద్యోగాలను సృష్టించడంలో చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నాయి. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, పెరుగుతున్న వాతావరణ మార్పుల వ్యయాలు, అపరిష్కృత రుణసమస్యలు వంటి సవాళ్లను నివేదిక ఎత్తి చూపింది, ఇవి కార్మిక మార్కెట్లను ఒత్తిడికి గురిచేస్తున్నాయి. 2023, 2022లో వరుసగా 3.3, 3.6 శాతంగా ఉన్న ఆర్థికవృద్ధి 2024లో 3.2శాతానికి పడిపోయింది. 2025లో కూడా ఇదే స్థాయిలో వృద్ధి నమోదవుతుందని మధ్యకాలికంగా క్రమంగా క్షీణత నమోదవుతుందని అంచనా వేస్తున్నారు. ద్రవ్యోల్బణం తగ్గినప్పటికీ అది ఎక్కువగానే ఉంది. వేతనాల విలువను తగ్గిస్తుంది, నివేదిక కనుగొంటుంది. వాస్తవ వేతనాలు కొన్ని అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల్లో మాత్రమే పెరిగాయి. చాలా దేశాలు ఇప్పటికీ మహమ్మారి ద్రవ్యోల్బణం ప్రభావాల నుండి కోలుకుంటున్నాయి. ద్రవ్యోల్బణం తగ్గినప్పటికీ అది ఎక్కువగానే ఉందని ఇది వేతనాల విలువను తగ్గిస్తుందని నివేదిక పేర్కొంది. కొన్ని అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలలో నిజమైన వేతనాలు మాత్రమే పెరిగాయి. చాలా దేశాలు మహమ్మారి, ద్రవ్యోల్బణం ప్రభావాల నుండి ఇంకా కోలుకుంటున్నాయి. తక్కువ ఆదాయ దేశాలలో కార్మిక శక్తి భాగస్వామ్య రేట్లు తగ్గాయని, అధిక ఆదాయ దేశాలలో, ప్రధానంగా వృద్ధ కార్మికులు, మహిళల్లో పెరుగుతున్నాయని నివేదిక కనుగొంది. ఏదేమైనా, లింగ అంతరాలు విస్తృతంగా ఉన్నాయి. శ్రామిక శక్తిలో తక్కువ మంది మహిళలు ఉన్నారు. ఇది జీవన ప్రమాణాలలో పురోగతిని పరిమితం




చేస్తుంది. యువతలో భాగస్వామ్యం గణనీయంగా పడిపోయింది. చాలా మంది విద్య, ఉపాధి,శిక్షణ (నీట్)లో లేరు. ఈ ధోరణి ముఖ్యంగా అల్పాదాయ దేశాలలో స్పష్టంగా కనిపిస్తుంది. ఇక్కడ యువకుల నీట్ రేట్లు మహమ్మారికి ముందు చారిత్రక సగటు కంటే దాదాపు 4శాతం పాయింట్లు పెరిగాయి. ఇది వారిని ఆర్థిక సవాళ్లకు గురిచేస్తుంది. తక్కువ ఆదాయ దేశాలలో నీట్ రేట్లు 2024లో పెరిగాయి. యువకులు 15.8 మిలియన్లు (20.4 శాతం), యువతులు 28.2మిలియన్లు (37.0 శాతం) చేరుకున్నారు. ఇది 2023 నుండి వరుసగా 5 లక్షలు,7లక్షలు, పెరుగుదలను సూచిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా 2024లో 8.58 కోట్ల యువకులు (13.1 శాతం), 17.33 కోట్ల యువతులు (28.2 శాతం) నీట్‌కు హాజరయ్యారు. పని చేయాలనుకుని ఉన్నా కానీ ఉద్యోగం లేని వ్యక్తుల అంచనా సంఖ్య 2024లో 40.2 కోట్లకు చేరుకుంది. వీరిలో 18.6 కోట్ల మంది నిరుద్యోగులు, 13.7 కోట్ల మంది తాత్కాలికంగా పనికి అందుబాటులో లేనివారు,7.9 కోట్ల మంది నిరుత్సాహపరులైన కార్మికులు ఉద్యోగాల కోసం వెతకడం మానేశారు. మహమ్మారి తర్వాత ఈ అంతరం క్రమంగా తగ్గుతున్నప్పటికీ వచ్చే రెండేళ్లలో ఇది స్థిరపడుతుందని భావిస్తున్నారు. గ్రీన్ ఎనర్జీ,డిజిటల్ టెక్నాలజీల్లో ఉద్యోగ వృద్ధికి ఉన్న అవకాశాలను ఈ అధ్యయనం గుర్తించింది. సోలార్, హైడ్రోజన్ విద్యుత్ పెట్టుబడులతో ప్రపంచవ్యాప్తంగా పునరుత్పాదక ఇంధన ఉద్యోగాలు 1.62కోట్లకు పెరిగాయి. ఏదేమైనా ఈ ఉద్యోగాలు అసమానంగా పంపిణీ చేయబడ్డాయి. దాదాపు సగం తూర్పు ఆసియాలో ఉన్నారు. డిజిటల్ టెక్నాలజీలు కూడా అవకాశాలను అందిస్తున్నాయని,అయితే ఈ పురోగతి నుండి పూర్తిగా ప్రయోజనం పొందడానికి చాలా దేశాలకు మౌలిక సదుపాయాలు, నైపుణ్యాలు లేవని నివేదిక పేర్కొంది.సామాజిక న్యాయం, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు గౌరవప్రదమైన పని, ఉత్పాదక ఉపాధి అవసరమనిఐఎల్వో పేర్కొంది. ఇప్పటికే దెబ్బతిన్న సామాజిక ఐక్యత, పెరుగుతున్న వాతావరణ ప్రభావాలు, పెరుగుతున్న అప్పులను నివారించడానికి, కార్మికమార్కెట్ సవాళ్లను ఎదుర్కోవడానికి, న్యాయమైన, మరింత సుస్థిరమైన భవిష్యత్తును సృష్టించడానికి ఇప్పుడు చర్యలు తీసుకోవాలి అని తెలిపింది. ఆర్థిక వృద్ధి, ఉద్యోగాల కల్పనకు తోడ్పడేందుకు నైపుణ్య శిక్షణ, విద్య, మౌలిక సదుపాయాలపై పెట్టుబడులు పెట్టాలి. అసమానతలను తగ్గించడానికి సామాజిక భద్రత, సురక్షితమైన పని పరిస్థితులకు మెరుగైన ప్రాప్యతను అందించాలి. తక్కువ ఆదాయ దేశాలు స్థానిక అభివృద్ధికి మద్దతు ఇవ్వడానికి రెమిటెన్స్‌లు, డయాస్పోరా నిధులనుఉపయోగించుకోవచ్చు. దక్షిణాసియాలో సాపేక్షంగా అధిక వృద్ధి రేట్లను సూచిస్తూ నివేదిక భారతదేశవృద్ధి పనితీరు ద్వారా నడపబడుతుందని పేర్కొంది. 2024లో జీడీపీ 6.2శాతం, 2025లో 5.8 శాతం వృద్ధి నమోదవుతుందని అంచనా వేసిన దక్షిణాసియాలో జీడీపీ పనితీరుకు భారత్ వృద్ధి ఊతమిస్తోంది అని తెలిపింది.2024లో 6.9శాతంగా, 2025లో 6.4 శాతంగా నమోదవుతుందని అంచనా వేసింది. మానిటరీ పాలసీ సడలింపు, బలమైన దేశీయ డిమాండ్, ప్రభుత్వ పెట్టుబడులే భారత్ వృద్ధికి కారణమని అంతర్జాతీయ మానిటరింగ్ ఫండ్ వంటి అంతర్జాతీయ సంస్థల అధ్యయనాలను ఉటంకిస్తూ నివేదిక పేర్కొంది. ●

# కుమారుడు పోషణ బాధ్యత తల్లికే సొంతం

## అతుల్ సుభాష్ ఆత్మహత్య కేసులో సుప్రీం ఆదేశాలు



**న్యూఢిల్లీ, జనవరి 20:** తన భార్య తనను మానసిక వేధింపులకు గురిచేస్తోందని 40 పేజీల లేఖ రాసి ఆత్మహత్య చేసుకున్న బెంగళూరు టెకీ అతుల్‌సుభాష్ ఏకైక కుమారుడు ఆతనిభార్య నికితా సింఘానియాతోనే ఉంటాడని సుప్రీంకోర్టు ప్రకటించింది. జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ ఎన్ కోటిశ్వర్ సింగ్ బెంచ్ ఈకేసును విచారించి సోమవారం తీర్పు వెలువరించింది. సుభాష్ తల్లి అంజుదేవి దాఖలుచేసిన పిటిషన్‌ను విచారించారు. తమ మనవడిని తమకు అప్పగించాలని, వారు ఎక్కడ దాచి ఉంచింది కూడా చెప్పడంలేదని, గోప్యంగా ఉంచుతున్నారని కోరుతూ పిటిషన్ దాఖలుచేసారు. అలాగే చిన్నారితో వీడియోల లింక్‌లో మాట్లాడిన తర్వాత కోర్టు సింఘానియా న్యాయవాదిని ఈ బాలుడిని తమముందు హాజరుపరచాలని చెప్పారు. ఇదిలా ఉండగా పిటిషనర్లు ఒక వారం రోజులు వ్యవధి ఇస్తే సమగ్ర అఫిడవిట్ దాఖలు చేస్తామని కోరారు. అయితే జస్టిస్ నాగరత్న ఆ విజ్ఞప్తిని తిరస్కరించారు. ఇదొక హెబియస్‌కార్పస్ పిటిషన్ అని మేం పిల్లాడినిచూడాలనుకుంటున్నామని, ముందు ఆతడిని కోర్టు ముందు హాజరుపరచాలని ఆదేశించి మరో తేదీన ఈ కోర్టు విచారణచేస్తుందని అన్నారు. అనేకసార్లు విచారణల్లో బెంచ్ ఆ బాలుడిని చూపించాలని ఆదేశించింది. అంతకుముందు ఇదే నెలలో సింఘానియా కోర్టుకు పిటిషన్ చెపుతూ బోర్డింగ్ స్కూలు విద్యార్థి తనకుమారుడుని హర్యానాలోని ఫరీదాబాద్ స్కూలులో చదువుకుంటున్నాడని తెలిపింది. అతుల్‌భార్య సింఘానియా అరెస్టు తర్వాత అతుల్ తల్లిదండ్రులు అంజుదేవి, పవన్‌కుమార్‌లు తమ మనవడిని తమకు అప్పగించాలని డిమాండ్‌చేసారు. సింఘానియాకు కానీ ఆమె కుటుంబీకులకు కానీ తమ మనవడి వివరాలు తెలియకూడదని గోప్యంగా ఉంచుతున్నారని వాదించారు. అయితే సింఘానియా మాత్రం తన కుమారుడు తన మేనమామ సుశీల్ సింఘానియా వద్ద ఉన్నాడని తెలిపింది. ఆతర్వాత ఎక్కడ ఉన్నాడో కూడా చెప్పకపోవడంతో కర్ణాటక,ఉత్తరప్రదేశ్, హర్యానా రాష్ట్రాల పోలీస్‌శాఖలను బాలుడి ఆచూకీ నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. తన బామ్మతో బాలుడు కనీససమయం కూడా గడపలేదని కోర్టు అంగీకరించింది. అయితే ఈకేసులో బాలుడు పిటిషనర్ నానమ్మ చెంతనే ఉండాలని లేదని జస్టిస్ నాగరత్న చెప్పారు. అంతేకాకుండా సరైన దిగువకోర్టులో బాలుడి కస్టడీ కోసం పిటిషన్ వేసుకోవాలని సూచించారు. 2019లో అతుల్ సుభాష్, నికితా సింఘానియాల పెళ్లి అయింది. 2020లో కుమారుడు జన్మించాడు. 2021లో సింఘానియా దంపతులు బెంగళూరుకు మారిపోయారు. 2022లో సుభాష్‌పై ఆమె కుటుంబ కలహాల కోర్టులో కేసులు నమోదు చేసారు. రెండేళ్ల తర్వాత సుభాష్ తన బెంగళూరు ఫ్లాట్ లోనే గత ఏడాది డిసెంబరు 9న చనిపోయాడు. 81నిమిషాల వీడియో, 24 పేజీల స్యూసైడ్‌నోట్ రాసి చనిపోయిన అతుల్ సింఘానియా ఆమె కుటుంబం తనపై తప్పుడు కేసులు నమోదు చేసిందని, తనపైనా, తన తల్లిదండ్రులపైన కేసులు వేసి మూడు కోట్లు డిమాండ్ చేస్తోందని వాదించారు. ఇలాంట "కేసుల్లో" న్యాయవ్యవస్థ కూడా మహిళల పక్షపాతిగా మారుతోందని, చట్టాలను దుర్వినియోగం చేస్తున్నారని, మహిళల రక్షణకున్న చట్టాలను ఇతర మార్గాల్లో దుర్వినియోగపరుస్తున్నారని వాదించారు.



# పరిహారం సొమ్ము వద్దన్న ఆర్జీకర్ మృతురాలి తల్లిదండ్రులు

**కోల్‌కత్తా, జనవరి 20:** ఆర్జీకర్ ఆసుపత్రిలో పిజివైద్యవిద్యార్థిని హత్యాచారంకేసులో ఏకైక నిందితుడు సంజయ్‌రాయ్‌కు జీవితఖైదు శిక్ష విదించిన న్యాయస్థానం హతురాలి కుటుంబానికి 17 లక్షలరూపాయలు పరిహారంగా చెల్లించాలని ఆదేశించింది. అయితే మృతురాలి తల్లితండ్రులు తమకు ఎలాంటి పరిహారం వద్దని కోర్టుకు నివేదించారు. న్యాయమూర్తి అనిర్బన్‌దాస్ ఈ కేసును విచారించి సీల్డాకోర్టులో సోమవారం తీర్పును వెలువరించారు. యావజ్జీవఖైదు శిక్షను విధించడంతోపాటు మృతురాలి కుటుంబానికి రూ.17లక్షలు చెల్లించాలని ఆదేశించారు. అయితే ఈకేసు అత్యంత అరుదైన కేసులు వంటి కోవలోకిరాదని అందువల్లనే మరణశిక్షను విధించాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. తీర్పు వెలువరించే సమయంలో కోర్టుహాలులో ఉన్న మృతురాలి తల్లితండ్రులు తమకు ఎలాంటిపరిహారం వద్దని న్యాయం కావాలని అన్నారు. జడ్జి స్పందిస్తూ తాను ఇప్పటికే ఉత్తర్వులు జారీచేసానని, వారికి ఇష్టమైన సమయంలో ఈ సొమ్మును వినియోగించుకోవచ్చని, అయితే ఈ పరిహారం హత్యాచారం జరిగినందుకు ఇచ్చింది కాదని, న్యాయపరంగా ఉన్న అంశాలను పరిగణనలోనికి ఇచ్చినదని అన్నారు. అయితే నిందితుడిపై నమోదయిన అభియోగాలు రుజువు అయ్యాయని అందువల్లనే ఆతడిని సాక్ష్యాల ఆధారంగానే దోషిగా తేల్చినట్లు తెలిపారు. ప్రాసిక్యూషన్ నిందితుడికి మరణశిక్షే సరైనదని వాదించింది. సమాజంలో న్యాయంపై ఉన్న విశ్వాసాన్ని పెంపొందించేందుకు ఇలాంటి నిందితులకు మరణశిక్ష వేయాలని కోరారు. అయితే ఈకేసు అత్యంత అరుదైన కేసుల కేటగిరీలోకి రాదని అలాంటి కేసులకు మరణశిక్ష విధించడం జరుగుతుందని జడ్జి తిరస్కరించారు.



# శబరిమల అయ్యప్ప ఆలయం మూసివేత!

### వెల్లడించిన ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు

**తిరువనంతపురం, జనవరి 20:** కేరళలోని శబరిమల అయ్యప్ప ఆలయంలో మండలపూజ, మకరవిళక్కు వార్షిక పూజలు వైభవంగా ముగిశాయి. దీంతో సోమవారం ఉదయం ఆలయాన్ని మూసివేసినట్లు ట్రావెన్‌కోర్ దేవస్థానమ్ బోర్డు అధికారులు వెల్లడించారు. పందలం రాజకుటుంబ ప్రతినిధి త్రికేత్తనాల్ రాజరాజ వర్మ అయ్యప్ప దర్శనం చేసుకున్న తర్వాత సోమవారం ఉదయం 6.30 గంటలకు ఆలయాన్ని మూసివేశామని పేర్కొన్నారు. ఈ సీజన్‌లో 53 లక్షల మందికిపైగా భక్తులు అయ్యప్ప స్వామి వారిని దర్శించుకున్నారని తెలిపారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. రెండునెలల పాటు జరిగే మండల, మకరవిళక్కు వార్షిక పూజల కోసం నవంబర్ 15న అయ్యప్ప ఆలయాన్ని పూజారులు తెరిచారు. మండలపూజ అనంతరం డిసెంబర్ 26న గుడిని మూసివేశారు. 41 రోజుల పాటు సాగిన పూజల్లో లక్షలాది మంది భక్తులు పాల్గొన్నారు. నాలుగు రోజుల విరామం తర్వాత డిసెంబర్ 30న సాయంత్రం 4 గంటలకు మళ్లీ ఆలయాన్ని తెరిచారు. ఈ సీజన్‌లో అయ్యప్ప భక్తులు పోటెత్తారు. రోజుకు లక్షలాది మంది భక్తులు అయ్యప్పను దర్శించుకున్నారు. మొత్తం 53 లక్షల మందికిపైగా భక్తులు అయ్యప్ప దర్శనం చేసుకున్నట్లు టిడిపి తెలిపింది. సోమవారం ఉదయం 5 గంటలకు ఆలయాన్ని తెరిచి, తూర్పు మండపంలో గణపతి హోమం చేశామని, ఆ తర్వాత మేల్శాంతి అరుణ్‌కుమార్ నంబూద్రి అయ్యప్ప విగ్రహానికి విభూతాభిషేకం నిర్వహించి, దానిని రుద్రాక్షలతో అలంకరించారని వెల్లడించారు. హరివరాసనం పారాయణం తర్వాత మేల్శాంతి ఆలయ దీపాలను ఆర్పి గర్భగుడిని అధికారికంగా మూసివేశారని చెప్పారు. అనంతరం ఆలయ తాళాలను రాజకుటుంబ సభ్యుడికి అప్పగించామని తెలిపారు.

# ప్రియుడిని హతమార్చిన యువతికి మరణశిక్ష

### కేరళ కోర్టు సంచలన తీర్పు



**తిరువనంతపురం, జనవరి 20:** తన చెలికాడికి కూల్‌డ్రింక్‌లో విషం ఇచ్చి హత్యచేసిన నేరం రుజువుకావడంతో 24 ఏళ్ల మహిళకు కేరళ కోర్టు సోమవారం మరణశిక్ష విధించింది. గ్రీష్మ అనే మహిళ తనతో ఉన్న 23 ఏళ్ల ప్రియుడు షారోన్‌రాజ్‌ను అంతంచేయాలనినిర్ణయించుకుని ఈ ఘాతుకానికి పాల్పడింది. వారి మధ్యఉన్న బంధం తెంచుకోడానికి ప్రియుడిని అంతమొందించడమే ఏకైకమార్గంగా ఆమె భావించింది. స్థానిక కోర్టు గ్రీష్మ ఆమె మేనమామలను దోషులుగా నిర్ధారించింది. ఈకేసులో నిందితురాలి వయసును చూసి క్షమించాల్సిన అవసరం లేదని నేర తీవ్రత దృష్ట్యా వారికి మరణశిక్ష విదించాల్సి వస్తోందని అలాగే ఆమె విద్యాపరమైన ఉన్న తలక్ష్యాలను కూడా పరిగణనలోనికి తీసుకోలేమని వెల్లడించింది. అయితే అంతకుముందు ఎలాంటి నేరచరిత్రలేకపోయినా ఆమె తల్లితండ్రులకు ఒక్కతే కుమార్తె అని చూసినా కూడా నేర తీవ్రతముందు అవన్నీ పరిగణనలోనికి తీసుకోలేమని న్యాయమూర్తి అన్నారు. క్రమానుగతంగా సాక్ష్యాలు, శాస్త్రియ ఆధారాలను చూపించి నేరం రుజువుపరిచింది. కేరళలో అతిపిన్న వయసులో మరణశిక్ష పడిన మొట్టమొదటి ఖైదీగా గ్రీష్మ నిలిచింది. బాధితురాలి న్యాయవాది మాట్లాడుతూ సాక్ష్యాలను కోర్టు అంగీకరించిందని తాను కోర్టులో వాదనలు వినిపిస్తున్న సమయంలోనే గుర్తించానని, కోర్టు సాక్ష్యాలను విశ్వసించిందని, అయితే ఈ తీర్పు అత్యంత అరుదైన కేసుగా పరిగణించి శిక్షను తగ్గించాలని కోరామన్నారు. అంత తీవ్రస్థాయి తీర్పు బాధితురాలికి అవసరంలేదని మరణశిక్షను జీవితఖైదుగా మార్చాలని కోరినట్లు తెలిపారు. అయితే నేరం చేసిన తీరును పరిగణనలోనికి తీసుకుంటే నిందితురాలికి మరణశిక్షే కరెక్టని ప్రత్యేక పబ్లిక్‌ప్రాసిక్యూటర్ విఎస్ వినీత్‌కుమార్ తెలిపారు. 2022లో గ్రీష్మ తన బాయ్‌ఫ్రెండ్‌కు ఒక ఆయుర్వేదిక్ టానిక్‌లో విషం కలిపి తాగించింది. 11రోజుల తర్వాత అన్ని అవయవాలు దెబ్బతిని చనిపోయినట్లు తేలింది. రాజ్ తనతో ఉన్న బంధాన్ని తెంచుకునేందుకు ఇష్టపడకపోవడంతోనే ఈదుశ్చర్యకు పాల్పడింది. తమిళనాడుకు చెందిన ఒక వ్యక్తితో తన పెళ్లి కుదిరిందని అయినా కూడా రాజ్ తన వెంటపడుతుండటంతో ఈ దురాగతానికి పాల్పడింది. పారాసిటమాల్ మాత్రలు పండ్లరసంలో కలిపి తాగించేందుకు ప్రయత్నించింది. అయితే ప్రియుడు ఆ రసం రుచి లేకపోవడంతో తాగడానికి నిరాకరించాడు. తిరువనంతపురం జిల్లాలోని పరస్సల గ్రామానికి చెందిన రాజ్ బిఎస్‌సీ రేడియాలజీ విద్యార్థి. ఈకేసులో గ్రీష్మ ఐపిసిలోని హత్య, హత్యకు కుట్ర, నమ్మకద్రోహం వంటి అభియోగాల కింద శిక్షార్హురాలని ప్రాసిక్యూషన్ వాదించింది. సాక్ష్యాలు ధ్వంసం చేసేందుకు కూడా యత్నించిందని మరో సెక్షన్ పెట్టారు. నిందితురాలి తల్లిని కూడా కస్టడీలోకి తీసుకున్నప్పటికీ ఆధారాలు సాక్ష్యాలు లేనందున ఆమెను విడుదల చేసారు.



# డొనాల్డ్ ట్రంప్ డిన్నర్‌లో నీతా అంబానీ చీరె ప్రత్యేకతలు!

**వాషింగ్టన్, జనవరి 20:** డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి హాజరయ్యేందుకు దేశవిదేశాల నుంచి అతిరథమహారథులు వాషింగ్టన్‌కు తరలివచ్చారు. వారికోసం ట్రంప్ ప్రత్యేక డిన్నర్ ఏర్పాటు చేశారు. ఈ విందుకు రిలయన్స్ సంస్థ అధినేత ముఖేష్ అంబానీతోపాటు ఆయన భార్య నీతా అంబానీ హాజరయ్యారు. అయితే ఈ డిన్నర్‌లో నీతా అంబానీ ధరించిన చీరె అందరినీ ఆకర్షించింది.

కాంచీపురం నేతతో నలుపు రంగు చీరలో నీతా అంబానీ మెరిసిపోయారు. అలాగే బ్లాక్ కలర్ ఫ్లవర్ బ్లౌజ్‌తోపాటు శతాబ్దాల నాటి ఆభరణాలను సైతం ఆమె ధరించారు. ప్రముఖ కళాకారుడు బి.కృష్ణమూర్తి ఈ చీరెను నేశారు. అలాగే బ్లౌజ్‌ను ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ మనీష్‌మల్హోత్రా డిజైన్ చేశారు. చెవులు, మెడ, చేతికి పచ్చని పూసలు, రాళ్లతో పొదిగిన ఆభరణాలను ఆమె ధరించారు.

అలాగే చేతి మణికట్టుకు సైతం పచ్చని రాయితో చేసిన ఆభరణాన్ని ధరించి.. ఈ డిన్నర్‌లోనే నీతా అంబానీ మెరిసిపోయారు. మొత్తం స్వదేశీ వస్తువులను ఇలా ధరించడం ద్వారా నీతా అంబానీ భారత్‌పై ఉన్న తన అనుబంధాన్ని మరింత ధృడపరుచుకొన్నారు.

ట్రంప్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఈ నెల 18న ముకేష్ అంబానీ దంపతులు అమెరికాకు చేరుకున్నారు. తర్వాత ట్రంప్‌ను కలిసి.. ఈ దంపతులు శుభాకాంక్షలు తెలిపారు. అందుకు సంబంధించిన ఫొటోలు, విడియోలు మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ట్రంప్ సారథ్యంలో భారత్, అమెరికా దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు కొత్త పుంతలు తొక్కుతాయన ముకేష్ అంబానీ ఆశాభావం వ్యక్తం చేశారు.

# జెఎంఎం ఉపాధ్యక్షురాలిగా కల్పనా సోరెన్



**గాండీ(జార్ఖండ్), జనవరి 20:** గాండీ ఎమ్మెల్యే ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ సతీమణి కల్పనాసోరెన్‌ను పార్టీ ఉపాధ్యపదవికి నియమితులవుతున్నారు. ఈ ఏడాది ఏప్రిల్‌లోజరిగే పార్టీ జాతీయ కన్వెన్షన్‌లోనే సోరెన్ ఈనిర్ణయం ప్రకటిస్తారని అంచనా. కల్పన కూడా పార్టీ బాధ్యతలు స్వీకరించి మరింత పటిష్టం చేయాలన్న ఉత్సాహంతో ఉన్నారు. ఈ కన్వెన్షన్‌లో జెఎంఎం ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన రికార్డుస్థాయి మెజార్టీని మరింతపెంచేదిశగా చర్చలు కూడా జరపాలని నిర్ణయించింది. జెఎంఎం 34స్థానాలను గెలిచిన సంగతి తెలిసిందే. బీహార్,అసోం, ఒడిశా, బెంగాల్, ఛత్తీస్‌ఘర్, తమిళనాడునుంచి వచ్చే ప్రతినిధులు కూడా ఈసారి కన్వెన్షన్‌లో పాల్గొంటారని పార్టీప్రతినిది ఒకరు తెలిపారు. జెఎంఎం గతంలో 2021లో కన్వెన్షన్ నిర్వహించింది. కొవిడ్‌కారణంగా నామమాత్రంగానే ఈ సదస్సును పూర్తిచేసుకుంది. అయితే ఈసారి భారీస్థాయిలో నిర్వహించాలని నిర్ణయించింది. దీనివల్ల పార్టీ ఇతర రాష్ట్రాల్లో విస్తరించే అవకాశంకూడా ఉంటుందని పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. అయితే పార్టీ కన్వెన్షన్ రాంచీలోనా లేక దుంకాలోనా అన్నది నిర్ధారణకాలేదు. స్టార్ క్యాంపెయినర్‌గా కల్పనా సోరెన్ ఈసారి ఎన్నికల్లో వందకుపైగా ర్యాలీల్లో ప్రసంగించారు. ఇండియా కూటమి విజయంలో ఆమె కూడా కీలకపాత్రపోషించారు. పార్టీ వెల్లువలాంటి విజయానికి ఆమె కీలకంగా నిలిచారు. అందుకోసమే ఇపుడు పార్టీలో ఆమెకు క్రియాశీలక భూమిక ఇవ్వాలని నిర్ణయించారు. పార్టీ ఉపాధ్యక్షపదవికి ఆమెను నామినేట్ చేస్తారని అంచనా. అంతకుముందే కల్పనా సోరెన్ రాష్ట్ర మహిళా శిశు అభివృద్ధిసంక్షేమకమిటీకి ఛైర్మన్‌గా నియమితులయ్యారు. స్పీకర్ రవీంద్ర నాథ్ ఆధ్వర్యంలో మొత్తం 25 హౌస్‌కమిటీలు కూడా ఏర్పాటుచేసారు. ఇండియాకూటమి ప్రచారంలో కూడా జార్ఖండ్ ఝుకేగానహీ ఇండియా రుకేగానహీ అన్ననినాదాన్ని బహుముఖ ప్రచారంలోకి తెచ్చారు.

# భారత్ ఆర్మీకి చెందిన డేర్‌డెవిల్స్ టీమ్ సరికొత్త రికార్డు..



**న్యూఢిల్లీ, జనవరి 20:** ఈ నెల 26న జరిగే 76వ గణతంత్రదినోత్సవాలకు దేశ రాజధాని నగరంలోని కర్తవ్యపథ్ ముస్తాబవుతోంది. ఈ వేడుకలకు విదేశీ ప్రముఖులతో పాటు పారాలింపిక్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు, ఉత్తమ పనితీరు కనబరచిన గ్రామాల సర్పంచ్‌లు, చేనేత కళాకారులు, అటవీ వన్యప్రాణి సంరక్షులు ఇలా దాదాపు 10,000 మంది ప్రత్యేక అతిథులను కేంద్రం ఆహ్వానించింది. ఇక గణతంత్ర వేడుకల్లో భాగంగా భారత ఆర్మీ ఇప్పటికే పలు విన్యాసాలు చేస్తోంది. ఈ క్రమంలో భారత ఆర్మీకి చెందని డేర్‌డెవిల్స్ టీమ్ సరికొత్త రికార్డు సృష్టించింది. కదులుతున్న బైక్స్‌పై అత్యంత ఎత్తైన మానవ పిరమిడ్‌ను నిర్మించి ప్రపంచ రికార్డు సృష్టించింది. తద్వారా అసాధారణమైన ఫీట్‌ను సాధించింది. ఏడు మోటార్ సైకిళ్లపై 40 మంది 2 కిలోమీటర్ల మేర ప్రయాణించడం ద్వారా ఈ ఘనతను అందుకుంది. ఆర్మీలోని మోటార్ సైకిల్ రైడర్ డిస్‌ప్లే టీమ్‌ను 'డేర్ డెవిల్స్' అని పిలుస్తారు. ఈ టీమ్‌కు సుదీర్ఘ చరిత్ర ఉంది. అంతేకాదు తమ ప్రదర్శనలతో అంతర్జాతీయ ప్రశంసలు కూడా అందుకుంది. ఈటీమ్ ఇప్పటికే ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్, లిమ్కా బుక్ ఆఫ్‌రికార్డ్స్ సహా 33ప్రపంచ రికార్డులను సొంతం చేసుకుంది. 1934 నుంచి ఇప్పటి వరకు డేర్‌డెవిల్స్ టీమ్ గణతంత్ర దినోత్సవ పరేడ్‌లు, ఆర్మీడే పరేడ్‌లు సహా ప్రతిష్టాత్మక కార్యక్రమాల్లో దాదాపు 1,600 మోటార్ సైకిల్స్ ప్రదర్శనలు ఇచ్చి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది.



# భయపెడుతోన్న మౌంట్‌ఇబు అగ్నిపర్వతం

### 20 రోజుల వ్యవధిలో 1000 సార్లు విస్ఫోటం!

**జకార్తా, జనవరి 20:** ఇండోనేసియా ప్రజలను మౌంట్ ఇబు అగ్నిపర్వతం వణికిస్తోంది. ఒక్క జనవరి నెలలోనే వెయ్యిసార్లు విస్ఫోటం చెందిందని ప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి. రానున్న రోజుల్లో దీని తీవ్రత మరింత ఎక్కువగా ఉండొచ్చన్న హెచ్చరికల నేపథ్యంలో చుట్టు పక్కల గ్రామాల ప్రజలను తరలించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. నార్త్ మలుకు ప్రావిన్స్‌లోని హల్మహేరా ద్వీపంలోని మౌంట్ ఇబు జనవరి నుంచి విస్ఫోటం చెందుతూనే ఉంది. ఇప్పటివరకు దాని నుంచి గాలిలోకి 0.3 కి.మీ. వరకు బూడిద ఎగసిపడింది. తాజాగా ఆదివారం 1.5కి.మీ. మేర పైవరకు బూడిద కనిపించింది. మౌంట్ ఇబు అబ్జర్వేషన్ పోస్ట్ వరకు శబ్దం వినిపించిందని ఇండోనేసియా జియోలాజికల్ ఏజెన్సీ వెల్లడించింది. ఇక ఒక్క ఆదివారయే 17సార్లు అగ్నిపర్వతం బద్దలైందని తెలిపింది. ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా చుట్టుపక్కల ఆరు గ్రామాల్లోని మూడు వేల మంది గ్రామస్థులు ఖాళీ చేయాలని అధికారులు ఆదేశాలు ఇచ్చారు. ఆ దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే పలువురు గ్రామస్థులు ఖాళీ చేయాలని అధికారులు ఆదేశాలు ఇచ్చారు. ఆ దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే పలువురు గ్రామస్థులు అధికారుల హెచ్చరికలను పాటించేందుకు నిరాకరిస్తున్నారు. తమ పంటలను మధ్యలో వదిలి వచ్చేయడానికి వారు సిద్ధంగా లేరు. అయితే అధికారులు మాత్రం వారికి నచ్చజెబుతున్నారు. ఇండోనేసియాలోని క్రియాశీలక అగ్నిపర్వతాల్లో మౌంట్ ఇబు కూడా ఒకటి. అది గత జూన్ నుంచి మరింత క్రియాశీలకంగా మారింది.



# ఐకమత్యం, లౌకికవాదం వైపే ఎన్సీపి

### మహారాష్ట్ర డిప్యూటీ సిఎం అజిత్ పవార్

**ముంబయి, జనవరి 20:** లౌకిక రాజకీయాలకు తమ పార్టీ కట్టుబడి ఉందని రాష్ట్రంలో మతపరమైన విద్వేషాలను వ్యాప్తి చేసే ప్రయత్నాలను సహించబోమని మహారాష్ట్ర డిప్యూటీ సిఎం, ఎన్సీపి చీఫ్ అజిత్ పవార్ అన్నారు. సోమవారం ఆయన జల్నాలో జిల్లా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన సారథ్యంలోని ఎన్సీపిలో కళంకిత వ్యక్తులకు చోటు ఉండదని తేల్చి చెప్పారు. మహారాష్ట్ర ఎప్పుడూ ప్రగతిశీల ఆలోచనలు, సామాజిక సామరస్యానికి నిలయం. ఎన్సీపి ఐక్యమత్యం, లౌకికవాదం వైపే నిలబడుతుంది. వివిధ వర్గాల్లో విద్వేష బీజాలను నాటే వారిని, విభజన రాజకీయాల్లో పాల్గొనేవారిని మేం సహించం, కళంకిత వ్యక్తులను మన పార్టీలో చేర్చుకోవద్దు అని పార్టీ శ్రేణులను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న మాఝీ లడ్కీ బెహన్ యోజన ఆర్థికంగా వెనుకబడిన మహిళల కోసమే. ఆదాయపు పన్ను చెల్లించే వారు సైతం నెలవారీ నగదు బదిలీ పథకం ప్రయోజనాలను పొందుతున్నారు. తమకు తాముగా వారంతా ఆ ప్రయోజనాన్ని వదులుకోవాలి. అర్హులైన లబ్దిదారులు వచ్చే నెల నుంచి రూ.1500 చొప్పున అందుకుంటారు అని అన్నారు. ఇవిఎంలపై విపక్షాల ఆరోపణలు అర్ధంలేనివని కొట్టిపారేసిన అజిత్ పవార్ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పార్టీశ్రేణులకు పిలుపునిచ్చారు.





# తెరపైకి మాయావతి రెండో మేనల్లుడు

**లక్నో, జనవరి 20:** బహుజన్ సమాజ్ పార్టీ అధినాయకురాలు, యూపి మాజీ ముఖ్యమంత్రి మాయావతి తన రెండో మేనల్లుడు ఇషాన్ ఆనంద్ (26)ను రాజకీయ తెరపైకి తెచ్చారు. రెండు రోజుల కిందట లక్నోలో జరిగిన బిఎస్పీ సమావేశంలో ఇషాన్‌ను ఆమె లాంఛనంగా పార్టీ నాయకులకు పరిచయం చేశారు. దీంతో పార్టీలో ఇషాన్ క్రియాశీలక పాత్ర పోషిస్తారనే ఊహాగానాలు ఊపందుకొన్నాయి. తన 69వ పుట్టిన రోజు వేడుకల మరుసటిరోజు జనవరి 16న మాయావతి పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పరిచయం చేసిన ఇషాన్ లండన్‌లోని యూనివర్సిటీ ఆఫ్ వెస్ట్‌మినిస్టర్‌నుంచి న్యాయవిద్య అభ్యసించారు. ఇషాన్ అన్న ఆకాశ్ ఆనంద్ ఇప్పటికే బిఎస్పీ జాతీయ కన్వీనర్‌గా ఉన్నారు. ఇటీవలి హర్యానా అసెంబ్లీ ఎన్నికల బాధ్యతలను పర్యవేక్షించిన ఆకాశ్ ప్రస్తుతం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచార పనుల్లో నిమగ్నమై ఉన్నారు. ఆకాశ్, ఇషాన్ ఇద్దరూ మాయావతి సోదరుడైన ఆనంద్‌కుమార్ సంతానం.

### నిర్లక్ష్య డ్రైవింగ్‌తో 35 మంది బలి

# చైనా వృద్ధుడికి మరణశిక్ష అమలు

**బీజింగ్, జనవరి 20:** చైనాలో ఇటీవల ఓ వ్యక్తి నిర్లక్ష్యంగా కారు నడిపి 35 మంది ప్రాణాలు పొట్టన బెట్టుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటనలో నిందితుడికి మరణశిక్ష పడగా న్యాయస్థానం ఆదేశాల మేరకు అతడికి శిక్ష అమలు చేశారు. మరో కేసులో ఓ యువకుడికీ ఇదే విధంగా మరణశిక్ష అమలు చేసినట్లు చైనా అధికారిక మీడియా సిసిటివి వెల్లడించింది. చైనాకు చెందిన ఫాన్ వీకియూ (62) అనే వ్యక్తి గతేడాది నవంబరు 11న ఝుహాయ్ నగరంలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్ బయట నిర్లక్ష్యంగా కారు నడిపాడు. అక్కడ వ్యాయామం చేస్తున్న వారిపై దూసుకెళ్లిన ఘటనలో 35 మంది మరణించగా మరో 43 మంది గాయపడ్డారు. తర్వాత కారులో తనను తాను కత్తితో పొడుచుకుని ప్రాణాలు తీసుకునేందుకు యత్నించాడు. కోమాలోకి వెళ్లిన అతడిని ఆస్పత్రిలో చేర్చారు. ఇటీవలే విడాకులు తీసుకున్నాడని, భార్యతో జరిగిన ఆస్తి పంపకంలో అసంతృప్తికి గురవడంతోనే అతడు ఈ ఘోరానికి పాల్పడ్డాడని ప్రాథమిక విచారణలో తేలింది.

ఈ కేసుపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ఈ ఘటన అత్యంత ఘోరమైనదిగా పేర్కొంటూ నిందితుడికి మరణశిక్ష విధించింది. న్యాయస్థానం ఆదేశాల మేరకు అతడికి మరణశిక్ష అమలు చేసినట్లు చైనా అధికారిక మీడియా వెల్లడించింది. చైనాలో ఇటువంటి దారుణాలు అరుదే అయినప్పటికీ గతేడాది అక్కడ ఈ తరహా ఘటనలు వరుసగా చోటుచేసుకోవడం గమనార్హం. జియాంగ్సు ప్రావిన్సులో గత నవంబరులో ఓ యువకుడు కత్తులతో దాడికి పాల్పడిన ఘటనలో 8 మంది మృతి చెందగా 17 మంది గాయపడ్డారు. ఈ కేసులో స్థానిక న్యాయస్థానం నిందితుడికి మరణశిక్ష విధించింది. పాఠశాల పూర్వ విద్యార్థి అయిన ఈ 21 యేళ్ల యువకుడికి కూడా మరణశిక్ష అమలు చేశారు.

# 'ప్రస్తుత తీర్పు సంతృప్తికరంగా లేదు' మమతా బెనర్జీ



**కోల్‌కతా, జనవరి 20:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఆర్జీకర్ ఆసుపత్రి వైద్యురాలిపై హత్యాచారం కేసులో దోషి సంజయ్‌రాయ్‌కి న్యాయస్థానం జీవిత ఖైదు విధించిన సంగతి తెలిసిందే. దీనిపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు. ఈ తీర్పుపై తాను సంతృప్తి చెందలేదని అన్నారు. జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటనకు సంబంధించిన కేసులో దోషికి మరణశిక్ష విధించాలని మేమంతా డిమాండ్ చేశాం. కానీ, అలా జరగలేదు. ఈ కేసును బెంగాల్ పోలీసుల నుంచి బలవంతంగా సిబిఐకి బదిలీ చేశారు. ఒకవేళ ఈ కేసు దర్యాప్తు బెంగాల్ పోలీసుల చేతుల్లోనే ఉంటే దోషికి మరణశిక్ష పడేలా శాయశక్తులా ప్రయత్నించేవారు. అసలు విచారణ ఎలా జరిగిందో తెలియదు. రాష్ట్ర పోలీసులు విచారించిన ఇలాంటి అనేక కేసుల్లో దోషులకు మరణశిక్ష పడింది. ప్రస్తుత తీర్పు సంతృప్తికరంగా లేదు అని విలేకరుల ఎదుట సిఎం మమతా పేర్కొన్నారు. కాగా గతేడాది ఆగస్టు 9వ తేదీ రాత్రి ఆర్జీకర్ సెమినార్ రూమ్‌లో ఒంటరిగా నిద్రిస్తున్న జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన ప్రకంపనలు సృష్టించింది. ఈ కేసు బెంగాల్ పోలీసుల నుంచి సిబిఐకి బదిలీ అయింది. దీనిలో భాగంగా విచారణ అనంతరం ప్రత్యేక కోర్టుకు అభయోగాలు సమర్పించింది. ప్రధాన నిందితుడు సంజయ్‌రాయ్‌పేరును మాత్రమే చార్జిషీట్‌లో చేర్చింది. ఆసుపత్రి ఆవరణలోని సిసిటివిలో నమోదైన దృశ్యాల ఆధారంగా సంజయ్‌ను ఆగస్టు 10న కోల్‌కతా పోలీసులు అరెస్ట్ చేశారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడిని దోషిగా తేల్చింది. శిక్ష ఖరారు చేయడానికి ముందు సంజయ్ తన వాదనలు వినిపించాడు. తాను ఏ నేరం చేయలేదని ఏ కారణం లేకుండానే తనను ఇందులో ఇరికించారని అన్నాడు. తాజాగాకోర్టు అతడికి జీవిత ఖైదును విధించింది.

# సైఫ్‌పై దాడి కేసు..కోర్టులో ఇద్దరు న్యాయవాదుల గొడవ



**ముంబై, జనవరి 20:** బాలీవుడ్ నటుడు సైఫ్ అలీ ఖాన్‌పై దాడి చేసిన వ్యక్తిని ముంబై పోలీసులు అరెస్టు చేశారు. ఆదివారం మధ్యాహ్నం ముంబై మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ముందు నిందితుడిని హాజరుపరిచారు. ఈ సందర్భంగా కోర్టులో నాటకీయ పరిణాలు చోటుచేసుకున్నాయి. నిందితుడు షెహజాద్ మహమ్మద్ తరఫున వాదించేందుకు ఇద్దరు లాయర్లు గొడవ పడ్డారు. దీంతో న్యాయమూర్తి వారిద్దరి మధ్య సయోధ్య కుదిర్చారు. ఇంతకూ ఏం చేశారంటే..సైఫ్ అలీఖాన్‌పై కత్తితో దాడి చేసిన కేసులో నిందితుడు షరీఫుల్ ఇస్లాం షెహజాద్ మహమ్మద్ రోహిల్లా అమీన్ ఫకీర్ (30)ను ఆదివారం తెల్లవారుజామున అరెస్టు చేశారు. బంగ్లాదేశ్‌కు చెందిన అతడిని థాణేలో అటవీ ప్రాంతంలో ఉన్న ఒక లేబర్ క్యాంప్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి ముంబైకి తరలించారు. అనంతరం భారీ బందోబస్తు నడుమ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. నిందితుల బోనులో నిలబడి ఉన్న షెహజాద్‌ను.. పోలీసులపై ఏమైనా ఫిర్యాదులు ఉన్నాయా అని అంటూ న్యాయమూర్తి ప్రశ్నించారు. దానికి నిందితుడు వ్యతిరేకంగా సమాధానం ఇచ్చాడు. ఈ క్రమంలో షెహజాద్ వద్దకు వెళ్లిన ఓ లాయరు.. అతని తరఫున తాను వాదిస్తానంటూ వకాలత్ పత్రంపై సంతకం చేస్తున్నాడు. అంతలో మరో న్యాయవాది కూడా నిందితుని వద్దకు వెళ్లి తాను వకాల్తా పుచ్చుకుంటానంటూ సంబంధిత పత్రాలపై సంతకం కోసం ప్రయత్నించాడు. దీంతో ఇద్దరు లాయర్లు కోర్టు హాలులోనే వాదులాడుకున్నారు. దీంతో జోక్యంచేసుకున్న న్యాయమూర్తి.. ఇద్దరూ ఒకటీమ్‌గా అతని తరఫున వాదనలు వినిపించవచ్చని తెలిపారు. దానికి ఆ ఇద్దరు న్యాయవాదులు కూడా సమ్మతించారు. కాగా, నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపర్చగా ఐదు రోజుల పోలీసు కస్టడీకి పంపిందని, ఈ దాడి వెనుక అంతర్జాతీయంగా ఏదన్నా కుట్ర ఉందా అన్న కోణంలో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. బంగ్లాదేశ్ నుంచి ఐదు నెలల క్రితం భారత్‌కు అక్రమంగా వచ్చిన నిందితుడు తన పేరును విజయ్‌దాస్‌గా మార్చుకున్నాడు. తర్వాత హౌస్ కీపింగ్ పనులు చేసేవాడు. ఆ ఇల్లు సైఫ్‌అలీ ఖాన్‌దని తనకు తెలియదని, కేవలంచోరీ కోసమే వచ్చినట్లు పోలీసువర్గాలు వెల్లడించాయి.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# యువతకు బంగారు భవిష్యత్తు అందించేందుకు సీఎం కృషి

## ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం - మంత్రి కొలుసుపార్థసారధి




**ఆగిరిపల్లి,జనవరి,20: ప్రభాతవార్త. :** రాష్ట్రంలో రానున్న ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. సోమవారం నూజివీడు నియోజకవర్గ పరిధిలోని యువతి యువకులకు అమరరాజా కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఆగిరిపల్లి సమీపంలోని గోపాలపురం ఎస్ ఆర్ ఐ కళాశాలలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను జ్యోతి ప్రజ్వలన చేసి రాష్ట్ర మంత్రి పార్థసారథి ప్రారంభించారు. అనంతరం జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకుంటున్న అభ్యర్థులను కలిసి వారి సమస్యలను మంత్రి కొలుసు పార్థసారథి అడిగి తెలుసుకున్నారు. జాబ్ మేళాలో 10వ తరగతి, ఇంటర్, ఐటిఐ, చదివిన సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొనగా వారికి అమర్ రాజా సంస్థ ప్రతినిధులు ఇంటర్వ్యూ నిర్వహించి వారిలో సుమారు 120 మందికి ఉద్యోగ నియామక పత్రాలను




మంత్రి కొలుసు పార్థసారధితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచస్థాయి సాంకేతికతను రాష్ట్రానికి తీసుకువచ్చి యువతకు బంగారు భవిష్యత్తు అందించే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారు.

# జిల్లాలో ప్లాస్టిక్ నిరోధానికి నేడు తొలి అడుగు.

- పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశలొం స్టీల్ బాటిల్స్, ప్లేట్స్.
-జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఇకనుండి తప్పక అమలు చేయాలి.
-జిల్లాలో దశలవారీ ప్లాస్టిక్ నిర్మూలన
-తొలి దశలో క్యారీ బ్యాగులు, టీ గ్లాసులు నిషేధం.
-మలి విడతగా మరిన్ని ప్లాస్టిక్ వస్తువుల నియంత్రణకు కృషి.
-ఫిబ్రవరి 1 నుండి క్యారీ బ్యాగులు, టీ క్లాసులు వినియోగంపై ముమ్మరంగా తనిఖీలు.
- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.



**భీమవరం జనవరి 20 ప్రభాతవార్త :** జిల్లాను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు నేను కలెక్టరేట్ నుండే ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లాలో మొట్టమొదటిగా జిల్లా కలెక్టరేట్ నందు లి"ప్లాస్టిక్ నిషేధిత థీమ్"లి ను ప్రారంభించి, సమావేశానికి విచ్చేసిన అధికారులకు స్టీలు పాత్రల నందు మాత్రమే త్రాగునీటిని, స్నాక్స్, తేనీటిని అందించేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్లాస్టిక్ ని నిరోధించడం అనేది మాటలలో కాకుండా నూరు శాతం అమలకు కృషి చేయాలని సంకల్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోనే పశ్చిమగోదావరి జిల్లాలో మోడల్ జిల్లాగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రతి ఒక్క అధికారి కంకణబద్ధులై కృషి చేయాలన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి కోరుకుంటున్న స్వర్ణాంధ్ర సాధనలో మనమందరం భాగస్వామ్యులమై పరిసరాల పరిశుభ్రత ద్వారా ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ ను స్థాపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి జిల్లా అధికారి జిల్లాలోని సంబంధిత డివిజన్, మండల, గ్రామస్థాయి కార్యాలయాల్లో ప్లాస్టిక్ కు బదులుగా ఆరోగ్యవంతమైన ప్రత్యామ్నాయులను వినియోగించేందుకు ఆదేశించాలని సూచించారు. సమావేశంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి శివన్నారాయణ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కే రామచంద్రారెడ్డి, డి ఆర్ డి ఎ పి డి ఎమ్ ఎస్ ఎస్ వేణుగోపాల్, డిపిఓ అరుణ శ్రీ, గ్రామ వార్డు సచివాలయం అధికారి వై.దోసి రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ను కలిసిన బిజెపి నేత కబర్ధి

**పాలకొల్లు ప్రభాతవార్త :** కేంద్ర హెూం శాఖ,సహకార శాఖల మంత్రివర్యులు, బిజెపి జాతీయ మాజీ అధ్యక్షులు అమిత్ షా ని బిజెపి కృష్ణా జిల్లా ఇంచార్జ్ ,పాలకొల్లు ఏఎంసీ మాజీ చైర్మన్ ఉన్నమట్ల కబర్ధ గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో స్వయంగా కలుసుకొని వీడ్కోలు చెప్పారు. అమిత్ షా ఆదివారం ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని కొండ పావులూరు గ్రామంలో ఉన్న జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ (యన్.ఐ డి ఎం)దక్షిణ ప్రాంగణం ప్రారంభోత్సవం, బహిరంగ



సభల్లో పాల్గొన్నారు. తిరిగి వెళ్లడం కోసం గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం కు చేరుకున్నారు .ఈ సందర్భంగా బిజెపి టిడిపి,జనసేన ఎన్ డి ఏ కూటమి నేతలతో కబర్ధి అమిత్ షా ను స్వయంగా కలుసుకొని వీడ్కోలు చెప్పారు. ఈ అవకాశం ఇచ్చిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం పార్లమెంటు సభ్యులు, దగ్గుబాటి పురందేశ్వరి, బిజెపి రాష్ట్ర మంత్రివర్యులు మధుకర్ కు కబర్ధి ధన్యవాదములు తెలిపారు.

# మహిళలు, బాలికలు, వృద్ధుల, రక్షణ కొరకు అభయ వాహనం ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమం

**ఏలూరు టౌన్, జనవరి 19,ప్రభాత వార్త :** ఏలూరు జిల్లాలో ప్రప్రధమంగా వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి సమాజంలో జరుగుతున్నటువంటి అనర్థాలను గురించి ప్రజల్లో చైతన్యం తిసుకోనువచ్చుట కొరకు మహిళల, బాలికల, వృద్ధుల రక్షణ కొరకు, అభయ దృశ్య రూపక ( వీడియో) వాహనము ను ద్వార చట్ట ప్రక్రియ లపై ప్రజలకు అవగాహన ను ఈరోజు అనగా 19.01.2025 వ తేది నాడు ఏలూరు కంద్రిక గూడెం తదితర ప్రాంతాలలో ప్రచార కార్యక్రమాలను నిర్వహించారు. ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ వారి ఆదేశాల ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు గారు మహిళా ఎస్సై కాంతిప్రియ మరియు సిబ్బందితో అభయ మహిళా రక్షణ వాహనం ద్వారా మహిళలు, బాలికలు, వృద్ధులు, మరియు సమాజంలో అటువంటి బలహీన వర్గాలకు చట్టాల ద్వారా రక్షణ కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతోంది.

**ముఖ్య కార్యక్రమాలు:**

1. బాల్యవివాహాల నిర్మూలన:

బాల్యవివాహాలు నిర్వహిస్తున్న వారి మీద తక్షణ చర్యలు తీసుకోవడానికి పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి పెట్టింది. ఈ విషయం గురించి ప్రజలు 1098 హెల్ప్‌లైన్ నెంబరు ద్వారా సమాచారాన్ని అందించవచ్చు.

**2. సైబర్ నేరాలపై అవగాహన:**

ఉద్యోగ, రుణ తప్పుడు ప్రకటనలు, అలాగే ఆప్‌కే యాప్‌ల ద్వారా జరుగుతున్న మోసాలకు సంబంధించిన సమాచారం ప్రజలకు అందించబడింది. సోషల్ మీడియా ద్వారా జరిగే మోసాలు మరియు దానివలన కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించబడింది. తెలియని వ్యక్తుల నుండి వచ్చిన లింకులు లేదా సందేశాలను తెరవకుండా ఉండమని సూచనలు చేయడం జరిగింది. ఎవరైనా సైబర్ నేరాలకు గురైన వెంటనే సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి అవగాహనను,

**3. సహాయక నెంబర్ లు ప్రచారం:**

అత్యవసర పరిస్థితుల్లో సత్వర సహాయం పొందేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 112 ను వినియోగించవచ్చు. పోలీసులు ఇచ్చే సేవల పట్ల ప్రజలలో విశ్వాసం పెంచుతూ, అత్యవసర సేవలు వేగంగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.



**4. ప్రచార కార్యక్రమాలు:**

అభయ వాహనాల ద్వారా మహిళా పోలీసులు పలు పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు మరియు ఇతర ప్రధాన ప్రాంతాల్లో పర్యటిస్తూ, ప్రజలలో చట్టాలు మరియు రక్షణ చర్యలపై అవగాహన పెంచుతున్నారు.

**ఎస్పీ సూచనలు:**

జిల్లాలో ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలు లేదా సామాజిక సమస్యలు ఉన్న సందర్భంలో ప్రజలు వెంటనే 9550351100 నెంబరు ద్వారా వాట్సాప్ ద్వారా సమాచారాన్ని తెలియజేయాలి. ప్రజల భాగస్వామ్యంతో నేర నిర్మూలనకు సహకారం అందించగలరు.

# ఆటో డ్రైవర్‌పై ఎమ్మెల్యే జులుం ఎంతవరకు సమంజసం

## -మాజీ మంత్రి కారుమూరి ధ్వజం

**తణుకు, జనవరి 20(ప్రభాతవార్త):** ఒక సామాన్యుడైన ఆటో డ్రైవర్‌పై తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ జులుం ప్రదర్శించడం ఎంతవరకు సమంజసమని మాజీ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు మండిపడ్డారు. తణుకు వైఎస్సార్సీపీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉండ్రాజవరం మండలం కానూరు గ్రామానికి చెందిన వైఎస్ జగన్ అభిమాని పంజా దుర్గారావు తన ఆటోపై వైఎస్ జగన్ బొమ్మ వేసుకున్నారని ఓర్వలేకపోయారని అన్నారు. ఎమ్మెల్యే రాధాకృష్ణ కారుకు దారి ఇచ్చినప్పటికీ వెళ్లకుండా ఆటోను అడ్డగించి దుర్భాషలాడి అక్రమ కేసులు బనాయించడం దారుణమన్నారు. ఇందుకు ప్రతిగా దుర్గారావు తమ కారుకు దారి ఇవ్వకుండా వెళ్తూ తన అనుచరిడిని చంపేస్తానని బెదిరించినట్లు కథ అల్లి కేసు పెట్టించారని ఎద్దేవా చేశారు. ఆటో వెనుక ఎమ్మెల్యే కారు ఎంత దూరం ప్రయాణించింది ఎలా ప్రయాణించదనే సీసీ ఫుటేజీలు తమ వద్ద ఉన్నాయన్నారు. రాష్ట్రపతి రోడ్డులోని రిలయన్స్ మాల్ ప్రాంతంలో ఆటోకి ఎమ్మెల్యే కారును అడ్డుపెట్టిన దృశ్యాలు నమోదైన సీసీ ఫుటేజీ చూపించారు.

**పశువధశాల మూయించాలి...**

లేహం ఫుడ్ ప్రొడక్ట్స్ పేరుతో తేతలిలో నిర్వహిస్తున్న పశువధ శాలకు సంస్థ చూపిస్తున్న అనుమతులు అక్రమమని గోసేవాసమితి, సీనియర్ న్యాయవాదులు తణుకు తహసిల్దారు ముందు నిరూపించారని అయినా కొనసాగుతుందంటే దానికి బాధ్యత ఎమ్మెల్యేనే వహించాలని మాజీ మంత్రి కారుమూరి అన్నారు. జిల్లా కలెక్టరు ఒక వారంలో విచారణ చేయించి నివేదిక ఇస్తామని చెప్పారని అందుకోసం వేచి చూస్తున్నామని స్పష్టం చేశారు. లేహం సంస్థ సెంటు భూమి కొనుగోలు చేయకుండా, నిబంధనల మేరకు ఉండాల్సిన భూమి లేకుండా కేవలం లీజుకు తీసుకుని నిర్వహిస్తుంటే అధికారులు చూస్తూ ఉన్నారంటే ఏమనుకోవాలని ప్రశ్నించారు. తణుకుకు పట్టిన ఈ దరిద్రాన్ని ఆపకపోతే రాబోయే రోజుల్లో



శాంతియుతంగా పాదయాత్రకు దిగనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో పెరవలి ఎంపీపీ కాచ్చెర్ల ప్రసాద్, వైఎస్సార్సీపీ పబ్లిసిటీ వింగ్ జిల్లా అధ్యక్షులు జిల్లూరి జగదీష్, వీరమల్లు ఫణీంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నామమాత్రంగా కూడా జరగని పారిశుధ్య పనులు

చాట్రాయి, జనవరి 19, ప్రభాతవార్త : ఆంధ్ర రాష్ట్రం మొత్తం మూడో శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర పేరుతో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టినా చాట్రాయిలో మాత్రం మచ్చుకైనా కానరాలేదు. చాట్రాయి మండలంలో ఏ గ్రామం వెళ్లిన అపరిశుభ్రం తాండవిస్తోంది అనడంలో ఎటువంటి సందేహం లేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిస్తే మారుమూల ఉన్న తెలుగుదేశం నాయకులు సైతం సొంత డబ్బులిచ్చినట్లుగా ఫోటోలు ఇచ్చారు కానీ పారిశుధ్య విషయంలో ఎందుకు ముందుకు రాలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు బయటకు రాకపోవడంతో అధికారులు కూడా నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించినట్లు తెలుస్తోంది. ఒక్క అధికారి కూడా ఈ కార్యక్రమాన్ని చాటాయి మండలంలో నిర్వహించిన దాఖలాలు మచ్చుకైన కానరాలేదు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మరియు సమాచార శాఖ మాత్యులు నూజివీడులో పలు ప్రదేశాలలో పారిశుధ్య కార్యక్రమాలలో పాల్గొన్నప్పటికీ చాట్రాయి మండలంలో ఆ ఊసే ఎత్తలేదు. ప్రతి గ్రామంలో పారిశుధ్యం ఆమడ దూరంలో ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాట్రాయి మండలంలో చాలా గ్రామాలలో అపరిశుభ్రం కొట్టొచ్చినట్టు కనపడుతుంది. ప్రభుత్వ కార్యాలయాలు వద్ద కూడా ఇదే పరిస్థితి కనపడుతోంది. ఇక పాఠశాలల విషయానికొస్తే పిల్లలతోనే ఉడిపించి ఉపాధ్యాయులు చేతులు దులుపుకునే పరిస్థితి కూడా లేకపోలేదు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే దేశం అభివృద్ధి చెందుతుందని లక్ష్యంతో ప్రధానమంత్రి స్వచ్ఛభారత్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఆయన ఆశయానికి ఆలోచనకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టుగా అంత శ్రద్ధ చూపకపోవడంపై పలు విమర్శలు వస్తున్నాయి. దీనికి తోడు రోడ్డు పక్కన పేడ కుప్పలు పారిశుద్యానికి ఆటంకంగా మారగా ఏనాడు అధికారులు ఈ కార్యక్రమం పై చిత్తశుద్ధి చెప్పకపోవడంతో రోడ్డు వెంట ప్రయాణిస్తున్న వారికి దుర్వాసన తప్పటం లేదు. గతంలో కొందరు కొన్ని గ్రామాలను దత్తత తీసుకున్నామని ప్రకటనలు చేసినప్పటికీ ఆ గ్రామాల్లో కూడా పారిశుధ్యం కనపడకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు విమర్శలు చేస్తున్నారు. చాలా గ్రామాలలో మంత్రి ఆదేశాలు బేఖాతరు చేస్తున్నారంటంలో ఎటువంటి సందేహం



లేదు. రక్షిత మంచినీటి పథకానికి సంబంధించిన పైపులైన్లు లీకైనప్పటికీ పంచాయతీలు పట్టించుకోకపోవడంతో కలుషిత నీరు వస్తుందని పలువురు ఆరోపిస్తున్నారు. రక్షిత మంచినీటి ట్యాంకులను సైతం శుభ్రం చేయకుండా అధికారులు కాలక్షేపం చేస్తున్నారని విమర్శలు తర్వాత వినపడుతున్నాయి. దీనిపై కూడా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు రంగంలో దిగితే తప్ప గ్రామాలలో పారిశుధ్య పరిస్థితి మెరుగయ్యే అవకాశాలు లేవని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# పిజిఆర్ఎస్ కు 247 అర్జీలు..

## జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.



**ఏలూరు,జనవరి,20: ప్రభాతవార్త :** వివిధ సమస్యల పరిష్కారంకోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) ద్వారా అందిన అర్జీలకు అర్థవంతమైన పరిష్కారం చూపుతూ అర్జీదారుని సంతృప్త స్థాయి పెంచేదిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ లో వివిధ సమస్యలపై ప్రజల నుండి జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎం, ముక్కంటి, కె. భాస్కర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. పిజిఆర్ఎస్ లో 247 అర్జీలు అందినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో అందిన అర్జీల పరిష్కారతీరును సిఎంఓ కార్యాలయ స్థాయినుంచి జిల్లాస్థాయి వరకు పరిశీలించడం జరుగుతుందన్నారు. అధికారులు అర్జీల పరిష్కారంలో ఎటువంటి లోపం లేకుండా క్షేత్రస్థాయిలో విచారించి నాణ్యమైన రీతిలో పరిష్కరించాలన్నారు.

**అందిన అర్జీలలో కొన్ని...**

వట్లూరు గ్రామానికి చెందిన ఉదయ భాస్కరరావు రెండు నెలలు క్రితం తమకు యాక్సిడెంట్ అయి కాలుతీసివేసినారు. నాకు ఎటువంటి అర్థికంగా ఆధారంలేదని, కావున ప్రభుత్వంవారు కల్పిస్తున్న ఫించన్ ను అందజేయాలని కోరుతూ అర్జీని అందజేశారు. కొత్తవారిగూడెంకు చెందిన రాధామనోహర్ తన తండ్రి మరణ ధృవీకరణ పత్రాన్ని ఇప్పించమని అర్జీని అందజేశారు. కన్నాపురం గ్రామానికి చెందిన వెంకటేష్ స్మశనానికి వెళ్లుమార్గాన్ని ఆక్రమించుకున్నారని, ఆక్రమణ తొలగించి గ్రామ ప్రజల సమస్యను తీర్చమని అర్జీ అందజేశారు. అడవికొలనుకు చెందిన మోషే తమ గ్రామపంచాయితీ పరిధిలో పాత ఎస్సీ కాలనీలో గ్రామకంఠం మరియు అక్రమకట్టడాలు, ఆక్రమణలు తొలగించాలని, పబ్లిక్ టాయిలెట్స్ ను పరిశుభ్రం చేయాలని రోడ్డుకు అడ్డుగావున్న చికెన్ షాపును తొలగించాలని కోరుతూ అర్జీ అందజేశారు. లోపూడి గ్రామానికి చెందిన పి. నిర్మలాదేవి తమ ఆర్.ఎస్. నెం.263లో 4.60 సెంట్లు భూమి ఆన్ లైన్ చేయవల్సిందిగా కోరుతూ అర్జీ అందజేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



# నూతన ఆచంట పోలీస్ స్టేషన్ ను ప్రారంభిచిన

## జిల్లా ఎస్పీ శ్రీ అద్నాన్ నయీం అస్మి

పోడూరు (ఆచంట ), జనవరి 20,ప్రభాత వార్త: ఆచంట మండలం లో సోమవారం జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి , మరియు ఆచంట శాసనసభ సభ్యులు పితాని సత్యనారాయణ కలిసి రిబ్బన్ కత్తిరించి ఆచంట నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం పోలీస్ స్టేషన్ నందు ఎస్సై గదులను, మెన్ /ఉమెన్ వెయిటింగ్ హాల్ను, రిసెప్షన్ కౌంటర్ ను, స్టేషన్ రైటర్ గదిని, కౌన్సిలింగ్ రూమ్, కంప్యూటర్ రూమ్, లాకప్ రూము లను,కంట్రోల్ రూం అన్నింటినీ ఎస్పీ సందర్శించి ఎంతో సంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో ఇదే స్థలంలో వున్న ఒక చిన్న పెంకుటిల్లు నుండి ఆచంట పోలీసు స్టేషన్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. సదరు పెంకుటిల్లు పూర్తిగా శిధిలావస్థకు చేరడంతో ప్రజల సమస్యలు తీర్చడానికి అన్ని సదుపాయాలతో ఒక సువిశాల పోలీస్ స్టేషన్ ఉండాలనే ఆలోచనతో 2019 లో నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణం కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజా సమస్య లను పరిష్కరించే నేపథ్యంలో ఈ పోలీస్ స్టేషన్ నిర్మాణం ఇంత అదనపు హంగులతో నిర్మించడం ఎంతో అభినందించదగిన అంశమని, ఈ పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునికి న్యాయం అందించేలా చూడడం స్టేషన్ అధికారుల బాధ్యతని తెలియజేశారు. మండలంలో నలుమూలల ఉన్న ప్రజలు వివిధ సమస్యలపై పోలీస్ స్టేషన్ కు రావడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో వారి సమస్యలను పోలీసువారికి తెలియజేసే క్రమంలో వారికి సరైన సదుపాయాలు ఉండాలని, పోలీస్ స్టేషన్ నిర్మాణానంతరం ఫిర్యాదుదారులు చక్కటి వాతావరణంలో వారి సమస్యలను విన్నవించుకునే విధంగా పోలీస్ స్టేషన్ నిర్మాణం రూపుదిద్దుకుందని, అనుకున్న దానికన్నా ఎంతో



విశాలమైన వాతావరణంలో సిబ్బంది విధులు నిర్వహించేందుకు వీలుగా పోలీస్ స్టేషన్ సిద్ధం చేయడం ఎంతో అభినందించదగిన విషయమని, స్టేషన్ నిర్మాణానికి అవసరమైన తోడ్పాటును అందించిన స్థానిక శాసనసభ సభ్యులు శ్రీ పితాని సత్యనారాయణ గారికి మరియు ఇతర రాజకీయ ప్రముఖులకు జిల్లా పోలీస్ శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ వి. భీమారావు , శాసనమండలి చైర్మన్ కొయ్యే మోసేన్ రాజు, భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు, తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ, ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్, భీమవరం సబ్ డివిజన్ డిఎస్పీ రావూరి గణేష్ జయసూర్య , నరసాపురం డిఎస్పీ జి.శ్రీ వేద, తాడేపల్లి గూడెం సబ్ డివిజన్ డీఎస్పీ డి.విశ్వనాథ్, పెనుగొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్.విజయ్ కుమార్ , ఎస్ఐ లు కట్టా వెంకట రమణ,కె. గంగాధర్, సురేంద్ర కుమార్, మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడే ఉచిత కంటి వైద్య శిబిరం

**అత్తిలి - జనవరి 20 ( ప్రభాత వార్త ):** అత్తిలి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాజమహేంద్ర వరం జి ఎస్ ఎల్ ఆసుపత్రివారి సహకారంతో మంగళ వారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు లయన్స్ క్యాలండర్ అఫ్ ఈవెంట్స్ జిల్లా అధ్యక్షుడు యాతం రాంబాబు తెలిపారు .ఎటువంటి కంటి సమస్యలు ఉన్నా ఉచితంగా సేవలు అందిస్తారని తెలిపారు. అత్తిలి పరిసర గ్రామాల వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గాదిరాజు బాబు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే అంజిబాబు, శాసనమండలి చైర్మన్ మోషేన్ రాజు

**భీమవరం జనవరి 20 ప్రభాతవార్త :** డిఎన్నార్ కళాశాల అసోసియేషన్ సెక్రటరీ గాదిరాజు సత్యనారాయణరాజు (బాబు ) తండ్రి సోమరాజు (94) ఆదివారం మృతి చెందారు, వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు), ఆంధ్రప్రదేశ్ శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేను రాజు పరామర్శించారు. సోమరాజు చిత్రపటానికి ఎమ్మెల్యే అంజిబాబు. మండలి చైర్మన్ మోషేను రాజు పూలమాలలు వేసి నివాళిలర్పించి సంతాపం తెలిపారు. టిడిపి రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వరరావు, జనసేన పట్టణ అధ్యక్షులు చెనమల్ల చంద్రశేఖర్, పొత్తూరి



బాపిరాజు, బండి రమేష్ కుమార్, కారుమూరి సత్యనారాయణ మూర్తి, చిలుకూరి నరసింహరాజు తదితరులు పాల్గొన్నారు.

# పోతనపల్లిలో 10 లీటర్ల సారా స్వాధీనం

## - 500 లీటర్ల బెల్లపు ఊట ద్వంసం

చాట్రాయి, జనవరి 20, ప్రభాతవార్త : నాటు సారా రహిత ఆంధ్ర ప్రదేశ్ కోసం ప్రభుత్వం నూతనముగా ప్రవేశ పెట్టిన నవోదయం 2.0 అనే కార్యక్రమము లో బాగముగా నూజివీడు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో చాట్రాయి మండలం పోతనపల్లి చిన్న తండా గ్రామములో జరిపిన దాడులలో 10 లీటర్ల నాటు సారాయి ని స్వాదిన పరచుకొని నాటు సారాయి తయారికి సిద్దముగా ఉంచిన 500 లీటర్ల బెల్లపు ఊటను ద్వంసం చేసినట్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మస్తానయ్య చెప్పారు. నేర స్తలము నుండి పారిపోయిన దారవతు శ్రీరాములు అను అతని పై కేసు నమోదు చేసినట్లు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఏ.మస్తానయ్య తెలిపినారు. ఈ దాడులలో ఏలూరు ఎన్ఫోర్స్ మెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పీ.యస్.డి.భోగేశ్వర రావు, ఏలూరు ఇన్స్పెక్టర్ సత్యవతి,కైకలూరు స్టేషన్ సిబ్బంది మరియు నూజివీడు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ వై. ఈశ్వర రావు గారు, యం. ప్రసాద్ , మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## ఎస్సీ ఎస్టీ ప్రాంతాల దేవాలయాలకు పూజా సామగ్రి



అత్తిలి – జనవరి 20 ( ప్రభాత వార్త ):హనుమాన్ శక్తి జాగరణ సమితి ఆధ్వర్యంలో అత్తిలి మండలం లో ఉన్నఎస్ సి, ఎస్ టి ప్రాంతాల లో ఉన్న దేవాలయాలకు హైందవి వారు ఇచ్చిన ధూప దీప నైవేద్యం సామాన్లు శ్రీ హనుమాన్ శక్తి జాగరణ సభ్యులు అందజేశారు. హనుమాన్ చాలీసా పుస్తకాలు అందచేశారు. తూర్పు వీధి రామాలయం లో ప్రతి ఆదివారం సాయంత్రం 5 గంటల 30 నిమిషాలకు హనుమాన్ చాలీసా , భగవద్గీత నేర్పు తున్న ట్లు సమితి సభ్యుడు వాడపల్లి సూర్య తేజ తెలిపారు.

## కుష్టు వ్యాధి అనుమానితుల కొరకు సర్వే



పోదూరు, జనవరి–20, ప్రభాతవార్త: కుష్టు వ్యాధి నివారణలో భాగముగా సోమవారం నుండి ఫిబ్రవరి–02వ తేదీ వరకు ఇంటింటికి వెళ్ళి కుష్టు వ్యాధి అనుమానితుల కొరకు సర్వే నిర్వహిస్తున్నట్లు పోదూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డా. డి. సుప్రజ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యక స్పర్శ లేని మచ్చలు ఉన్నవారు, అరచేతులు, అరికాళ్లు స్పర్శ లేకపోవటం, చెవులపై, వీపుపై ఎదపై నొప్పి లేని బోడిపెలు రావటం, చల్లని లేదా వేడి వస్తువులను గుర్తించలేకపోవటం వంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే సంబంధిత ఏఎన్ఎంని సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమములో సిబ్బంది మరియు పర్యవేక్షకులు అందరూ పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ పర్యటనలో రాష్టానికి వరాలజల్లు:
## మంత్రి డా.నిమ్మల



పోదూరు, జనవరి–20, ప్రభాతవార్త: ప్రధాని మోడీ పర్యటనలో రాష్ట్రానికి వరాలు జల్లులు పడ్డాయాని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంకార్యక్రమం లో అభివృద్ధి జోడు గుర్రల్లా తీసుకు వెళ్ళుతున్నామని, అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు అన్నారు. సోమవారం పోదూరు మండలం అప్పన చెరువు, పెనుమదం, మట్టపర్రు, గ్రామాల్లో రూ. 4.00 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో విధ్వంసానికి గురై ఇరవై ఏళ్ళు వెనక్కి వెళ్ళిన ఆంధ్రప్రదేశ్ ను మళ్ళీ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అండతో పూర్వ వైభవం తీసుకు వచ్చుటకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. గత ఐదేళ్లలో లూలు, జాకీ, అమర్ రాజా, కీయో,తదితర పరిశ్రమలు ఎన్నో ఈ రాష్ట్రాన్ని వదిలి పొరుగు రాష్ట్రాలకు పోయాయని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలు తీసుకు వచ్చుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక డ్రగ్, గంజాయి బాటన యువతను నిర్వీర్యం చేసి గంజాయి ఆంధ్రప్రదేశ్ గా గత ప్రభుత్వ అధినేత మార్చివేశారన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ విశాఖ పట్నం పర్యటన రోజునే రెండు లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పున: నిర్మాణముకు విశేష కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో యంపిపి సబ్బితి సుమంగళి, గ్రామ సర్పంచులు బీరా జాన ప్రకాశ కుమారి, తానేటి బాబురావు, దొమ్మేటి శ్రీనివాసరావు, యంపిటీసి సభ్యులు విప్పర్తి శారద, మానేపల్లి శ్రీధరు, నాయకులు బోనం చినబాబు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, పితాని వెంకట్, యంపిడివో బి.మంగాకుమారి, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణ శాఖ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ పి రాజబాబును కలిసి సొంత ఇంటి కల నెరవేర్చాలని కూటమి ప్రభుత్వం



లింగపాలెం జనవరి 20 ప్రభాతవార్త :హనిర్మాణ కార్పొరేషన్ మేనజింగ్ డైరెక్టర్ రాజా బాబు ఐఏఎస్ కలిసి చింతలపూడి నియోజకవర్గం లోని అర్హులందరికీ సొంత ఇంటి కల నెరవేర్చాలని, నూతనంగ కూటమి ప్రభుత్వం తీసుకున్న 3 సెంట్లలో ఇంటి నిర్మాణం విషయమై వారికి ధన్యవాదాలు తెలియజేసిన చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్.

## ప్రగడవరంలో నటుసారా దుకాణాలపై ఎక్సైజ్ శాఖ దాడులు....

లింగపాలెం జనవరి 20 ప్రభాతవార్త....20వ తేదీన డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ & ఎక్సైజ్ ఏలూరు, శ్రీలత మేడం, డిస్ట్రిక్ట్ ప్రోహినబిషన్ & ఎక్సైజ్ ఆఫీసర్ (DPEO) , ఏలూరు జిల్లా, ఏ .ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారం చింతలపూడి ప్రోహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ పరిధి లో గల చింతలపూడి మండలం ప్రగడ వరం గ్రామం లో నాటు సారాయి స్థావరాలు పై దాడులు నిర్వహించగా ప్రగడవరం గ్రామమునకు చెందిన లికొనకళ్ళ జయమ్మలి అను మహిళ వద్ద నుండి (2) లీటర్లు నాటు సారాయి మరియు లింగ్యాపాలెం మండలం లోని వేములపల్లి గ్రామము నకు చెందిన లినత్తా రాములమ్మలి అను మహిళ వద్ద నుండి (10) లీటర్లు నాటు సారాయి పట్టుబడగా ఆ ఇరువురి మహిళను అదుపులో తీసుకొని నేరపు సొత్తును స్వాధీన పరుచుకొని, ఆ మహిళల పై నాటు సారాయి కేసు నమోదు చేయడమైనది!అలాగే చింతలపూడి మండలం ప్రగడవరం గ్రామంలో పాత నాటు సారాయి కేసులో నిందితురాలు అయిన కొనకళ్ళ జయమ్మను129



BNSS చట్టం ప్రకారం మరియు తొమ్మండ్రు సురేష్, కొమ్ము సతీష్సికాకోళ్ళు రమేష్అను ముగ్గురును మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ చింతలపూడి వారి ఎదుట 128 BNSS చట్టం ప్రకారం హాజరు పరచి బైండ్ ఓవర్ నమోదు చేయడమైనది!ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.ఆర్.వి.ఎల్.నరసింహా రావు, మరియు సిబ్బంది పాల్గొన్నారు అని ఎక్సైజ్ సి.ఐ. పి.అశోక్ తెలిపినారు.

## పి జి ఆర్ ఎస్ లో అందిన సమస్యలపై సత్వర పరిష్కారం
### - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం జనవరి 20 ప్రభాతవార్త :**
జిల్లా కలెక్టర్ కార్యాలయం పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలోసోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (మీకోసం) జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు. జిల్లాలో నలుమూలల నుండి వచ్చిన అర్జీదారుల నుండి194 అర్జీలను స్వీకరించారు. అర్జీదారుల నుండి స్వీకరించిన పిటీషన్లను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పి జి ఆర్ ఎస్ లో సమర్పించే అర్జీలకు సత్వరమే పరిష్కార దిశగా పనిచేయటం అత్యంత ప్రాధాన్యమన్నారు. అర్జీల పరిష్కారంలో సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. స్వీకరించిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు విచారణ చేపట్టి నిర్దేశించిన సమయంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను





అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి రీఓపెనింగ్ లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. పి జి ఆర్ ఎస్ లో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన వారిలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, గ్రామ వార్డు సచివాలయం అధికారి వై.దోసి రెడ్డి, కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, డ్వామా పిడి డా. కె.సి హెచ్ అప్పారావు ఉన్నారు.ఈ కార్యక్రమంలో వయోవృద్ధుల సంక్షేమ అప్పీలేట్ ట్రిబ్యునల్ సభ్యుడు మేళం దుర్గాప్రసాదు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం" లో 11 అర్జీల స్వీకరణ.

**- ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి**
**- ఎస్పీ శ్రీ అద్నాన్ నయీం అస్మి**

భీమవరం జనవరి 20 ప్రభాతవార్త :ప్రజా ఫిర్యాదులు పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ మరల మరల అర్జీలు పునరావృతం కాకుండా నిర్ణీత గడువులోగా చట్ట పరిధిలో శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఎస్పీ నిర్వహించారు. వివిధ రకాల సమస్యలతో వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను ఎస్పీ స్వయంగా స్వీకరించి వారి సమస్యలను విని, సానుకూలంగా స్పందించి, వారి సమస్యలపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కారం అందిస్తామని భరోసా ఇచ్చారు.సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి అర్జీదారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాలన్నారు. వివిధ సమస్యలతో పోలీస్ కార్యాలయాలకు వచ్చే బాధితులకు భరోసాగా పోలీస్ శాఖ ఉండాలన్నారు. అర్జీలు మరల మరల పునరావృతం కాకుండా పూర్తి స్థాయిలో విచారించి శాశ్వతంగా పరిష్కారం చూపాలని ఎస్పీ పోలీస్



అధికారులను ఆదేశించారు. ఈరోజు నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, భర్త/అత్తారింటి వేధింపులు,భూ–ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం, ఆస్థి తగాదాలు,ఇతర పలు సమస్యలపై మొత్తం 11 అర్జీలను ఎస్పీ స్వీకరించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) వి. భీమారావు,జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వి.పుల్లారావు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న డాక్టర్స్ పోస్టులు భర్తీ చేయాలి

చింతలపూడి.... ప్రభాత వార్త : చింతలపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న డాక్టర్స్ పోస్టులను భర్తీ చేయాలి సిపిఐ నగర కమిటీ డిమాండ్ చింతలపూడి పట్టణంలో ఉన్నటువంటి ఏరియా ఆసుపత్రి స్థాయి 50 పడకల పెంచి 23 మంది డాక్టర్స్ పోస్టులను శాంక్షన్ చేయగా ఇక్కడ 12 మంది మాత్రమే పనిచేస్తున్నారని మిగతా 11 పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేయాలని కోరుతూ సిపిఐ నగర కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు సంతకాల కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య సహాయ కార్యదర్శి తోర్లపాటి బాబు నగర కమిటీ సభ్యులు ఎస్.కె కాలేశా తాడిగడప మాణిక్యాలరావు మార్త అమ్ములు




శ్రీరాముల రామకృష్ణ మానేపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు

## పి.ఎం. సూర్యఘర్ యోజనతో ఎంతో ప్రయోజనం.
### విద్యుత్ బిల్లు ఆదా. ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ పి. సాల్మన్ రాజు.

ఏలూరు టౌన్ ,జనవరి,20, ప్రభాత వార్త : ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎపిఇపిడిసిఎల్ పర్యవేక్షక ఇంజనీర్ పి.సాల్మన్ రాజు తెలిపారు. సోమవారం స్థానిక ఆర్.ఆర్.పేట విద్యుత్ భవన్ లోని సర్కిల్ కార్యాలయంలో పీ.ఎం. సూర్య ఘర్ ముఫ్తి బిజిలి యోజన (సోలార్ రూఫ్ టాప్) పథకంపై రిజిష్టర్డ్ సోలార్ వెండర్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోలార్ రూఫ్ టాప్ కు దరఖాస్తు చేసుకున్న విద్యుత్ వినియోగదారులను రిజిష్టర్డ్ సోలార్ వెండర్స్ త్వరితగతిన కలిసి, తగిన విధంగా మార్గదర్శకం చేసి సోలార్ ప్యానల్స్ ను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని కోరారు. సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసేటప్పుడు ఎదురయ్యే అవరోధములను సమీక్షించి అప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలన్నారు. బ్యాంకుల నుండి రుణ సౌకర్యం పొందగోరే విద్యుత్ వినియోగదారులకు చక్కని సహకారాన్ని అందించాలని కోరారు. సోలార్ వెండర్స్ అందరూ తగిన లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని తక్కువ సమయంలో వీలైనంత ఎక్కువ సోలార్ రూఫ్ రూప్ టాప్ ప్యానల్స్ ను పీ.ఎం. సూర్య ఘర్ ముఫ్తి బిజిలి యోజన పథకం ద్వారా ఏర్పాటు చేసి దేశంలోనే ఏలూరు జిల్లాను అగ్రస్థానంలో నిలబెట్టాలని కోరారు. ఇందు నిమిత్తము విద్యుత్ శాఖ యొక్క సహాయ సహకారాలను ఎప్పటికప్పుడు అందజేస్తామన్నారు. సమావేశంలో ఏలూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఎం.అంబేద్కర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, టెక్నికల్ పి.రాధాకృష్ణ, ఏలూరు జిల్లా సోలార్ నోడల్ ఆఫీసర్ ఎ.రమాదేవి,18 కంపెనీల యొక్క సోలార్ వెండర్స్ ఇతర విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

## కల్లు అమ్మకాలను దెబ్బ తీస్తున్న బెల్ట్ షాపులు

నరసాపురం ప్రభాతవార్త : బెల్ట్ షాపులను అరికట్టి కల్లగీత కుటుంబాలనుఆదుకోవాలని జిల్లా ఉపాధ్యక్షులు బొక్క చంటి డిమాండ్ చేసారు. సోమవారం స్థానిక మీరా గ్రంథాలయములో నరసాపురం excise సర్కిల్ లోని గీత కార్మికుల సమావేశం శీలబోయిన మహేశ్వర రావు అధ్యక్షతన జరిగినది.ఈ సమావేశం లో బొక్క చంటి మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ గీత కార్మికుల తలరాతలు మార్చే పాలకులు రారా? అని అన్నారు. Excise వారు సిండికేట్ తో చేతులు కలిపి నందు వలెనే రాత్రి, పగలు తేడాలేకుండా గుడి, బడి, చర్చి అని చూడకుండా బెల్టు షాపుల ద్వారా మద్యం వరదలా పరిించడం వలన కల్లు అమ్మకాలు లేక ఉన్న ఉపాధి దెబ్బ తిని గీతకార్మికులు గొల్లు మంటున్నారని అన్నారు.తెలుగు దేశం కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి ఏడునెలలు అయినా గీత కార్మికుల గురించి మాట్లాడకపోవడం అన్యాయం అన్నారు.తాటి చెట్టు పై నుండి పడి చనిపోతున్నారు వారికి 10లక్షల ఎక్సగ్రెషియో తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేసారు.నరసాపురం లో వున్నా బెల్ట్ షాపులు తక్షణమే అరికట్టాలని లేని పక్షములో భీమవరంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తామని Excise వారిని హెచ్చరించారు. 50సంవత్సరాలు



పై బడిన వారికి పెన్షన్లు ఇవ్వాలని, అర్హులు అయిన క్రొత్త కల్లు గీత కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. Bc కార్పొరేషన్ ద్వారా ప్రతి కార్మికునికి 50 శాతం సబ్సిడీ పై 2లక్షల రూపాయలు చొప్పున రుణాలు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.ఈ సమావేశంలో బొక్క సోమేశ్వరం రావు, బండి పోలేశ్వర రావు, దొంగ వెంకటేశ్వర్లు, ఇర్రంకి వెంకటేశ్వర రావు, గుత్తుల దుర్గారావు, గుబ్బల నాగరాజు, పెచ్చెట్టి నరసింహారావు పాల్గొన్నారు.

## అత్తిలి లో రీ సర్వే ప్రారంభం.



అత్తిలి – జనవరి 20 ( ప్రభాత వార్త ): అత్తిలి లో రీ సర్వే ప్రారంభించినట్లు అత్తిలి తహసీల్దార్ దశిక వంశీ తెలిపారు. అత్తిలి లో 5 వేల 4 వందల ఎకరాల ఆయకట్టు ఉందన్నారు. గ్రామం లో 7 బృందాలు రీ సర్వే చేస్తాయన్నారు .సర్వే చేసేముందు రైతులకు సర్వే నంబర్ల వివరాలను రైతులకు తెలియజేస్తారన్నారు. రైతులు సర్వే కు సహకరించాలని కోరారు.

## జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమం

ఏలూరుటౌన్ , జనవరి20,ప్రభాత వార్త :జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగముగా ఈ నెల 16వ తేదీ నుంచి ఫిబ్రవరి 15వ తేదీ వరకు జిల్లా వ్యాప్తముగా రహదారి భద్రతా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రవాణా శాఖ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ జి.ప్రసాదరావు చెప్పారు. ఏలూరు ఆర్టీఓ డిపో లో డ్రైవర్లు,క్లానర్లకు రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ డ్రైవింగ్ సమయంలో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నియమాలను పాటించి నిర్దేశించిన వేగం మించకుండా వాహనాలను నడపాలన్నారు. ఏలూరు జిల్లాను రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దెందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. రహదారి భద్రతా నియమాలను తెలియజేసారు. అనంతరం ఉప రవాణా కమీషనర్ కార్యాలయానికి డ్రైవింగ్ లైసెన్స్ నిమిత్తం దరఖాస్తు చేసుకుని హాజరైన వారికి రహదారి చిహ్నాలు, రహదారి భద్రతకు తీసుకోవలసిన జాగ్రత్త చర్యలు తెలియజేసారు. రెండు చక్రాల వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు డ్రైవింగ్ చేసే వారు తప్పనిసరిగా సీటు బెల్ట్ ధరించాలన్నారు. అనంతరం ఏలూరు పాత బస్టాండ్ వద్ద రోడ్ సేఫ్టీ ఎన్ఫోర్స్మెంట్ నిర్వహించి హెల్మెట్ లేకుండా, ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న, రాష్ డ్రైవింగ్ చేస్తున్నవారిపై మరియు డ్రైవింగ్ లైసెన్స్ లేనివారిపై కేసులు నమోదు చేశారు. అదేవిధముగా హెల్మెట్ వినియోగము వలన కలిగే ప్రయోజనాలు మరియు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాల్సిన ఆవశ్యకతను ద్విచక్ర వాహనదారులకు వివరించారు. రహదారి భద్రతపై అవగాహన కల్పించడముతో పాటూ, జాతీయ రహదారి వారోత్సవాల కరపత్రాలను వాహన చోదకులకు అందించారు. ఈ కార్యక్రమాలలో ఏలూరు ఆర్టీసీ డిపో మేనేజర్ బి.వాణి మరియు అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు జగదీష్ బాబు, ప్రజ్ఞ, అజ్మీరా బద్దు, జమీర్, ఎస్. జగదీష్ బాబు, జి. స్వామి, కళ్యాణి, నరేంద్ర బాబు, పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ పెద్ద ఎత్తున నిర్వహించాలి.
### - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం జనవరి 20 ప్రభాతవార్త :సోమవారం పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరం నందు కలెక్టర్ జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు సి.నాగరాణి సభ్యత్వ నమోదుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఒక లక్ష రూపాయల కంటే ఎక్కువగా సభ్యత్వ రుసుమును సేకరించిన తణుకు తహసిల్దార్, తాడేపల్లిగూడెం మున్సిపల్ కమీషనర్ లను జిల్లా కలెక్టర్ అభినందించారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ సభ్యత్వ నమోదు ద్వారా సేకరించిన నిధులను సమాజ సేవ కార్యక్రమాలకు ఉపయోగించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా వరదలు, అగ్ని ప్రమాద బాధితుల సహాయానికి, రక్తదాన కేంద్రాల అభివృద్ధికి మరియు ఇతర మానవతా కార్యక్రమాలకు వినియోగించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని తాహసిల్దార్లు, ఎంపీడీవోలు, జిల్లా అధికారులు ఎక్కువ మొత్తంలో రెడ్ క్రాస్ సభ్యత్వాన్ని ప్రోత్సహించి, నిధులను సమీకరించాలని సూచించారు. పశ్చిమగోదావరి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అత్యధిక సభ్యత్వ నమోదు ద్వారా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. అత్యధిక సభ్యత్వ నమోదు చేసిన అధికారులను రానున్న గణతంత్ర దినోత్సవ వేడుకలలో ప్రత్యేక మెమొంట్ తో అభినందించనున్నట్లు తెలిపారు.


## ఉచిత షుగర్ వ్యాది పరీక్షా శిబిరం ప్రారంభించిన నేతలు, పాల్గొన్న కలెక్టర్

భీమవరం జనవరి 20 ప్రభాతవార్త : ప్రముఖ సినీ నటులు స్వర్గీయ కృష్ణం రాజు జన్మదినం సంధర్బంగా ఆయన సతీమణి శ్యామల దేవి ఆధ్వర్యంలోడి ఎన్ ఆర్ కళాశాల ప్లే గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన షుగర్ వ్యాధిగ్రస్తుల ఉచిత వైద్య శిబిరాన్ని సోమవారం శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేను రాజు, భీమవరం శాసన సభ్యులు పులపర్తిరామాంజనేయులు ( అంజిబాబు) జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాజీ రాజ్యభ సభ్యులు శ్రీమతి తోట సీత రామలక్ష్మి ప్రారంబించారు.



## కాళ్ళకూరు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శాశ్వత అన్నదాన పథకానికి విరాళం

కాళ్ళ జనవరి 20 (ప్రభాతవార్త) : శాశ్వత అన్నదానం పథకానికి దాత సహకారం అభినందినీయమని ఆలయ కార్య నిర్వహణ అధికారి మోకా అరుణ్ కుమార్ అన్నారు. మండలంలోని కాళ్ళకూరు స్వయంభూః శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవాలయంలో శాశ్వత అన్నదాన పథకానికి ఆకివీడు కు చెందిన మామిడి నాగార్జున రావు, కొండా కనకరత్నం దంపతులు వారి కుమారులు రూ. 1,00,160/–(ఒక లక్ష నూట అరవై రూపాయలు) విరాళం అందజేశారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణ అధికారి మాట్లాడుతూ సహకరిస్తున్న దాతలకు అభినందనలు తెలిపారు.



## చింతలపూడి ప్రభుత్వాసుపత్రిలో ఖాళీగా ఉన్న డాక్టర్ల పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

లింగపాలెం జనవరి 20 ప్రభాతవార్త....చింత లపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న డాక్టర్స్ పోస్టులను భర్తీ చేయాలి సిపిఐ నగర కమిటీ డిమాండ్ చింతలపూడి పట్టణంలో ఉన్నటువంటి ఏరియా ఆసుపత్రి స్థాయి 50 పడకల పెంచి 23 మంది డాక్టర్స్ పోస్టులను శాంక్షన్ చేయగా ఇక్కడ 12 మంది మాత్రమే పనిచేస్తున్నారని మిగతా 11 పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేయాలని కోరుతూ సిపిఐ నగర కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు సంతకాల కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య సహాయ కార్యదర్శి తోర్లపాటి బాబు నగర కమిటీ సభ్యులు ఎస్.కె కాలేశా తాడిగడప మాణిక్యాలరావు మార్త



అమ్ములు శ్రీరాముల రామకృష్ణ మానేపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు

## పశు ఆరోగ్యం పట్ల అశ్రద్ధ చేయకండి
### - పశు వైద్యాధికారి డాక్టర్ శివ నాగేంద్ర బాబు

చాట్రాయి, జనవరి 20, ప్రభాతవార్త :
పశువుల ఆరోగ్యం పట్ల అశ్రద్ధ చేయొద్దని పశు వైద్య అధికారి డాక్టర్ బి.శివ నాగేంద్రబాబు చెప్పారు. సోమవారం మండల కేంద్రమైన చాట్రాయి పశు వైద్య శాలలో పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు ఎటువంటి జబ్బు సోకినా తక్షణమే పశువైద్యాధికారిని సంప్రదించాలని ఆయన చెప్పారు. చాట్రాయి పశువైద్యశాలలో సిబ్బంది అందుబాటులో ఉంటారని ప్రభుత్వం మందులు కూడా తగిన మోతాదులో అందజేస్తుందని ఆయన చెప్పారు. ఈ శిబిరంలో దూడలలో బాహ్య మరియు అంతర పరాన్న జీవుల నిర్మూలన మందులు పంపిణీ చేసినట్లు అని చెప్పారు. పశువులలో నట్టల నివారణ మందులు, చూడి కట్టని ఎదకురాని పశువులను పరిశీలించి మందులు ఇవ్వడం జరిగిందని అని చెప్పారు. గొర్రెలు మేకలలో నట్టల నివారణ మందులు మరియు వ్యాక్సిన్ వేయటం కూడా



జరిగిందని చెప్పారు. శిబిరానికి వచ్చిన 150 ఆరు పశువులకు నట్టల నివారణ మందులు, 400 గొర్రెలు మేక పిల్లలకు నట్టల నివారణ మందులు,23 పశువులకు చూడి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు ఆయన వివరించారు. ఈ వైద్య శిబిరాలతో పాటు ప్రభుత్వం అందిస్తున్న వైద్య సదుపాయాలను కూడా పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## రీసర్వే పక్కగా నిర్వహించాలి: సబ్ కలెక్టర్ దాసిరాజు

పోడూరు (ఆచంట), జనవరి 20,ప్రభాత వార్త : గ్రామాల్లో నిర్వహిస్తున్న రీ సర్వేలో ఇటువంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని నరసాపురం సబ్ కలెక్టర్ దాసి రాజు. అన్నారు. ఆచంట మండలం కోడేరు గ్రామం లో సోమవారం సాయంత్రం సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జి కనకరాజు, డిటి రాజేశ్వరి, ఆర్ ఐ జయలలిత తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేసింది
### కారుమూరి ఎమ్మెల్యే ధ్వజం

తణుకు జనవరి 20(ప్రభాతవార్త ):అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలను, నాయకులను ఇబ్బందులకు గురిచేసిన చరిత్ర మీదేనని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావుపై మండిపడ్డారు . సోమవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలో ఉన్నప్పుడు మంచి చెడు ఆలోచించకుండా ప్రతిపక్ష పార్టీ వారిని కాకుండా స్వపక్షంలో ఉన్న వారిని సైతం అనేక ఇబ్బందులకు గురిచేసి వారిపై పోలీసు కేసులు పెట్టించి జైలు పాలు చేసిన అనుభవం కారుమూరిదేనని ఎమ్మెల్యే విమర్శించారు. ఆటో డ్రైవర్ పై నోరు పారేసుకుని స్థాయి అతని కాదని చట్టాన్ని చేతిలోకి తీసుకునే అలవాటు లేదన్నారు. ఈ సందర్భంగా గతంలో కారుమూరి ద్వారా ఇబ్బందులకు గురైన వారు అంటూ పలువురితో ఆయన మాట్లాడించారు. వారిలో వైసిపి నుంచి టిడిపిలోకి చేరిన మట్ట వెంకట్, కొన్నిటి శివ, మల్లిన రామకృష్ణ, బొబ్బ వేణులు కారుమూరి అధికారంలో ఉండగా తమను పోలీసు కేసుల ద్వారా ఇబ్బందులకు గురిచేసిన వైనాన్ని విలేకరుల ముందు ప్రస్తావించారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'సంక్రాంతికి వస్తున్నాం' చేయడం హాపీగా ఉంది..

ప్రతి సంవత్సరం ఒక పండగ వాతావరణంతో మొదలౌతోంది. నా కెరీర్‌లో బిజీయస్ట్ ఇయర్ 2025. ప్రపంచ మంతటా తెలుగు సినిమా విజయ బావుటా ఎగురు వేయడం గర్వకారణంగా వుంది. ఇలాంటి సినిమాలో నేను ఇంత బిజీగా ఉంటూ విభిన్న పాత్రలతో ఇటు థియేటర్‌లో అటు ఓటీటీలో ప్రేక్షకులని అలరించడం నా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు నవరసరాయ

డా. నరేష్ విజయ్ కృష్ణ జనవరి 20 ఆయన బర్త్ డే. ఈ సందర్భంగా విలేకరులతో ముచ్చటించారు.

ప్రతి సంవత్సరం ఒక పండగ వాతా వరణంతో మొదలౌతోంది. గత పదేళ్ళుగా యాక్టర్‌గా మళ్ళీ మెట్టుమెట్టు ఎదుగుతూ వస్తున్నా ను. వరుస విజయాలు వస్తున్నాయి. మొన్న బాహు బాలి, నిన్న పుష్ప2, నేడు సంక్రాంతికి వస్తున్నాం..ఇలా ప్రపంచమంతటా తెలుగు సినిమా విజయ బావుటా ఎగురు వేయడం గర్వకారణంగా వుంది. ఇలాంటి సినిమాలో నేను ఇంత బిజీగా ఉంటూ విభిన్న పాత్రలతో ఇటు థియేటర్‌లో అటు ఓటీటీలో ప్రేక్షకులని అలరించడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఈ సంవత్సరం విడుదలైన గేమ్ ఛేంజర్, డాకు మహారాజ్, సంక్రాంతికి వస్తున్నాం .. ఇలా అన్నీ తెలుగు సినిమాలు వంద కోట్లు దాటడం మన సక్సెస్. ప్రత్యేకంగా సంక్రాంతి వస్తున్నాం విజయం చాలా సంతోషాన్ని ఇచ్చింది. అనిల్ రావిపూడి నా ఫేవరేట్ డైరెక్టర్. ఆయన డైరెక్షన్‌లో దిల్ రాజు నిర్మాణం లో చేసిన సంక్రాంతి




వస్తున్నాం మూడు వందల కోట్లు దాటుతుం దని విన్నప్పుడు చాలా సంతోషంగా అనిపించింది. ఇందులో చేసిన చీఫ్ మినిస్టర్ క్యారెక్టర్ ప్రేక్షకులందరినీ ఆకట్టుకోవడం ఆనందంగా వుంది. ఈ ఏడాది బిగ్ సక్సెస్‌తో స్టార్ట్ అయ్యాను. ఈ సక్సెస్ అందరికీ కొనసాగాలని కోరుకుంటున్నాను. నా కెరీర్‌లో బిజీయస్ట్ ఇయర్ 2025. తొమ్మిది సినిమాలు ఏకకాలంలో షూటింగ్‌లో వున్నాయి. అన్నీ అద్భుతమైన సినిమాలు. ఇందులో రెండు లీడ్ రోల్స్ చేస్తున్నాను. గత ఏడాది వచ్చిన వీరంజనేయులు విహారయాత్ర ఓటీటీలో నాకు కొత్త మార్కెట్‌ని తెచ్చి పెట్టింది. శర్వానంద్ హీరోగా రామ్ అబ్బరాజు దర్శకత్వంలో ఓ హిలేరియస్ ఫిల్మ్ చేస్తున్నాం. అలాగే నారా రోహిత్‌తో సుందర కాండ, ఇంద్రగంటి సారంగ పాణి జాతకం, రవితేజతో ఓ సినిమా చేస్తున్నాను. మారుతి రైటింగ్స్‌లో బ్యూటీ అనే సినిమాలో లీడ్ రోల్ చేస్తున్నాను. చాలా సినిమాలు మీముందుకు రాబోతున్నాయి. ప్రతిపాత్ర విభిన్నంగా వుంటుంది. సీనియర్ డైరెక్టర్స్‌తో పాటు యంగ్ డైరెక్టర్స్ నా కోసం ప్రత్యేకంగా పాత్రలు రాయడం ఆనందంగా వుంది. దాదాపు ఏడు సినిమాలు యువ దర్శకుల దర్శకత్వంలోనే చేస్తున్నాను. సినీ పరిశ్రమలో సక్సెస్ ఫుల్‌గా 52 పూర్తి చేసుకోవడం ఆనందంగా వుంది.

# 24న 'హత్య' విడుదల

మహాకాల్ పిక్చర్స్ పతాకంపై ఎస్ ప్రశాంత్ రెడ్డి నిర్మాణంలో శ్రీ విద్యా బసవ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'హత్య'. ఈ చిత్రంలో ధన్య బాలకృష్ణ, పూజా రామచంద్రన్, రవి వర్మ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. జనవరి 24న ఈ చిత్రం గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో చిత్రయూనిట్ సోమవారం నాడు మీడియా ముందుకు వచ్చారు. ఈ నేపథ్యంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో, దర్శకురాలు శ్రీవిద్య బసవ మాట్లాడుతూ, మధ' చిత్రానికి చాలా కష్టాలు ఎదుర్కొన్నాను. కరోనా వల్ల ఆ సినిమా సక్సెస్‌ను ఎంజాయ్ చేసుకోలేకపోయాను. ప్రశాంత్ వల్ల ఈ హత్య చిత్రం ఈ స్థాయికి వచ్చింది. పెట్టే ప్రతీ పైసాకి బాధ్యత వహించాలని చాలా జాగ్రత్తగా సినిమాను తీశాం. లాభసాటి ప్రాజెక్టుగా హత్యను మల్చాలని అనుకున్నాను. హత్య షూటింగ్ టైంలో మేం చాలా కష్టాల్ని ఎదుర్కొన్నాం. మధ మూవీని చాలా మందికి చూపించి రిలీజ్ చేయమని అడిగాను. కానీ ఇప్పుడు మాత్రం ఎవ్వరినీ అడగలేదు. మా ట్రైలర్ వచ్చాక డిస్ట్రిబ్యూటర్లే వచ్చి మా సినిమాను అడిగారు. మేం సినిమా చూశాం. మాకు నమ్మకం పెరిగింది. ఈ సినిమా పట్ల నేను చాలా గర్వంగా ఉన్నాను. మా టీం కూడా ఈ సినిమాను చూసి ఫుల్ హ్యాపీగా ఉంది. మేం తప్పులు చేస్తూనే ఫిల్మ్ మేకింగ్‌ను నేర్చుకున్నాం. రవి అద్భుతంగా నటించారు. ఆయన పాత్రకు అందరూ కనెక్ట్ అవుతారు. సుధ పాత్రలో ధన్య అందరినీ ఆకట్టుకుంటుంది. ఎంతో ప్రిపేర్ అయి సెట్స్‌కు వస్తుంది. సలీమ కారెక్టర్‌లో పూజ మెప్పిస్తుంది. నేను ఓ మహిళా దర్శకురాలిగా మరిన్ని ఉమెన్ సెంట్రిక్ కథలు, కారెక్టర్‌లను రాయాలని అనుకుంటున్నాను. మా కెమెరామెన్ అభి సింక్‌లో పని చేస్తాడు. మ్యూజిక్ డైరెక్టర్ నరేష్‌తో నాకు చాలా ఏళ్ల నుంచి పరిచయం ఉంది. నరేష్ అద్భుతమైన సంగీతం ఇచ్చాడు. అనిల్ ఎడిటింగ్ అందరినీ ఆకట్టుకుంటుంది. ఈ సినిమా జనవరి 24న రాబోతోంది. అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది. అందరూ చూసి ఎంజాయ్ చేయండి అని అన్నారు. ధన్యా బాలకృష్ణ మాట్లాడుతూ, 'నన్ను నమ్మి ఇంత పెద్ద పాత్రను నాకు ఇచ్చిన విద్యకు థాంక్స్. చిన్నప్పటి నుంచి నాకు విజయశాంతి, మాలాశ్రీలా యాక్షన్ చిత్రాలు చేయాలనిఉండేది. ఇప్పటికి ఆ కల నెరవేరింది. ఈ చిత్రం చాలా బాగా వచ్చింది. మంచి ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్. మా చిత్రానికి పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. మా సినిమాను అందరూ చూడండి. నచ్చితే అందరికీ చెప్పండి' అని అన్నారు. పూజా రామచంద్రన్ మాట్లాడుతూ, 'మళ్లీ తెలుగు పరిశ్రమకు రావడం ఆనందంగా ఉంది. ఇక్కడ నాకు ఎంతో ప్రేమ లభిస్తుంటుంది. స్వామి రారా నుంచి నన్ను ఆదరిస్తూనే ఉన్నారు. నాకు ఇంత మంచి పాత్రను ఇచ్చిన శ్రీవిద్యకు థాంక్స్. ధన్యతో కలిసి పని చేయడం ఆనందంగా ఉంది. డీఓపీ అభి, డైరెక్టర్ విద్య ద్వయం అద్భుతంగా పని చేసింది. సినిమాకు పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. ఈ సినిమా జనవరి 24న రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు. నిర్మాత ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, 'మా డైరెక్టర్ శ్రీవిద్యకు థాంక్స్. మా సినిమా కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. ఈ సినిమాకు నేను ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేశాను. నాకు ఆ అవకాశం ఇచ్చిన దర్శకురాలికి థాంక్స్.



# వరుణ్ తేజ్ 15వ మూవీ అనౌన్స్‌మెంట్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ పుట్టిన రోజును జరుపుకుంటు న్నారు, ఈ సందర్భంగా, వరుణ్ తేజ్ 15వ మూవీ అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రిలీజైయింది. హ్యూమరస్ అండ్ అడ్వంచరస్ చిత్రాలను రూపొందించడంలో పేరుపొందిన మేర్లపాక గాంధీ విటి15 చిత్రానికి దర్శకత్వం వహిస్తారు. ఈ ప్రాజెక్ట్‌ను యువి క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ భారీ స్థాయిలో నిర్మించనున్నాయి. అనౌన్స్‌మెంట్ పోస్టర్ ఒక ప్రత్యేకమైన కొరియన్ కనెక్షన్‌ను చూపిస్తుంది. దీనిలో ఫైర్ డ్రాగన్ లోగోతో కూడిన జాడి, మంటలతో చుట్టుముట్టబడి వుంది.



పోస్టర్ కొరియన్ టెక్స్ట్‌తో సీక్రెట్‌ని మరింత పెంచుతుంది. ప్రేక్షకుల కోసం ఎంటర్టైనింగ్ అడ్వంచరస్ జర్నీని సూచిస్తుంది. మేర్లపాక గాంధీ థ్రిల్స్, హ్యూమర్ బ్లెండ్ చేస్తూ అద్భుతమైన స్క్రిప్ట్‌ను రాశారు. ఈ ఇండోకొరియన్ హర్రర్ కామెడీ చిత్రంలో వరుణ్ తేజ్ యూనిక్ క్యారెక్టర్ లో కనిపించనున్నాడని పోస్టర్, ట్యాగ్‌లైన్ సూచిస్తోంది. తొలి ప్రేమ భారీ విజయం తర్వాత, వరుణ్ తేజ్ మరోసారి సెన్సేషనల్, బ్లాక్‌బస్టర్ సంగీత దర్శకుడు ఎస్. థమన్‌తో కలిసి ఈ ప్రాజెక్ట్ చేస్తున్నారు. ఈ సంవత్సరం మార్చిలో ప్రొడక్షన్ ప్రారంభం కానుంది.

ఇది దర్శకుడు మేర్లపాక గాంధీ, యువి క్రియేషన్స్‌తో వరుణ్ తేజ్ ఫస్ట్ కొలాబరేషన్. వరుణ్ తేజ్ గతంలో ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో విమర్శకుల ప్రశంసలు పొందిన కంచె సినిమా చేశారు. మేర్లపాక గాంధీ గతంలో యువి క్రియేషన్స్ బ్యానర్‌పై సెన్సేషనల్ హిట్ ఎక్స్‌ప్రెస్ రాజా చిత్రాన్ని తీశారు. మిగిలిన నటీనటులు, సాంకేతిక సిబ్బందికి సంబంధించిన వివరాలు మేకర్స్ త్వరలో తెలియజేస్తారు.

# 'ప్రేమంటే' గ్రాండ్ లాంచ్

ఎక్సయిటింగ్ లైనప్‌తో అలరించబోతున్న ప్రియదర్శి, రానా దగ్గుబాటి, జాన్వీ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ రావు క్రేజీ కొలాబరేషన్‌లో సినిమా చేస్తున్నారు. ట్యాలెంట్ యాక్టర్ ఆనంది, ప్రముఖ యాంకర్ సుమ కనకాల ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌తో నవనీత్ శ్రీరామ్ డైరెక్టర్‌గా డెబ్యు చేస్తున్నారు. ప్రతిష్టాత్మక టైమ్స్ పవర్ ఉమెన్ 2024 అవార్డు గ్రహీతగా గుర్తింపు పొందిన తర్వాత జాన్వి నారంగ్ ఫస్ట్ ప్రొడక్షన్ వెంచర్ ఇది. నారాయణ్ దాస్ నారంగ్ ఆశీస్సులతో, ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి బ్యానర్లపై నిర్మిస్తున్నారు, స్పిరిట్ మీడియా దీనిని సమర్పిస్తోంది. మేకర్స్ ప్రేమంటే అనే టైటిల్‌ను విడుదల చేశారు, రెండు టీ కప్పులు టెర్రస్‌పై వుంచి, ప్రశాంతమైన నగర రాత్రి వాతావరణాన్ని కలిగి ఉన్న ఎట్రాక్టివ్ పోస్టర్‌ను విడుదల చేశారు, థ్రిల్‌యూ ప్రాప్తిరస్తు అనే ఆసక్తికరమైన ట్యాగ్‌లైన్ ఎక్సయిటింగ్ సినిమా ఎక్స్ పీరియన్స్ చూస్తోంది. మూవీ టీం, ప్రత్యేక అతిథుల సమక్షంలో పూజా కార్యక్రమంతో ఈ చిత్రం ఘనంగా ప్రారంభ మైయింది. రానా క్లాప్ ఇవ్వగా, సందీప్ రెడ్డి వంగా ముహూర్తపు షాట్ కోసం కెమెరాను స్విచ్ ఆన్ చేశారు. సునీల్ నారంగ్, భరత్ నారంగ్, అభిషేక్ నామా, సుధాకర్ రెడ్డి, రామ్ మోహన్ రావు, జనార్దన్ రెడ్డి, విజయ్‌కుమార్, శ్రీధర్ మూవీ లాంచింగ్ ఈవెంట్‌లో పాల్గొన్నారు. ఈ చిత్రం త్వరలో సెట్స్ పైకి వెళ్లనుంది. సునీల్, భరత్ నారంగ్ మార్గ దర్శకత్వంలో జాన్వి నారంగ్ కంటెంట్‌బేస్డ్ సినిమా ప్రపంచంలోకి తన ప్రయాణాన్ని ప్రారంభించనుంది. ఆమె మొదటి ప్రాజెక్ట్ అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే ఒకఉత్తేజకరమైన ఎంటర్‌టైనర్. ఇండస్ట్రీ పవర్‌హౌస్ రానా దగ్గుబాటి సపోర్ట్ పొందడం ఆమెకు లక్, అతని నిర్మాణ అనుభవం, అసాధారణమైన స్క్రిప్ట్ చాయిస్ ఈ చిత్రానికి గొప్ప వాల్యూని జోడిస్తున్నాయి. ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ ఈ చిత్రానికి పని చేస్తున్నారు. విశ్వనాథ్ రెడ్డి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తున్నారు, అన్వర్ అలీ ఎడిటర్. నటీనటులు: ప్రియదర్శి, ఆనంది, సుమ కనకాల.



# తమిళ్‌లో 'హాంగ్ కాంగ్ వారియర్స్'

హాంగ్ కాంగ్ సినీ చరిత్రలో వెయ్యి కోట్లు వసూలు చేసిన సంచలన చిత్రం హాంగ్ కాంగ్ వారియర్స్. లూయిస్ కూ, సమ్మో కామ్‌బో హాంగ్, రిచీ లీడ్ రోల్స్ నటించిన ఈ యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్‌కి సోయ్ చీయాంగ్ దర్శకత్వం వహించారు. కిన్ యీ ఔ, తైలీ చాన్, లి జున్ రైటర్స్. హాంగ్ కాంగ్‌లో సంచలన విజయం సాధించిన ఈచిత్రం జనవరి 24, 2025నతెలుగు, తమిళం, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో రిలీజ్ కానుంది.హాంగ్ కాంగ్ వారియర్స్‌ని తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళ్‌లో ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ విఎన్ఆర్ సినిమా గ్రాండ్‌గా రిలీజ్ చేస్తోంది. లీడ్ యాక్టర్స్ ఇంటెన్స్ యాక్షన్ మోడ్‌లో కనిపించిన రిలీజ్ డేట్ పోస్టర్ చాలా ఎట్రాక్టివ్‌గా వుంది. నటీనటులు: లూయిస్ కూ, సమ్మో కామ్‌బో హాంగ్, రిచీ, రైటర్స్: కిన్‌యీ ఔ, తైలీ చాన్, విఎన్ఆర్, దర్శకత్వం: సోయ్ చీయాంగ్ తెలుగు, తమిళ్ రిలీజ్: విఎన్ఆర్ సినిమా పీఆర్వో: వంశీ శేఖర్.





కీర్తి సురేష్ నయా లుక్


# ఎమోషన్స్ మూవీ 'గాంధీ తాత చెట్టు'

ప్రముఖ దర్శకుడు సుకుమార్ బండ్రెడ్డి తనయురాలు సుకృతి వేణి బండ్రెడ్డి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం గాంధీ తాత చెట్టు. పద్మావతి మల్లాది దర్శకురాలు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, గోపీ టాకీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి శ్రీమతి తబితా సుకుమార్ సమర్పకురాలు. నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్, శేష సింధురావు నిర్మాతలు. ఇప్పటికే ఈ చిత్రం పలు అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శింపబడి ఎన్నో అవార్డులు కైవసం చేసుకుంది. ఉత్తమ బాల నటిగా సుకృతి వేణి కూడా పురస్కారం పొందారు. కాగా ఈ చిత్రాన్ని జనవరి 24న ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకురాలు పద్మావతి మల్లాదితో జరిపిన ఇంటర్వ్యూ ఇది. **మీ నేపథ్యం?** నేను హైదరాబాద్‌లో పుట్టి పెరిగాను. నేను చదివే స్కూల్‌కు మా అమ్మే ప్రిన్సిపాల్. స్కూల్‌తో పాటు ఇంట్లోనే తన్నులు తినేదాన్ని. పీజీ పూర్తిచేసిన తరువాత చంద్రశేఖర్ యేలేటి దగ్గర రచన విభాగంలో పనిచేశాను. రాధేశ్యామ్‌కు కూడా రచయితగా పనిచేశాను. ఆ సమయంలోనే మహానటి సినిమాకు రైటర్‌గా పనిచేసే అవకాశం వచ్చింది. చూసి చూడగానే సినిమాకు డైలాగ్స్ రాశాను. అమ్ము అనే సినిమాకు కూడా పనిచేశాను. బృంద అనే వెబ్ సీరిస్‌కు రచయితగా వర్క్ చేశాను. **గాంధీ తాత చెట్టు చిత్ర కథ మీలో ఎలా చిగురించింది?** నా స్నేహితుడు చెట్టుకు, మనిషికి లవ్‌స్టోరీ రాస్తే బాగుంటుంది అనడంతో నాకు ఆ ఐడియా బాగా నచ్చింది. నాకు కూడా స్వతహాగా పచ్చదనం, చెట్లు అంటే చాలా ఇష్టం. ఈ లైన్‌కు నేను బాగా కనెక్ట్ అయ్యాను. మొక్కల గురించి తదుపరి తరం వాళ్లకు చెప్పాలనే సంకల్పంతో ఈ కథ రాసుకున్నాను. ఒక అమ్మాయి అహింసవాదంతో ఊరిని, చెట్టును ఎలా కాపాడింది? అనేది కథ ఇది. పూర్తి సందేశంతోపాటు కమర్షియాలిటి ఉన్న సినిమా. తప్పకుండా అందరి హృదయాలకు హత్తుకుంటుంది. ఇది కేవలం అవార్డ్ సినిమా కాదు. అందరికి నచ్చే కమర్షయాలిటీస్, ఎమోషన్స్ ఉన్న సినిమా. **సినిమా చిత్రీకరణ ఎక్కడ చేశారు?** మొదట నా కథ నేపథ్యానికి తగిన వరల్డ్ క్రియేట్ చేద్దామని నిజామాబాద్‌కు వెళ్లాను. నిజామాబాద్ ఫ్రెండ్ ఫామ్‌లో నా కథకు కావాల్సిన చెట్టు దొరికింది. చెరుకు తోట ఉన్న ఊరు రంగంపేట అనే ఊరిలో చిత్రీకరణ కూడా చేశాం. నా కథ 1947లో గాంధీగారు చనిపోయినప్పుడు తాత నాటిన చెట్టుతో ప్రారంభమవుతుంది. **పీరియాడికల్ నేపథ్యం ఎందుకు సెలక్ట్ చేసుకున్నారు?** నేను కథ రాసుకున్నప్పుడే నేను పదవ తరగతి చదువుతున్న టైమ్‌లో కథ నడుస్తున్న నేపథ్యాన్ని ఎంచుకున్నాను. ఈ సినిమా చిత్రీకరణ చాలా నేచురల్‌గా జరిగింది. ఈ చిత్రీకరణ జరుగుతున్న రెండో రోజే తబితా సుకుమార్ సమర్పణలో చేద్దామని ఆమె డిసైడ్ చేసుకున్నారు.




# ప్రముఖ నటుడు రాజ్‌కుమార్ మృతి

తెలుగు చిత్ర పరిశ్రమలో విషాదం చోటు చేసుకుంది. ప్రముఖ నటుడు విజయ రంగరాజు అలియాస్ రాజ్ కుమార్ కన్నుమూశారు. చెన్నైలో ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో విజయ రంగ రాజు గుండెపోటుతో మరణించారు. వారం క్రితం హైదరాబాద్‌లో ఒక సినిమా షూటింగ్‌లో విజయ రంగరాజు గాయపడ్డారు. ట్రీట్మెంట్ కోసం ఆయన చెన్నై వెళ్లి అక్కడే హాస్పిటల్‌లో గుండెపోటుతో మరణించారు. ఇతనికి ఇద్దరు కూతుళ్లు. ఎక్కువగా విలన్, సహాయ పాత్రలు పోషించారు. ఆయన అశోక చక్రవర్తి, స్టేట్ రౌడీ భైరవ ద్వీపం వంటి చిత్రాల్లో నటించి మెప్పించారు. ఐతే, యజ్ఞం సినిమాతో ఆయనకు మంచి గుర్తింపు వచ్చింది. యజ్ఞం చిత్రంలో హీరోగా గోపీచంద్ నటించగా విలన్ పాత్రలో విజయ రంగరాజు నటించాడు. తమిళ, మలయాళ చిత్రాల్లో కూడా ఆయన నటించారు. అలాగే, వెయిట్ లిఫ్టింగ్, బాడీ బిల్డింగ్ లో కూడా ఈయనకు ప్రవేశం ఉంది. మా విజయ రంగరాజు మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోహార్తులైన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.



# 'కన్నప్ప' ఫస్ట్ లుక్ పోస్టర్

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప' సినిమా భారీ ఎత్తున రూపొందుతోన్న సంగతి తెలిసిందే. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్ ఫ్యాక్టరీ బ్యానర్లో మోహన్ బాబు భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. ప్రతీ సోమవారం కన్నప్ప నుంచి ఒక అప్డేట్ వస్తోంది. ఇప్పటివరకు రిలీజ్ చేసిన పోస్టర్‌లు, రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సోమ వారం శివుడిగా నటించిన అక్షయ్ కుమార్ పాత్రకు సంబంధించిన అప్డేట్ ఇచ్చారు. శివుడిగా అక్షయ్ కుమార్ పాత్ర ఎలా ఉండబోతోందో ఈ పోస్టర్‌తో చూపించారు. శివ తాండవం చేస్తున్నట్టుగా ఈ పోస్టర్‌లో కనిపిస్తోంది. ఇలాంటి ఓ అద్భుతమైన సినిమాలో భాగమైనందుకు ఆనందంగా ఉందని, శివుని ఆశీస్సులతో ఆడియెన్స్ ముందుకు ఏప్రిల్ 25న రాబోతోన్నా మంటూ అక్షయ్ కుమార్ తన సోషల్ మీడియాలో రిలీజ్ చేసిన ఈ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. కన్నప్ప చిత్రంలో మోహన్ లాల్, ప్రభాస్, మోహన్ బాబు, శరత్ కుమార్, బ్రహ్మానందం, కాజల్ అగర్వాల్, ప్రీతి ముకుందన్ ఇలా ఎంతో మంది భారీ తారాగణం నటించింది. ఈ సినిమా కు ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ఏప్రిల్ 25న ఈ చిత్రాన్ని సమ్మర్ కానుకగా భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నారు.



# పరిస్థితులు కోలుకోలేని దెబ్బతీసినా ధైర్యంగా..



మంచి ఉద్యోగం సాధించిన, పతకాలు అందుకున్న, రికార్డులు సృష్టించిన వాళ్లను విజేతలంటాం. అలానే, జీవితంలో ఇంకేమీ మిగలలేదు అన్నప్పుడు కూడా ధైర్యంగా ముందుకుగలిగిన వారూ విజేతలే. అలా ఈ ఏడాది స్ఫూర్తినిచ్చిన వయనాడ్‌కు చెందిన శ్రుతి గురించి చెప్పుకోవాల్సిందే.

ఆమె ఓ ఆసుపత్రిలో అకౌంటెంట్, చిన్ననాటి స్నేహితుడైన జాన్సన్‌ను ప్రాణంగా ప్రేమించింది. అతనూ ఇష్టపడ్డాడు. పదేళ్ల ఈ ప్రేమను పెద్దవాళ్లూ కాదనలేదు. ఇంకేం... సంతోషంతో ఆమె మనసు ఉప్పొంగింది. ఈ ఏడాది జూన్ 1... ఆమె కుటుంబం నూతన గృహప్రవేశం చేసింది. ఆ మరుసటి రోజే జాన్సన్‌తో నిశ్చితార్థమూ జరిగింది. డిసెంబర్లో పెళ్లి. కోటి ఆశలతో కొత్త జీవితం గురించి కలలు కంటూ ఆనందంగా సాగిపోతోందామె.... అది... జులై 30. కేరళలోని వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడ్డాయి. చూరాక్‌మల, ముండక్కై గ్రామాల్లో జరిగిన ఈ దుర్ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన తొమ్మిది మంది దుర్మరణం పాలయ్యారు. బయటపడ్డది ఒకే ఒక్క అమ్మాయి. కుటుంబ సభ్యులతోపాటు ఇల్లు, దాచుకున్న డబ్బు, బంగారం అన్నీ కోల్పోయింది. ప్రపంచమంతా ఒక్కసారిగా తలకిందులైంది. స్తంభించిపోయిన జీవితంలో తనకున్న ఒకే ఒక్క ఆశ... కాబోయే భర్త జాన్సనే. 'పరిస్థితులు ఎక్కువగా... నీ చేయి వదలను' అన్న అతని మాటలే ఆమెకు ఊపిరిలూదాయి. సెప్టెంబరులో రిజిస్టర్ పెళ్లి చేసుకుందాం అనుకున్నారు. ఆ తరవాత వాళ్లిద్దరూ కలిసి ఆగస్టు 29న కుటుంబ సభ్యులను పూడ్చి పెట్టిన స్థలానికీ వెళ్లొచ్చారు.

**మళ్లీ ఒంటరై ....** సెప్టెంబరు 10వ తేదీన కాబోయే భర్త జాన్సన్, అతని కుటుంబ సభ్యులతో కలిసి బయటకు వెళ్లింది శ్రుతి. అప్పుడు జరిగిన కారు ప్రమాదంలో జాన్సన్ ప్రాణాలు విడిచాడు. అటు కన్నవాళ్లూ, ఇటు కట్టుకోబోయే వాడూ స్వల్పకాల వ్యవధిలోనే దూరమవడంతో మరింత కుంగిపోయింది. మళ్లీ ఒంటరైంది. కానీ ఉన్నది ఒకే ఒక్క జీవితం... మనకోసం మనం బతకాలి అని నెమ్మదిగా గుండెరాయి చేసుకుంది. ప్రభుత్వాన్నీ కదిలించింది.. వరుస విషాదాలతో తన సర్వస్వాన్నీ మకోల్పోయిన శ్రుతి పరిస్థితి.... కేరళ ప్రభుత్వాన్నే కాదు, ప్రజల్నీ కదిలించింది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రికి వయనాడ్ జిల్లాలో ఉద్యోగం డిపార్ట్‌మెంట్‌లో క్లర్క్‌గా ఉద్యోగం ఇచ్చారు. స్థితప్రజ్ఞత, సానుకూల దృక్పథంతో ఉంటే జీవితం మనకు అనేక అవకాశాలు ఇస్తుంది. అందుకే ఉదాహరణ శ్రుతి. పరిస్థితులు కోలుకోలేని దెబ్బతీసినా ధైర్యంగా నిలబడింది అదే ఆమె ఎందరికో స్ఫూర్తిగా నిలిచేలా చేసింది. ◻

# పేద విద్యార్థినులకు సేవలు..



జీవితంలో ఒక మెట్టు ఎక్కిన ప్రతిసారీ పాఠాలు, జీవితపాఠాల్ని నేర్పిన విద్యాలయం గుర్తొస్తుంది. ఎన్నేళ్లయినా, ఎంతదూరంలో ఉన్నా తెగని అక్షర బంధం అది. రాజమహేంద్రవరంలోని శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి మ్ స్త్రీల కళాశాల పూర్వవిద్యార్థినిల్ని చూస్తుంటే ఇది నూరు శాతం నిజమనిపిస్తుంది. పుట్టింటికి వచ్చినట్టు ఏడాదికోసారి కళాశాలకు సంబరంగా రావడమేకాదు, దాని వైభవాన్ని పెంచే కార్యక్రమాలెన్నో చేపడుతున్నారు.

డిసెంబరు 11.... కందుకూరి రాజ్యలక్ష్మి మ్ స్త్రీల కళాశాల ప్రాంగణం ఎంతో హడావుడిగా ఉంది. చదువుకుంటున్న విద్యార్థులకు అదనంగా వందలమంది పూర్వవిద్యారిణులు వచ్చారు. ఏటా ఆరోజు అక్కడికి రావడం వాళ్లకు కొన్నేళ్లుగా ఆనవాయితీ. 1881లో కందుకూరి వీరేశలింగం తొలి వితంతు వివాహం జరిపిన రోజు. ఆయన భార్య పేరుతో ఏర్పాటైన కళాశాలలో చదువుకున్న వారంతా ఆరోజును ఎంతో ప్రత్యేకంగా భావించారు.

1968లో ప్రారంభమైన ఈ కళాశాలలో ఇంటర్మీడియెట్, డిగ్రీ పూర్తి చేసి తొలి బృందం 73లో బయటకు వెళ్లింది వాళ్లంతా ఏడాదికోసారి కళాశాలలోనే సమావేశమై అనుభవాలను పంచుకుంటూ, కాలేజీకి అవసరమైన వస్తువులను అందించారు. 1993లో కళాశాల రజతోత్సవ సమయంలో మరింతమంది పూర్వవిద్యార్థులు తోడురాగా ఈ సేవల్ని విస్తరిస్తూ వచ్చారు. ఆపై ఎస్ఆర్‌కె ఆలుమ్ని ఆసోసియేషన్‌ను సొసైటీ శాఖ కింద రిజిస్టర్ చేయించారు. ఈ కళాశాలలోనే చదువుకున్నా. ఇక్కడే కామర్స్ లెక్చరర్‌గా పనిచేశా. పూర్వవిద్యార్థినుల సంఘం ద్వారా సేకరించిన విరాళాలను ఎఫ్‌డి చేసి దీనిపై వచ్చే వచ్చే వడ్డీతో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తాము. చదువులకు అదనంగా వృత్తివిద్య కోర్సులను నేర్పించి స్వయంఉపాధికి బాటలు వేస్తున్నాం. అని చెబుతారు అసోసియేషన్ గౌరవ సలహాదారు డి.జె. రాధాదేవి!

**వందలమంది సభ్యులతో..** కళాశాలలో చదువుకున్న జయశ్రీ తుమ్మలపల్లి ఉద్యోగరీత్యా అమెరికాలో స్థిరపడ్డారు. ఆమె ఉద్యోగంలో చేరాక మొదటి జీతం రూ. లక్షను సంఘానికి అందజేశారు. వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ కె. అనూరాధ కళాశాల విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఛార్టర్డ్ అకౌంటెంట్ కృష్ణకుమారి సంస్థకు సంబంధించిన అకౌంట్స్ చూస్తారు. ప్రత్యేక వాట్సాప్ గ్రూపులో ఎప్పటికప్పుడు అందించాల్సిన సేవలపై చర్చిస్తామని చెబుతారు అలుమ్ని అధ్యక్షురాలు మేడపాటి సాయిభాగ్యలక్ష్మి మ్. ఈ కళాశాలలో చదువుకోవడం అదృష్టం. విద్యతోపాటు క్రమశిక్షణను నేర్పింది. వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దింది.

వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీలు నిర్వహించి మాలో పోటీతత్వం నింపేవారు. 1978లో ఇక్కణ్నుంచి డిగ్రీ అందుకున్నాక సీఏ చేశా, మావారు కూడా సీఏ, దిల్లీలో: స్థిరపద్దాం. ప్రస్తుత విద్యార్థినులకు అన్ని విధాలా సహకారం అందించే ప్రయత్నం చేస్తున్నాం అని చెబుతారు పి శాంతాదేవి. పూర్వ విద్యార్థినుల సంఘంలో ప్రస్తుతం 600 మందికి పైగా సభ్యులున్నారు. వీరంతా దేశవిదేశాల్లో స్థిరపడ్డవాళ్లే ఎక్కడున్నా ఏడాదంతా కాలేజీ గురించి ఆలోచిస్తారు. డిసెంబరు 11న రెక్కలు కట్టుకువచ్చి వాలిపోతారు.

**సేవా కార్యక్రమాలు..** 2008 నుంచి ఏటా 75మంది నిరుపేద విద్యార్థులకు కాలేజీ ఫీజు చెల్లింపు. గ్రామాల నుంచి వచ్చే వందమందికి ఇస్కాన్ సంస్థ నుంచి తెప్పించి మధ్యాహ్న భోజనం అందించారు. 2018లో స్వర్ణోత్సవాల సందర్భంగా రూ.30 లక్షలతో శిథిలావస్థకు చేరిన ఆడిటోరియం ఆధునికీకరణ. ఏటా నేత్ర వైద్యశిబిరం నిర్వహించి అవసరమైన విద్యార్థులకు ఉచిత కళ్లద్దాల పంపిణీ. విద్యార్థినుల స్వయం ఉపాధికి సాయపడేలా 10 కుట్టు, మూడు ఎంబ్రాయిడరీ మెషీన్ల కొనుగోలు అధనంగా బ్యూటీషియన్ కోర్సుకు అవసరమైన సామగ్రి అందిస్తూ, మొత్తంగా శిక్షణ కోసం ప్రత్యేక టీచర్ నియామకం. ◻

# టైల్స్ మధ్య మురికి పోవాలంటే!

నెలను శుభ్రం చేస్తున్నా సరే టైల్స్ మధ్య మురికి చేరుతుంది. ఇంట్లో చేరిన దుమ్ముకి, తేమ తోడవడంతో అది కాస్తా గట్టిపడిపోయి.. టైల్స్ మధ్యలో ఉండిపోతుంది. ఫలితంగా పోలిని తరమా శుభ్రం చేస్తున్నా.. ఆ మురికి మాత్రం ఓ పట్టాన పోదు. అయితే ఇందుకు ఈ సింపుల్ చిట్కాలు ఉపయోగపడతాయని నిపుణులు



వెనిగర్, గోరువెచ్చని నీళ్ల ఈ సమపాళ్లలో తీసుకోని దీన్ని స్ప్రే బాటిల్లో పోసి టైర్స్ మధ్య మురికి పేరుకున్న చోట చేయాలి తర్వాత బ్ర రుద్దితే మురికి పదికిపోయి ఫ్లోర్ శుభ్రపడుతుంది.

దెబ్బలు తగిలిన పుదు ఆ శుభ్రం చేయ డానికి ఉపయో గించే హైడ్రోజన్ పెరా !!సైతం టైల్స్ మధ్య చేరిన మురికిని పోగొట్ట డానికి ఉపయో గించు కోవచ్చు దీన్ని నేరుగా శుభ్రం చేయ డానికి వాడుకోవచ్చుట లేదా ఇందులో కొద్దిగా బేకింగ్ సోడాను కలిపి ప్రమాదమని ఆ మధ్య రాయాలి. కాసేపయ్యాక సిటితో కడిగేస్తే మంచి ఫలితం కనిపిస్తుంది. .. నిమ్మ రసాన్ని నీటిలో టైల్స్ మధ్య మరికిగా ఉన్న చోట పై చేయాలి. ఆ తర్వాత సబ్బర్తో రుద్ది శుభ్రం చేస్తే మురికి వదిలిపోతుంది. అయితే నిమ్మ వల్ల రైల్స్ తగ్గే అవకాశం ఉంటుంది కాబట్టి కాస్త ఎక్కువ నీటిలో కొద్దిగా నిమ్మరసాన్ని కలిపితే సరిపోతుంది. ◻

# మాట్లాడటానికి తడబడుతున్నారా?



కెరియర్లో ఎదగా లంటే... ప్రతిభ ఒక్కటే సరిపోదు. లక్షణాలూ కావాలి. అందుల్లో ధైర్యంగా నలుగురిలో మాట్లాడటం కూడా ఒకటి. చాలామంది స్నేహితులు, సహోద్యోగులతో చక్కగా మాట్లాడుతారు. కానీ, సమావేశాల్లో మాట్లాడాల్సి వచ్చినప్పుడు, ఏదైనా ప్రాజెక్టిని వివరించాల్సి వచ్చినప్పుడు మాత్రం తడబడతారు. అలాకాకుండా ఆత్మవిశ్వాసంతో మాట్లాడి అందరి మెప్పు పొందాలంటే... మీకీ చిట్కాలు ఉపయోగపడతాయి.

!! బాగా మాట్లాడాలంటే ముందు బాగా వినడం నేర్చుకోవాలి. అప్పుడే మంచి వక్తలు కాగలుగుతారు. స్టేజిమీద నిలబడే విధానం, పలికించే హావభావాలు అన్నీ సహజంగా ఉండాలి. ఏదైనా చిన్న అంశం తీసుకుని అద్దం ముందు మాట్లాడుతూ సాధన చేయండి. అప్పుడు భయం పోతుంది.

!! ఏ అంశంపై మాట్లాడా లను కుంటే ముందు దానిపై పట్టు తెచ్చు కోండి. చెప్పా ల్సిన విష యాలన్నీ ప్రాధాన్యత ఉండాలి రాసుకోండి అప్పుడు ఏవీ మర్చిపోకుండా ఉంటారు. అయితే, మన మాటల్ని వినేవారు మెచ్చా లంటే.. అవి సీరియస్గా ఉండ కూడదు. అందుకే చక్కటి ఇవ్వండి. ప్రశ్నలు సంధించండి. ఇవన్నీ మీకో ప్రత్యేక గుర్తింపు తెస్తాయి. ◻

# తమలపాకులతో ఇన్ని ప్రయోజనాలా?



తమలపాకులు లేనిదే తాంబూలం పూర్తికాదు. వీటిని పాన్లానూ వాడండి. అయితే అలవాటు ఉన్నవాళ్ల తప్ప... మిగిలిన వారెవరూ వీటిని తినరు. కానీ ఇవి రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటేఅనారోగ్యాన్ని అధిగమించొచ్చుట.ఎలానంటే..

◆ వీటిలో ఉండే యూజెనల్ కాలేయం లో కొవ్వు శాతం పెరగకుండా అడ్డుకుంటుంది. అంతేకాదు. కొలెస్ట్రాల్ స్థాయుల్ని నియంత్రించడం లోనూ ఉన్నాయి. కారణంగా గుండె సమ స్యల ప్ర మాదం తగ్గు తోం ది.

◆ తమల పాకుల్లో ఫెనో లిక్ ఆమ్లా లు ఉం టాయి. ఇవి కాటెకోలమైన్ అనే హార్మోన్ ఉత్పత్తికి తోడ్పడతాయి. దాంతో ఆందోళన, ఒత్తిడీ లాంటి మానసిక సమస్యలు దూరమవుతాయి.

◆ ఈ ఆకుల్లో యాంటీహిస్టామైన్, యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఎక్కువ. ఆస్తమా, కాలనుగుణ అలర్జీలతో బాధపడేవాళ్లు ఈ రసాన్ని తాగడం లేదా ఆకు నమలడం వల్ల సమస్యల నుంచి ఉపశమనం లభిస్తోంది. శ్వాసకోస ఇబ్బందులు ఉన్నవాళ్లకే ఇది మంచి పరిష్కారమే.

◆ పాలీఫెనాల్స్, చవికోల్ క్రిమినాశకాలుగా పనిచేస్తాయి. జీర్ణసంబంధిత సమస్యలు, మలబద్ధకాన్ని దూరం చేయడానికి దీన్ని ఎంపిక చేసుకోవచ్చు.

◆ రోజూ ఆహారంలో భాగం చేసుకుంటే... వీటిలో ఉండే యాంటీ ఫంగల్ లక్షణాలు ఇన్ఫెక్షన్లను దూరంచేస్తాయి.!!. ఇవి రక్తంలోని చక్కెర స్థాయుల్ని నియంత్రిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని ఎదుర్కోవడంలో సహాయపడే యాంటీ ఆక్సిడెంట్లు ఉన్నాయి. ఈ పొడిని ఉసిరి, కలబంద రసాల్లో కలిపి తీసుకుంటే రక్తంలో ఉండే గ్లూకోజ్ స్థాయుల్ని తగ్గిస్తాయి.

◆ తమలపాకుల్లో సి విటమిన్ అధికంగా ఉంటుంది. జుట్టురాలడం, చుండ్రు సమస్యలు ఉన్నవాళ్ళు మందార ఆకుల్ని. వీటిని పేస్టులా చేసి జుట్టుకి మాస్క్ వేసుకోవచ్చు. కురుల పెరుగుదలకూ ఇది పెరుగు తోంది. ◻

# స్వెటర్‌లు కొత్తగా !

**శీతకాలంలో వీచే చలి గాలులను తట్టుకోవాలంటే బీరువాలో స్వెటర్ బయటకు తీయాల్సిందే. నెలల తరబడ కబోర్డ్‌లో ఉండటంతో పాతగా అనిపించొచ్చు.** పీచులు వచ్చి ఉండొచ్చు. దీన్ని తిరిగి కొత్తగా చేసే చిట్కాలేంటో చూద్దాం.

రేజర్‌తో.. ఉన్నిదుస్తులు లేదా స్వెటర్లలను ఎక్కువగా వినియో గించినా, అలాగే వాడకుండా నెలల తరబడి ఉంచినా... వాటిపై ఊలు దారాలు బయటికి వచ్చినట్లుగా కనిపిస్తోంది. మనసుకు నచ్చిన రంగు అంటూ కొనుక్కున్న స్వెటర్ ఒక్క ఉతుక్కే పీచు బయటికి వస్తే పాతదిగా అనిపిస్తుంది. అలాగని వదిలేయడానికి మనసు ఒప్పుకోదు. దీన్ని తిరిగి కొత్తదానిలా మార్చాలంటే పాత రేజర్ తీసుకోవాలి. సమాంతరంగా ఉన్న ఒక బల్లపై పీచు వచ్చిన చోట కనిపించేలా స్వెటరును పరవాలి. వ్యతిరేక దిశగా రేజర్‌తో పీచు లేదా ఊలు దారాలను పైపైన తీస్తూ వెళితే చాలు.



**తొలగించి...**దారపు పోగులు ఉండల్లా స్వెటర్‌పై కనిపించి నప్పుడు వాటిని తొలగించడానికి మార్కెట్లో లింటిరి మూవర్స్ వస్తు న్నాయి. దీనితోనూ దారాల పోగులను తొల గించ వచ్చు. అలాగే గుండ్రం గా, పొడవుగా ఉండే సీసా లేదా చిన్న సిలిండర్ ఆకారం లోని వస్తువును తీసుకుని టేప్ దీనిపై టేప్ చుట్టాలి. వస్త్రంపై ఈ సిలిండర్‌ను రోల్ చేసేటప్పుడు వస్త్రానికి టేప్ తాకేలా ఉండాలి. తర్వాత టేప్ అంటించిన సీసా లేదా సిలిండర్‌ను స్వెటర్‌పై రోల్ చేసినప్పుడు అదనంగా ఉంటే ఉండల్లాంటి ఊలు టేప్ నకు అంటుకుం టుంది. అలా అంటిన ఊలను తొలగించొచ్చు. కోట్లు, సూట్స్ క్లీన్ చేసే బ్రష్ ను ఉపయోగించి కూడా స్వెటర్ ఉంటే దారం ముక్కలను తొలగించొచ్చు.

**శుభ్రం చేయడంలో.....** స్వెటర్ ఎక్కువకాలం మన్నాలంటే చన్నీటితో వాష్ చేయడం, బ్రష్ చేయకుండా మృదువుగా చేత్తోనే ఉతకడం మంచిది. వాషింగ్‌మెషీన్‌లో మిగతా దుస్తులతో కలపకుండా ఉండాలి. ఉన్ని దుస్తుల కోసమనే ప్రత్యేక ఆప్షన్ ఎంచుకుని గాఢత తక్కువగా ఉంటే డిటర్జెంటు వేయాలి. వాషింగ్ తర్వాత నీడపట్టిన అరబెట్టాలి. అలాగే గుప్పెడు కుంకుడుకాయలను నీటిలో నానబెట్టి బాగా మెత్తగా అయ్యేలా చేస్తే నురగ నీరు వస్తుంది. వడకట్టగా వచ్చే ఈ నీటిలో రెండుమూడు చుక్కల ఎసెన్షియల్ ఆయిల్ వేసి స్వెటర్ నానబెట్టాలి. పావుగంట తర్వాత మృదువుగా చేత్తో ఉతికినా చాలు.ప మురికి దూరమవుతుంది. ఈజాగ్రత్తలు తీసుకుంటే శాలువాలు నిత్యం కొత్తగా కనిపిస్తాయి. అవుట్‌పిటన్స పైనా అందంగా ధరించి మెరిసిపోవచ్చు. ◻

# శ్రీకృష్ణాయనం

**పరబ్రహ్మ, పరమేశ్వర,** శ్రీమహా విష్ణువుల పూర్ణావతారం శ్రీకృష్ణుడు. ఆయన పరమయోగీశ్వరుడు.. అంతర్యామి. అందుకే గోపికలు పనులన్నీ వదిలి కృష్ణుని ఆశ్రయించం కృష్ణుడి రూపమాధుర్యంతో పాటు వేణు గానామృతాన్ని భగవద్గీత్‌లో చూస్తాం. శోకస్తులైన కలియుగ ప్రజలు: పరబ్రహ్మ దగ్గరకు వెళ్లే శక్తి లేదు, కరుణామయుడైన భగవంతుడే దీని నుంచి దునికి దిగివచ్చి యమవా బృందావనంలో మురళీ గానంతో పిలుస్తున్నాడు. ఆ వేణు గోపాలుడే పరబ్రహ్మ స్వరూప అని భాగవతం పేర్కొంది.శాంతి, దాస్య, సఖ్య, వాత్స ల్క, మాదుర్య రసాల మేలు కలయిక భాగవత కథలు విన్నవారికి మేలు కలుగుతుంది. విశుద్ధ ప్రేమను కృష్ణుడికి సమర్పిస్తే దుఃఖాలు తొలగి ఆనంద ప్రాప్తి, సంతృప్తి కలుగుతాయి. కృష్ణుడు మోక్షప్రదాత. పసికందుగా ఉన్న తనకు విష పూరిత చను బాలనిచ్చి తనను చంప బోయిన పూత నకు కూడా మోక్షం ప్రసాదిం చాడు. కృష్ణుడి చేతిలో హతులైన శిశుపాలు, బకాసుడ దేవుకా నంద. తృణావర్త, శకటాసుర.. తదితరు లందరూ మోక్షం పొందారు. భీష్మాచా ర్యుడు తాను చనిపోవాలనుకున్న రోజున విష్ణు సహస్ర నామావళి పారాయణ చేసి మోక్షం పొందాడు. కృష్ణ స్నేహారాధన కారణంగా రుక్మిణి, అర్జునుడు, విదురుడు, అక్రూరుడు, కుచేలుడు, ఉద్ధవుడు తదితరు లతో పాటు గోవనందుడు యశోదలు మోక్షం పొంది జీవన్ముక్తులయ్యారు. ఆయన సర్వాంత ర్యామి అన్నింటా వ్యాపించి ఉన్నాడు. అన్నీ ఆయనలో ఇమిడి ఉన్నాయి. రాధావల్ల భుడు శాంతికాముకుడు. ధర్మంవైపే మొగ్గు చూపా డు. కానీ ధర్మ రక్షణార్థం యుద్ధానికి వెనుకాడలేదు. కృష్ణుడి మాటలు చేతలు సార్వకాలికాలు, సార్వదేశికాలు వాటిలో ప్రపంచ కల్యాణమార్గం నిర్దేశితమైంది. శ్రీకృష్ణుణ్ణి అనుసరించే వారు సుఖశాంతులతో జీవిస్తారనడంలో అతిశయం లేదు. తనను ఆశ్రయించినవారికి ఆనం దాన్ని ప్రసాదిస్తాడు కృష్ణపరమాత్ముడు. ◻

ఆధ్యాత్మికం

# మునగాకు పప్పు

**కావలసినవి:** కందిపప్పు, మునగాకు కప్పు చొప్పున, ఉల్లి తరుగు అర కప్పు, చింతపండు నిమ్మకాయంత, పచ్చిమిర్చి ముక్కలు టేబుల్ స్పూన్, ఉప్పు రుచికి సరిపడా, పసుపు అర చెంచా, ఎండుమిర్చి 2, కరివేపాకు 4 రెబ్బలు, వెల్లుల్లి తరుగు ముప్పావు చెంచా, ఆవాలు, శనగపప్పు, మినప్పప్పు, జీలకర్ర చెంచా చొప్పున, ఇంగువ అర చెంచా

**తయారీ:** కందిపప్పు, మునగాకులను రెండు కప్పుల నీళ్ల పోసి కుక్కర్లో మూడు విజిల్స్ వచ్చేదాకా ఉడికించాలి. ఆవిరి పోయిన తర్వాత మూత తెరిచిచారు గరిటెతో మెత్తగా మెదపాలి. దీనికి కొన్ని నీళ్ల, చింతపండు గుజ్జు, పసుపు, ఉప్పు, జోడించి ఉడికించాలి. రెండు పొంగులు వచ్చాక దించాలి. ఇప్పుడు ఆవాలు, శనగపప్పు, మినప్పప్పు, జీలకర్ర, వెల్లుల్లి తరుగు, ఎండుమిర్చి, కరివేపాకు, ఇంగువలతో తాలింపు వేస్తే సరి.. రుచికరమైన మునగాకు పప్పు రెడీ. ◻



# హార్మోనుల అసమతుల్యత..



హార్మోన్ల అసమతుల్యత.. ప్రస్తుతం చాలామంది మహిళలు ఎదుర్కొంటున్న సమస్య ఇది. దీని కారణంగా నెలసరి ప్రత్యుత్పత్తి సమస్య లే కాదు.. జీర్ణ సంబంధిత సమస్య లు, బరువు పెరగడం, శక్తి కోల్పో వడం, మానసిక సమస్యలు, చర్మ సంబంధిత సమస్యలు.. నెలసరి తలెత్తుతాయి. అయితే ఇన్ని అనారోగ్యాలకు కారణమయ్యే హార్మోన్లను తిరిగి సమతులం చేసుకోవాలంటే. ఆహారమే కాదు.. మనం అనుసరించే జీవనశైలి కూడా కీలక పాత్ర పోషిస్తోంది. నిపుణులు అందులోనూ ముఖ్యంగా ఉదయాన్నే మనం చేసే కొన్ని పనులు. మరి, ఆమెతో తెలుసుకుందాం రండి.

**ఆయిల్ పుల్లింగ్..** దంతాలు, చిగుళ్ల ఆరోగ్యానికి ఉదయాన్నే ఆయిల్ పుల్లింగ్ చేయడం కొంతమందికి అలవాటు. అయితే ఇది హార్మోన్ల పని తీరును పెంపొందించడంలోనూ సహకరిస్తుంది. నిపుణులు. ఈ పద్ధతి వల్ల శరీరంలోని టాక్సిన్లు బయటికి వెళ్లిపోయి జీవక్రియల పనితీరు, పొట్ట ఆరోగ్యం మెరుగుపడతాయి. అదే విధంగా ఆయిల్ పుల్లింగ్ హార్మోన్ల స్థాయులను క్రమబద్ధీకరించడం వల్ల వాటి పనితీరు కూడా మెరుగవుతుంది. ఫలితంగా అసమతుల్యతను చెక్ పెట్టచ్చు.

**ఎండపొడ.. తగలాల్సిందే ! .....** సిద్ధ లేవీ లేవగానే చాలామంది చేసే పని. మొబైల్ పట్టుకోవడం. దీనివల్ల శరీరంలో కార్టిసాల్ హార్మోన్ స్థాయులు పెరుగుతాయంటున్నారు నిపుణులు ఇది ఒత్తిడిని కలిగించే హార్మోన్ ఉదయాన్నే ఒత్తిడి పరిచేరితే.. ఇక రోజంతా చిరాగ్గానే గడపాల్సి వస్తుంది. కాబట్టి అటు ప్రశాంతంగా రోజును ప్రారంభిస్తూనే ఇటు హార్మోన ఆరోగ్యాన్ని పెంపొం దించుకోవాలంటే సీత ఎందలో ఓ అరగంట గడపమంటున్నారు నిపుణులు ఇది జీవ గడియారాన్ని ప్రేరేపించి. భౌతిక మానసిక ప్రవర్తన పరంగా మార్పులు తీసుకొస్తుంది. తద్వారా చక్కటి జీవనశైలిని పాటించే జీవక్రియ లన్నీ సక్రమంగా జరిగితే హార్మోన్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇక ఇదే ఎండలో చిన్నపాటి వ్యాయామాలు చేయడం, నడక.. వంటివి చేస్తే మరీ మంచిది.

**కాఫీ వద్దు !** ఉదయం బ్రష్ చేసుకోగానే ఇప్పు కాఫీనో, టీవో తాగు అడుగు ముందుకు పడమ అయితే అన్న స్వభావం ఎక్కువగా ఉన్న కాఫీని పరగడుపునే తీసుకోవడం వల్ల హార్మోన్లపై ప్రతిదాల ప్రభావం పడుతుంచంటున్నారు నిపుణులు దీనికి బదులుగా ప్రొటీన్లు ఎక్కువగా ఉండి ఆహార పదార్థాలు తీసుకోవడు వల్ల గ్రెలిస్ లెప్టిన్. మటి అతని హార్మోన్లపై సానుకూల ప్రభావం పడుతుంది. ఫలితంగా రోజంతటికీ కావాల్సిన శక్తి శరీరానికి అందుతుంది. అలాగే నిద్ర సమయాల పైనా సానుకూల ప్రభావం ఉంటుందంటున్నారు నిపుణులు.

**చెప్పుల్లేకుండా.. కాసేపు!** అడుగు తీసి బయట పెట్టామంటే చెప్పులు వేసుకోవాల్సిందే అన్నట్లుగా వ్యవహరిస్తుంటారు. చాలా మంది. కానీ ఉదయాన్నే కాసేపు చెప్పుల్లేకుండా నడవడం వల్ల హార్మోన్ల ఆరోగ్యం మెరుగుపడుతుం దంటున్నారు నిపుణులు. ముఖ్యంగా ఈ ప్రక్రియ ఒత్తిడి హార్మోన్ కార్టిసాలైపై సానుకూల ప్రభావం చూపి.. జీవ గడియారాన్ని ప్రేరేపిస్తుంది. తద్వారా హార్మోన్ల పనితీరు మెరుగుపడడంతో పాటు రక్తంలో చక్కెర స్థాయులు అదుపులోకొస్తాయి. జీవక్రియల పనితీరు మెరుగుపడడం తో పాటు అరికాళ్లలో మెదడుకు అనుసంధానమై ఉన్న నాడులపై ఒత్తిడి పడి.. మెదడు మరింత చురుగ్గా పనిచేస్తుందంటున్నారు నిపుణులు.



**ఈ వ్యాయామాలు చేస్తున్నారా?** రోజంతా ఉత్సాహంగా ఉండడంలో ఉదయాన్నే చేసే వ్యాయామాలు కూడా కీలక పాత్ర పోషిస్తాయి. అయితే ఈ ప్రక్రియ హార్మోన్ల సమతుల్యతనూ ప్రేరేపిస్తుందంటున్నారు నిపుణులు. ముఖ్యంగా బరువులెత్తడు. కార్డియో వ్యాయామాలు హార్మోన్ల స్థాయుల్ని క్రమబద్ధీకరిస్తాయి. అలాగే స్క్వాట్స్, పుషప్స్, పులప్స్, లాంజేష్, క్రంచెస్.. వంటి వర్కవుట్లను మధ్యమధ్యలో కాస్త విరామమిస్తూ సాధన చేయడం వల్ల. ఇటు శారీరక ఫిట్నెస్, అటు హార్మోన్ల ఆరోగ్యాన్నీ మెరుగుపరచుకోవచ్చంటున్నారు. ఇక వీటన్నింటితో పాటు హార్మోన్ల సమతుల్యత కోసం డాక్టర్ సూచించిన మందులు, ఇతర సలహాలూ పాటించడం అలవాటుగా మార్చుకోవాలి తద్వారా సత్వర ఫలితాన్ని పొందచ్చు.. వాటి మూలంగా ఎదురయ్యే అనారోగ్యాలనూ దూరం చేసుకోవచ్చు. చెప్పుల్లేకుండా.. కాసేపు అడుగు తీసి బయట పెట్టామంటే చెప్పులు వేసుకోవాల్సిందే అన్నట్లుగా వ్యవహరిస్తుంటారు. చాలామంది. కానీ ఉదయాన్నే కాసేపు చెప్పుల్లేకుండా నడవడం వల్ల హార్మోన్ల ఆరోగ్యం మెరుగుపడుతుందంటున్నారు నిపుణులు. ముఖ్యంగా ఈ ప్రక్రియ ఒత్తిడి హార్మోన్ కార్డిసాల్పైపై సానుకూల ప్రభావం చూపి.. జీవ గడియారాన్ని ప్రేరేపిస్తుంది. తద్వారా హార్మోన్ల పనితీరు మెరుగుపడడంతో పాటు రక్తంలో చక్కెర స్థాయులు అదుపులోకొస్తాయి. జీవక్రియల పనితీరు. మెరుగుపడడంతో పాటు అరికాళ్లలో మెదడుకు అనుసంధానమై ఉన్న నాడులపై ఒత్తిడి పడి... మెదడు మరింత చురుగ్గా పనిచేస్తుందంటున్నారు నిపుణులు. ◻

# టీమిండియా ఎంపికలో వార్



## జట్టు సెలెక్షన్‌లో ఆధిపత్య పోరు

### గంభీర్, రోహిత్ మధ్య తారస్థాయికి విభేదాలు

**న్యూఢిల్లీ:** ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీకి భారత్ జట్టును ఇటీవల ప్రకటించింది. అయితే ఈ టీమిండియా ఎంపిక వెనుక పెద్ద వార్ నడిచిన విషయం వెలుగులోకి వచ్చింది. ప్రధానంగా భారత్ జట్టు ఎంపిక విషయంలో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ మధ్య ఒకరిపై ఒకరు ఆధిపత్యం చూపించే ప్రయత్నం చేయడంతో ఇరువురి మధ్య మనస్పర్థలు తారాస్థాయికి చేరుకున్నాయని క్రికెట్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఆస్ట్రేలియా పర్యటన నుండి కెప్టెన్ రోహిత్ శర్మ, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ మధ్య మంచి సమన్వయం లేకపోగా, విభేధాలు మరింత తారాస్థాయికి చేరుకున్నాయి. ఇప్పుడు మరోసారి రోహిత్, గంభీర్ మధ్య గొడవ వార్తలు తెరపైకి వస్తున్నాయి. శనివారం ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ, ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్ కోసం జట్టు భారత జట్టును ప్రకటించారు. అయితే ఇద్దరు ఆటగాళ్లకు సంబంధించి కెప్టెన్ రోహిత్ శర్మ, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, కోచ్ గౌతమ్ గంభీర్ మధ్య ముంబైలో సుదీర్ఘ సమావేశం జరిగింది. ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపికైన జట్టులో యువ ఓపెనర్ శుభ్‌మాన్ గిల్‌కు కీలక బాధ్యతలు అప్పగించారు. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ అతన్ని వైస్ కెప్టెన్‌గా నియమించింది. అయితే, గిల్‌ను వైస్ కెప్టెన్‌గా చేయడానికి గౌతమ్ గంభీర్ అనుకూలంగా లేదని దీనిపై గుర్రుగా ఉన్నట్లు వెల్లడైంది. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యాను వన్డే వైస్ కెప్టెన్‌గా నియమించాలని పట్టు పట్టినట్లు తెలుస్తోంది. కానీ అతనికి కెప్టెన్ రోహిత్, సెలెక్టర్ల సపోర్ట్ దొరకలేదు. రెండున్నర గంటల పాటు జరిగిన సమావేశం తర్వాత రోహిత్, అగార్కర్ ఎవరికి వారే చివరకు తమకు నచ్చినట్లుగానే వ్యవహారించడం విశేషం. దీనిపై ఇరువురి మధ్య వార్ జరిగిన తదుపరి చివరకు శుభ్‌మాన్ గిల్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించడం జరిగింది. గతేడాది జరిగిన టి20 ప్రపంచ కప్‌లో హార్దిక్ పాండ్యా జట్టుకు వైస్ కెప్టెన్‌గా వ్యవహారించాడు. రోహిత్ ఈ ఫార్మాట్ నుంచి రిటైర్ అయినప్పుడు, కెప్టెన్సీని హార్దిక్ అప్పగిస్తారని అనిపించింది. కానీ అది జరగలేదు. ముంబైకి చెందిన సూర్యకుమార్ యాదవ్ టీమిండియా టి20 కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. గంభీర్ కూడా సామ్సన్‌ను జట్టులో ఉంచాలని అనుకుని గట్టి ప్రయత్నం చేశాడు. ఛాంపియన్స్ ట్రోఫీకి సంజు సామ్సన్‌ను వికెట్ కీపర్‌గా ఎంపిక చేయాలని ప్రధాన కోచ్ గంభీర్ స్పష్టం చేశాడు. కానీ రోహిత్, అగార్కర్ ఎంపిక రిషబ్ పంత్ అని, అందుకే సంజును విస్మరించి అతనిని పక్కన పెట్టడం జరిగింది. గత సంవత్సరం సంజు సామ్సన్ ఓపెనర్‌గా ఆడుతూ, భారతదేశం తరపున వరుసగా రెండు సెంచరీలు సాధించడం ద్వారా సంచలనం సృష్టించాడు. తరువాత అతను మాట్లాడుతూ కోచ్ గంభీర్ తనకు చాలా సహాయం చేశాడని, అతనిపై నమ్మకం పెట్టుకున్నారని చెబుతున్నారు. అంతకుముందు, టి20 ప్రపంచ కప్‌లో సామ్సన్ కూడా జట్టులో భాగమయ్యాడు. కానీ అతనికి ఒక్క మ్యాచ్ కూడా ఆడే అవకాశం రాలేదు.



## వరల్డ్ ఆర్చరీలో సురేఖకు రజతం

**న్యూఢిల్లీ:** నిమ్ ఆర్చరీ టోర్నీలో భారత్ ఆర్చర్ వెన్నం జ్యోతి సురేఖ పతకాల వేట కొనసాగుతోంది. ఇండోర్ ప్రపంచ సిరీస్‌లో భాగంగా ఫ్రాన్స్‌లో జరిగిన ఈ టోర్నమెంట్‌లో సురేఖ రజత పతకాన్ని సొంతం చేసుకుంది. ఇందులో మహిళల కాంపౌండ్ వ్యక్తిగత విభాగంలో సురేఖ రెండో స్థానంలో నిలిచింది. హోరా హోరీగా సాగిన ఫైనల్ పోరులో ఆమె ఒక్క పాయింట్ తేడాతో ఓటమిపాలైంది. తుది పోరులో సురేఖ 146-147 తేడాతో కొలంబియాకు చెందిన అలెగ్జాండ్రా ఉస్క్వియానో చేతిలో పోరాడి పరాజయం చవిచూసింది. ఈ మ్యాచ్‌లో ప్రపంచ నాలుగో ర్యాంకర్ సురేఖ తడపడింది. 28-30, 29-30తో తొలి రెండు సెట్లలో వెనుకబడింది. మూడో సెట్లో 30-29తో మళ్లీ పుంజుకున్నప్పటికీ మరల నాలుగో సెట్లో 29-30తో నిలవడం దెబ్బతీసింది. చివరి సెట్‌కు ముందు ఓవరాల్‌గా 116-119తో నిలిచిన సురేఖ ఆఖరి సెట్లో 30-28తో రెండు పాయింట్లు ఎక్కువగానే సాధించినప్పటికీ ఫలితం లేకపోయింది. ఒక్క పాయింట్ తేడాతో ప్రపంచ 14వ ర్యాంకర్ అలెజాండ్రా టైటిల్‌ను సొంతం చేసుకుంది. దీంతో సురేఖ రెండో స్థానంతో సరిపెట్టుకుని రజత పతకాన్ని కైవసం చేసుకుంది.

### మహిళల తొలి వన్డేలో..

## వెస్టిండీస్ సూపర్ విక్టరీ



**న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్ మహిళల క్రికెట్ జట్టుతో జరిగిన తొలి వన్డేలో వెస్టిండీస్ సూపర్ విక్టరీ సాధించింది. ఈ మ్యాచ్‌లో 9 వికెట్ల తేడాతో పర్యాటక బంగ్లాదేశ్ జట్టు ఓటమిపాలైంది. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) ఛాంపియన్‌షిప్-2025లో భాగంగా బంగ్లాదేశ్ మహిళల క్రికెట్ జట్టు వెస్టిండీస్‌లో పర్యటిస్తోంది. ఈ పర్యటనలో ఇరు జట్లు మూడు వన్డేలు, మూడు టి20లు ఆడనున్నాయి. వన్డే సిరీస్‌లో భాగంగా సెయింట్ కిట్స్‌లో తొలి మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో ఆతిథ్య వెస్టిండీస్, పర్యాటక బంగ్లాదేశ్‌ను చిత్తు చేసింది. విండీస్ కెప్టెన్ హేలీ మాథ్యూస్ ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టి తమ జట్టు విజయంలో ప్రధాన పాత్ర పోషించాడు. తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 198 పరుగులు చేసింది. బంగ్లాదేశ్ ఇన్నింగ్స్‌లో షర్మిన్ అక్తర్ (42), ముర్షిదా ఖాతూన్ (40), శోభన మోస్తరీ (35), షోమా అక్తర్ (29) ఓ మోస్తరు స్కోర్లు చేశారు. ఫర్జానా హక్ (10), కెప్టెన్ నిగర్ సుల్తానా (14), రబెయా ఖాన్ (1), నహిదా అక్తర్ (9), సుల్తానా ఖాతూన్ (2) విఫలమయ్యారు. విండీస్ బౌలర్లలో డియాండ్రా డొట్టిన్ 3 వికెట్లతో చెలరేగగా, ఆలియా అలెన్, హేలీ మాథ్యూస్ తలో 2, అఫీఫ్లెచర్ 1 వికెట్‌ను దక్కించుకున్నారు. అనంతరం బరిలోకిదిగిన వెస్టిండీస్ 31.4 ఓవర్లలో వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. కెప్టెన్ హేలీ మాథ్యూస్ అజేయ సెంచరీతో (93 బంతుల్లో 104 పరుగులతో నాటౌట్, 16 ఫోర్లు) విండీస్‌ను విజయతీరాలకు చేర్చింది. క్యియానా జోసఫ్ (79 బంతుల్లో 70 పరుగులు, 6 ఫోర్లు, 4 సిక్సర్లు) రాణించింది. మాథ్యూస్, జోసఫ్ తొలి వికెట్‌కు రికార్డు స్థాయిలో 163 పరుగులు జోడించారు. వన్‌డౌన్‌లో వచ్చిన షెర్మైన్ క్యాంప్‌బెల్ 14 పరుగులతో అజేయంగా నిలిచింది. క్వియానా జోసఫ్ వికెట్ రిబేయా ఖాన్‌కు దక్కింది. ఈ గెలుపుతో వెస్టిండీస్ 3 మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. కాగా ఇరు జట్ల మధ్య రెండో వన్డే ఈ నెల 21వ తేదీన జరగనుంది.





## టాటా స్టీల్ మాస్టర్స్ చెస్‌లో గుకేశ్, అర్జున్ డ్రా

**న్యూఢిల్లీ:** టాటా స్టీల్ చెస్ టోర్నమెంట్‌లో భారత్ స్టార్ గుకేశ్, అర్జున్ రెండో రౌండ్‌లో డ్రా చేసుకున్నాడు. స్లొవేనియాకు చెందిన వ్లాదిమిర్ ఫెదోసీవ్‌తో నెదర్లాండ్స్‌లోని విజ్క్ ఆన్ జీలో జరిగిన పోరులో గుకేశ్ పాయింట్ పంచుకున్నాడు. అలాగే ఇరిగేసి అర్జున్ రెండో రౌండ్‌ను డ్రాగా ముగించాడు. నెదర్లాండ్స్‌కు చెందిన అనీశ్ గిరితో జరిగిన గేమ్‌లో అర్జున్ పాయింట్ సంపాదించాడు. కాగా తొలి రౌండ్‌లో ఇరిగేసి అర్జున్ నిలువరించి అతనిపై పెంటేల హరికృష్ణ గెలిచాడు. ఇక ఆరంభంలో జరిగిన రౌండ్లో నెగ్గిన గుకేశ్ వ్లాదిమిర్ ఫెదోసీవ్‌తో జరిగిన రెండో రౌండ్‌ను డ్రా చేసుకున్నారు.

### మహిళల అండర్ 19 వరల్డ్ కప్‌లో..

## నైజీరియా సంచలన విజయం



### న్యూజిలాండ్‌పై 2 పరుగుల స్వల్ప తేడాతో గెలుపు

**న్యూఢిల్లీ:** క్రికెట్‌లో హిస్టరీలో సంచలన విజయం నమోదైంది. వరల్డ్ క్రికెట్‌లో అత్యంత పటిష్ఠమైన న్యూజిలాండ్ జట్టును పసికూన నైజీరియా ఓడించింది. మహిళల అండర్ 19 వరల్డ్‌కప్-2025లో భాగంగా సోమవారం న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో నైజీరియా అమ్మాయిల జట్టు 2 పరుగుల స్వల్ప తేడాతో నెగ్గి చరిత్ర సృష్టించింది. మలేసియా వేదికగా జరుగుతున్న ఈ టోర్నీలో సోమవారం న్యూజిలాండ్ నైజీరియా జట్లు తలపడ్డాయి. అయితే ఈ మ్యాచ్‌కు వర్షం తీవ్ర అంతరాయం కలిగించింది. దీంతో 20 ఓవర్లు సాగాల్సిన ఆటను నిర్వాహకులు ఇరువైపులా 13 ఓవర్లకు కుదించారు.

తొలుత బ్యాటింగ్ చేసిన నైజీరియా మహిళల జట్టు 13 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 65 పరుగులు చేసింది. అనంతరం స్వల్ప లక్ష్య ఛేధనకు దిగిన న్యూజిలాండ్ 13 ఓవర్లు ఆడి 6 వికెట్లు నష్టానికి 63 పరుగుల స్కోర్‌కే పరిమితమైంది. అయితే చివరి 6 బంతుల్లో కివీస్ విజయానికి 9 పరుగులు అవసరమయ్యాయి. ఆ సమయంలో లిలియన్ ఉదేహ్ బంతి అందుకుంది. ఆఖరి ఓవర్ అద్భుతంగా బౌలింగ్ చేసి తన జట్టుకు చరిత్రాత్మక విజయం అందించింది. కాగా, అండర్ 19 టీ20 వరల్డ్‌కప్ హిస్టరీలో నైజీరియా జట్టుకు ఇదే తొలి విజయం కావడం విశేషం.

## వాణిజ్యం

### 'నో సిగ్నల్' ప్రసక్తే లేదు..

**ముంబై, జనవరి 20:** దేశంలో మొబైల్ సేవలు విస్తృతంగా అందుబాటులోకి వచ్చినప్పటికీ మారుమూల గ్రామాల్లో ఇప్పటికీ సిగ్నల్ సమస్యలు కొనసాగుతూనే ఉన్నాయి. కొన్నిచోట్ల ఏదో ఒక నెట్‌వర్క్ సిగ్నల్ మాత్రమే వస్తుంది. వేరే నెట్‌వర్క్ సిమ్‌కార్డు వాడితే ఆ ఫోన్ మూగబోయినట్లే. ఒకపై మారుమూల ప్రాంతాల్లో ఇలాంటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు ఇంట్రా సర్కిల్ రోమింగ్ సేవలను తాజాగా కేంద్రం అందుబాటులోకి తెచ్చింది. బిఎస్ఎన్ఎల్, జియో, ఎయిర్‌టెల్ సిమ్ కార్డులు వినియోగదారులు డిజిటల్ భారత్ నిధి కింద ఏర్పాటైన టవర్ల ద్వారా 4జి సేవలను పొందొచ్చు. దేశంలో గ్రామీణ, మారుమూల ప్రాంతాలకు టెలికం సేవలు అందించాలన్న ఉద్దేశంతో డిజిటల్ భారత్ నిధి కార్యక్రమాన్ని కేంద్రం తీసుకొచ్చింది. ఇంతకుముందు యూనివర్సల్ సర్వీస్ ఆబ్లిగేషన్ ఫండ్‌గా దీన్ని వ్యవహారించే



వారు. దీన్నే డిజిటల్ భారత్ నిధిగా మార్పు చేశారు. ఇలా డిబిఎన్ నిధులతో ఏర్పాటైన టవర్లు, ఆయా టెలికం సర్వీసు ప్రొవైడరుకు చెందిన వినియోగదారులకే సేవలించేవి. ఈ నేపథ్యంలో టెలికం మంత్రి జ్యోతిరాధిత్య సింధియా ఇంట్రా సర్కిల్ రోమింగ్ సేవలను తాజాగా ప్రారంభించారు. డిబిఎన్ నిధులతో ఏర్పాటైన మౌలిక సదుపాయాలను పంచుకోవడానికి బిఎస్ఎన్ఎల్, ఎయిర్‌టెల్, రిలయన్స్ జియో ముందుకొచ్చినట్లు మంత్రి తెలిపారు. దీని వల్ల వేర్వేరు నెట్‌వర్క్‌కు వేర్వేరు టవర్ల అవసరం లేకుండా, ఒకే టవర్ ద్వారా ఆయా టెలికం సంస్థల వినియోగదారులు 4జి సేవలను పొందొచ్చని తెలిపారు. దేశవ్యాప్తంగా డిబిఎన్ నిధులతో ఏర్పాటైన టవర్లు దాదాపు 27 వేల టవర్లు ఉన్నాయని, 35,400 మారుమూల గ్రామాలు దీనివల్ల లబ్ధి పొందనున్నాయని చెప్పారు. కేవలం డిబిఎన్ నిధులతో ఏర్పాటైన టవర్ల వరకు మాత్రమే ఈ సదుపాయం అందుబాటులో ఉంటుంది.

## అదానీ కేసులో వాదనలకు న్యాయ సంస్థలు రెడీ

**ముంబై, జనవరి 20:** అదానీగ్రూప్ ఇటీవల అమెరికాలో తనపై వచ్చిన ఆరోపణలను న్యాయబద్ధంగా ఎదుర్కొనేందుకు సిద్ధమైంది. ఈమేరకు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్, ఈస్టర్న్ డిస్ట్రిక్ట్ ఆఫ్ న్యూయార్క్ దాఖలు చేసిన సివిల్, క్రిమినల్ కేసులను నిర్వహించడానికి కిర్క్లాండ్ అండ్ ఎల్లిస్, క్విన్ ఇమ్మాన్యుయేల్ ఉర్కహార్ట్ అండ్ సుల్లివాన్ ఎల్ఎల్‌పి అనే న్యాయసంస్థలను అదానీగ్రూప్ నియమించింది. అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ సోలార్ ఎనర్జీ కాంట్రాక్టులు దక్కించుకునేందుకు భారత ప్రభుత్వ అధికారులకు 250 మిలియన్ డాలర్లకుపైగా లంచాలు చెల్లించిందన్న ఆరోపణలున్నాయి. దాంతో అమెరికాలోని పెట్టుబడిదారులు కూడా ఎజిఇఎల్‌లో ఇన్వెస్ట్ చేయడంతో కంపెనీపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి అమెరికాలోని ఎస్ఇసి, ఈస్టర్న్ డిస్ట్రిక్ట్ ఆఫ్ న్యూయార్క్ ప్రాథమిక దర్యాప్తు జరిపి సివిల్, క్రిమినల్ కేసులు పెట్టింది. వాటిని ఎదుర్కొనేందుకు అదానీ గ్రూప్ తాజాగా రెండు సంస్థలను నియమించింది. ఇవి కంపెనీపై వచ్చిన ఆరోపణలపై న్యాయబద్ధంగా అక్కడి కోర్టుల్లో సమాధానం చెప్పనున్నాయి. సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా



(ఎస్ఇసిఐ) నుంచి కాంట్రాక్టులు పొందడానికి ఎజిఇఎల్‌కు అనైతికంగా సాయపడడానికి భారత అధికారులకు లంచం ఇచ్చారనే ఆరోపణలు వచ్చాయి. దాంతో అదానీ గ్రూప్ వ్యవస్థాపకుడు గౌతమ్ అదానీ, ఆయన బంధువు సాగర్ అదానీ, ఇతర ఎగ్జిక్యూటివ్‌లపై 2024 నవంబరు 21న అమెరికా అధికారులు అభియోగాలు మోపారు. ఈ ఆరోపణలు ఉన్నప్పటికీ గౌతమ్ అదానీ, సాగర్ అదానీ, సీనియర్ ఎగ్జిక్యూటివ్ వినీత్ ఎస్ జైన్‌లపై యుఎస్ ఫారిన్ కరప్షన్ ప్రాక్టీసెస్ యాక్ట్ (ఎఫ్‌సిపిఎ) ఉల్లంఘనలకు సంబంధించి అభియోగాలు మోపలేదని ఎజిఇఎల్ నొక్కి చెప్పింది. షికాగోలో ప్రధాన కార్యాలయం ఉన్న కిర్క్లాండ్‌అండ్ఎల్లిస్ అధికంగా వాణిజ్య వివాదాలు, మేధో సంపత్తి వ్యాజ్యాలు, వైట్-కాలర్ కేసుల్లో ప్రత్యేకత కలిగి ఉంది.

## భారత్ ఆర్థిక వ్యవస్థ పైపైకి

**న్యూఢిల్లీ, జనవరి 20:** కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) నిర్వహించిన ఒక సర్వే భారత ఆర్థిక వ్యవస్థకు సంబంధించి వివరాలను వెల్లడించింది. సర్వే నివేదిక ప్రకారం, ప్రస్తుత ఆర్థిక వాతావరణం ప్రైవేట్ పెట్టుబడులకు అనుకూలంగా ఉందని 75% కంపెనీలు భావిస్తున్నాయి. భౌగోళిక- రాజకీయ అనిశ్చితులు, అంతరాయం కలిగించిన సరఫరాల ద్వారా ఎదురయ్యే సవాళ్లు ఉన్నప్పటికీ, భారతదేశంలో పెట్టుబడుల పట్ల ఈ సానుకూల సెంటిమెంట్ అలాగే ఉంది. సర్వేలో పాల్గొన్న 70శాతం కంపెనీలు 2026లో పెట్టుబడులు పెట్టనున్నాయని, అందుకే రాబోయే కొద్ది త్రైమాసికాల్లో ప్రైవేట్ పెట్టుబడులు పెరిగే అవకాశం ఉందని సిఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీతెలిపారు. ప్రైవేట్ రంగంలో పెట్టుబడులు, ఉపాధి, వేతన ధోరణులలో వృద్ధిని అంచనా వేయడానికి సిఐఐ పరిశ్రమ సర్వేను ప్రారంభించింది.



ఆర్థిక వృద్ధితో పాటు ఉద్యోగాల కల్పన కూడా ఇటీవలి విధాన చర్చలలో కేంద్రంగా ఉంది. 2024-25, 2025-26 ఆర్థిక సంవత్సరాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని దాదాపు 97శాతం సంస్థలు భావిస్తున్నాయని సర్వే ప్రాథమిక ఫలితాలు చూపిస్తున్నాయి. సర్వేలో పాల్గొన్న 79శాతం కంపెనీలు గత మూడేళ్లలో తమ శ్రామిక శక్తిని పెంచుకున్నట్లు తెలిపాయి. 2025-25 ఆర్థిక సంవత్సరంలో ఆశించిన ఉపాధివృద్ధికి సంబంధించిన ప్రశ్నపై, దాదాపు 97శాతం కంపెనీలు ఉపాధిని పెంచుతాయని భావిస్తున్నట్లు సూచించాయి. 42 నుంచి 46శాతం సంస్థలు ఉపాధిలో 10నుంచి 20శాతం పెరుగుదలను సూచించాయి. 31శాతం నుంచి 36శాతం మంది ఉద్యోగాలు 10శాతం పెరిగే అవకాశం ఉందని చెప్పారు. సిఐఐ యొక్క సర్వే నివేదిక ప్రకారం వచ్చేయేడాది తయారీ, సేవా రంగాలలో ప్రత్యక్ష ఉపాధి వృద్ధి 15 నుంచి 22శాతం ఉండవచ్చు. అయితే పరోక్ష ఉపాధి వృద్ధి 14శాతంఉండవచ్చు. సీనియర్ మేనేజ్‌మెంట్ పోస్టుల భర్తీలో సవాళ్లను కూడా సర్వే వెల్లడించింది. సీనియర్ మేనేజ్‌మెంట్ స్థానాలనుభర్తీ చేయడానికి ఒకటి నుంచి 6 నెలల మధ్య సమయం పడుతుందని సర్వే చేసిన చాలాసంస్థలు నివేదించాయి. రెగ్యులర్, కాంట్రాక్టు కార్మికులకు ఖాళీలను భర్తీ చేయడానికి తక్కువ సమయం అవసరం.

## లంచం ఆరోపణలపై మోతీలాల్ ఓస్వాల్ స్పందన


**ముంబై, జనవరి 20:** మోతీలాల్ ఓస్వాల్ అసెట్ మేనేజ్ మెంట్ కంపెనీ కల్యాణ్ జ్యువెలర్స్‌లో పెట్టుబడులకు సంబంధించి సోషల్ మీడియా వేదికగా లంచం ఆరోపణలు ఎదుర్కొంటుంది. వీటిపై కంపెనీ స్పందించింది. ఆ ఆరోపణలను తీవ్రంగా ఖండించింది. ఇవి నిరాధారమైనవని, దురుద్దేశపూరితమైనవని, పరువు నష్టం కలిగించేవిగా పేర్కొంది. కల్యాణ్ జ్యువెలర్స్‌లో గణనీయమైన పెట్టుబడులు పెట్టడానికి ఎంఒఎంసి అధికారులు లంచం తీసుకున్నట్లు సోషల్ మీడియాలో ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ పుకార్లు కల్యాణ్ జ్యువెలర్స్ షేరు గణనీయంగా పతనం కావడానికి కారణమైంది. ఇది గత రెండు వారాల్లో సుమారు 37శాతం క్షీణించింది. ఈ తరుణంలో కంపెనీ స్పందించింది. ఈ ఆరోపణలను ఖండిస్తూ మోతీలాల్‌ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఒక ప్రకటన విడుదల చేసింది. స్వార్థ ప్రయోజనాలున్న వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా తమ ప్రతిష్టను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పింది. ఇటీవల వచ్చిన లంచం ఆరోపణలు కూడా ఇందులో భాగమేనని స్పష్టం చేసింది. వీటిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపింది. సమగ్రతకు, అత్యున్నత ప్రమాణాలు నిర్వహించడానికి కంపెనీ నిబద్ధతతో ఉంటుందని పేర్కొంది. ఈ నిరాధార ఆరోపణల వల్ల దశాబ్దాలుగా సంస్థ, నాయకత్వం నిర్మించుకున్న మంచి పేరును చెడగొట్టడానికి స్వార్థ ప్రయోజనాలు



ఉన్న వ్యక్తులు ప్రయత్నిస్తున్నారని తెలిపింది. విశ్వసనీయ, అధికారికంగా ధ్రువీకరించిన సమాచార వనరులపైనే ఆధారపడాలని మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ వాటాదారులందరినీ కోరింది.

## లక్ష్మీ డెంటల్ 23% ప్రీమియంతో లిస్టింగ్

**ముంబై, జనవరి 20:** సోమవారం లక్ష్మీ డెంటల్ లిమిటెడ్ ఐపిఒ షేర్ మార్కెట్‌లో మంచి ఎంట్రీ ఇచ్చింది. 27 శాతం కంటే ఎక్కువ ప్రీమియంతో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో లిస్టింగ్ అయిన తర్వాత లక్ష్మీ డెంటల్ దాని ఐపిఒ ధర రూ. 428 మించి 33 శాతం పెరిగింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో లక్ష్మీ డెంటల్ షేర్లు దాదాపు 27 శాతం ప్రీమియంతో ఒక్కో షేరుకు రూ.542 చొప్పున ట్రేడవుతున్నాయి. బిఎస్ఇలో ఈ స్టాక్ ఐపిఒ ధర కంటే 23.36 శాతం పెరుగుదలను సూచిస్తూ రూ.528 వద్ద ప్రారంభమైంది. లక్ష్మి డెంటల్ షేర్లు లిస్టింగ్ అయిన గంటలో మరో 6 శాతం లాభపడ్డాయి. షేర్లు ఒక్కో షేరుకు రూ. 428 ఐపీఓ ధర నుంచి 32.64 శాతం పెరిగి రూ.567.70 వద్ద ట్రేడవుతున్నాయి. ఇదిలా ఉండగా ఆ సమయంలో షేరు గరిష్టంగా రూ.584ను తాకింది. పబ్లిక్ ఆఫర్ కోసం బిడ్ వేయడానికి పెట్టుబడిదారులు మొగ్గు చూపడంతో లక్ష్మీ డెంటల్ ఐపిఒ 3రోజుల వేలం ప్రక్రియ ద్వారా బలమైన సబ్‌స్క్రిప్షన్ చూసింది. ఈ ఐపీఓకు మొత్తంగా 114 బిడ్లు వచ్చాయి. రిటైల్ ఇన్వెస్టర్లు మంచి ఆసక్తిని కనబరిచారు ఇంకా వీరికి కేటాయించిన షేర్ల కంటే 75 రెట్లు ఎక్కువ బిడ్ వేశారు. సంస్థాగత పార్టిసిపెంట్లలో క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్స్ వారి వాటా కంటే 110 రెట్లు ఎక్కువ ధరకు బిడ్ చేశారు. అధిక నికర విలువ కలిగిన నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ రెండు గ్రూపులను అధిగమించారు, వీరికి కేటాయించిన షేర్ల కంటే దాదాపు 148 రెట్లు బిడ్ వేశారు. గ్రే మార్కెట్‌లో అద్భుతమైన స్పందన ఈ ఐపిఒ పెట్టుబడిదారుల నుండి అద్భుతమైన స్పందన పొందింది. అలాగే 114.42 సార్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. లిస్టింగ్ ముందు ఈఐపిఒ గ్రే మార్కెట్‌లో ట్రెండ్ అయ్యింది. అయితే లిస్టింగ్‌కు ఒక రోజు ముందు అంటే ఆదివారం దాని గ్రే మార్కెట్ ప్రీమియం రూ.145. అంటే, గ్రే మార్కెట్ ప్రకారం 33.88శాతం ప్రీమియంతో రూ.573 వద్ద లిస్ట్ చేసి ఉండవచ్చు. అయితే, లిస్టింగ్ జిఎంపి కంటే కొంచెం తక్కువ ప్రీమియంతో జరిగింది. కంపెనీ లోన్స్ తిరిగి చెల్లించడానికి ఐపిఒ నుండి వచ్చిన డబ్బులో కొంత భాగాన్ని ఉపయోగిస్తుంది. కొత్త మెషినరీ కొనుగోలుకు కూడా కంపెనీ కొంత మొత్తాన్ని వెచ్చిస్తుంది. అంతేకాకుండా, కంపెనీ దాని అనుబంధ కంపెనీలో కూడా పెట్టుబడి పెట్టనుంది. మిగిలిన మొత్తం సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం కూడా ఉపయోగించబడుతుంది.




## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలకు తోడు, బ్యాంకింగ్ షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో బెంచ్‌మార్క్ సూచీలు రాణించాయి. ఇంట్రాడేలో దాదాపు 700 పాయింట్ల మేర సెన్సెక్స్ లాభపడగా, నిఫ్టీ 23,300 పాయింట్ల ఎగువన స్థిరపడింది. సెన్సెక్స్ ఉదయం 76,978.53 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 76,584.84-77,318.94 పాయింట్ల మధ్య కదలాడింది. చివరికి సెన్సెక్స్ 545.11 పాయింట్ల లాభంతో 77,073.44 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 141.55 పాయింట్ల లాభంతో 23,344.75 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.86.55 వద్ద నిలిచింది. కోటాక్ మహీంద్రా బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎన్‌టిపిసి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. జొమాటో, అదానీ పోర్ట్స్, టిసిఎస్, మహీంద్రా అండ్‌మహీంద్రా, మారుతి సుజుకి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 80 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, బంగారం ఔన్సు 2760 డాలర్ల వద్ద కొనసాగింది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.